గుంపులో, గుంపుల మధ్యలో ప్రజాస్వామిక పద్ధతులు నియమాలు అంతరించి రాజరికపు నియంతృత్వపు పద్ధతులు రావచ్చు. గుంపులో నాయకుణ్ని, ఒక ప్రాంతంలో గుంపులకు నాయకుణ్ని లేక నాయకులను ఎన్నుకునే పద్ధతి పోయి రాజు నియమించడం లేక రాజుకు దగ్గరగా ఉన్నవాళ్లు నాయకులు కావడం జరగవచ్చు. తన తరువాత స్థాయి నాయకులను రాజు నియమిస్తే, ఆ నాయకులు తమ తర్వాతి నాయకులను ప్రత్యక్షంగా లేక పరోక్షంగా నియమించడం వచ్చి ఉంటుంది. తరువాత మొత్తం రాజరికపు అధికారమే రాజ్యమేలింది. ఆచార సాంప్రదాయాలలోనే ఆదివాసులకు అధికారాలు మిగిలాయి.

అలాగే ఈ కాపూర్ గోండు ఎవరు అనేది తెలవదు. అతని దగ్గర తుపాకి కూడా ఉంది. అంటే దగ్గరి కాలం వాడే అనుకోవచ్చు. అయితే ఈ కాపూర్ గోండు ఇప్పుడు లేడనీ భూమి క్రిందకు వెళ్లిపోయాడనీ అంటారు. వాడి అతీ పతీ లేదట.

అలాగే ఈ కథ కాకతీయ రాజులను ముస్లిం సేనాపతులు వరంగల్‌నుండి బస్తర్‌కు తరమడంను గుర్తుకు తెప్పిస్తుంది.

అయితే ఈ కథలో ఒక డౌట్ వస్తుంది. రాజును రక్షించబోయిన పేనులు తమకు తామే రాజుకు కొన్ని అధికారాలను ఎలా కట్టబెట్టాయి ?

ఔరంగజేబు సైనికాధికారి మాలిక్ కాపూర్ కాకతీయులపై యుద్ధం చేశాడు. అంటే కాపూర్ గోండు అనేవాడు మాలిక్ కాపూర్‌యే అనుకోవచ్చు.

"నంగభీమాల్" అనేది "ఏముల్" (తాబేలు) అనే కుదురు వాళ్ల పేను. ఈ పేను వరంగల్‌లోని పిట్టపోరుల్ దేశ్‌లో పుట్టిందట. అక్కడి నుండి బయలుదేరి అబూఝ్‌మాడ్‌కు వెళ్లింది. అక్కడ కొండలు, గుట్టలు ఉండి భూమి సమతలంగా లేకపోయేసరికి ఆ పేను అక్కడి నుండి జగదల్‌పూర్‌కు వైపు దిగి వెళ్లింది. కాని అక్కడ కూడా భూమి పేనుకు నచ్చలేదు. దానితో తిరిగి జగదల్‌పూర్‌కు దక్షిణ పశ్చిమ వైపుకు ప్రయాణం చేసింది. అలా ప్రయాణం చేస్తూ బైలదిల్ల కొండలు దాటి గంగలూర్‌కు చేరింది. ఇక్కడి విశాలమైన సమతల భూమి (అడవి ఉన్న) పేనుకు ఎంతో నచ్చింది. అంతే ఇంకేముంది ఈ పేను గంగలూర్‌లోనే అడ్డా వేసింది. అంటే ఈ పేనుకు చెందిన గుంపు వాళ్లు ఈ తిరుగుడు అంతా తిరిగి చివరికి గంగలూర్‌లో సెటిల్ అయ్యారన్నమాట.


## మూలపుటమ్మ

బస్తర్‌లో చాలా కుదుర్లకు చెందిన పేనులు (మూల పురుషులు-మూలపుటమ్మలు) మగవే. అయితే కొన్ని పేనులు ఆడవి కూడా ఉన్నాయి. అంతేకాదు. ఈ ఆడపేనులే అన్నింటి కంటే పాత పేనులు గానూ, పెద్ద లేక ముఖ్యమైన పేనులు గాను గుర్తింపబడుతున్నాయి. కాని సంఖ్య రీత్యా చూస్తే మగపేనులే ఎక్కువ. మగపేనుల సంఖ్య పెరగడం అనేది ఆదివాసీ సమాజంలో పురుషాధిపత్యం పెరుగుతున్న క్రమంలోనే క్రమంగా జరిగినట్టు ఉంది. ఇప్పుడు కొత్తగా పుట్టే ఏ పేను కూడా పేనుగా పుట్టడం లేదు. అలాగే పాత పెద్ద ఆడపేనుల ప్రాముఖ్యతను తగ్గించడం కనిపిస్తున్నది. అయితే గతంలో మాత్రం ఆదివాసీ సమాజంలో కుదురు పేనులు ముఖ్యంగా ఆడవిగానే ఉన్నట్లు కనిపిస్తుంది. ఎందుకంటే పాత పేనులు ఆడవిగానే



# బస్తర్ ఆదివాసులు

సావన్



ప్రభాత్ ప్రచురణలు
దండకారణ్యం

# బస్తర్ ఆదివాసులు

– సావన్

ప్రచురణ కాలం : భూంకాల్ దినం

10.02.2004

వెల : 10 రూపాయలు

ప్రభాత్ ప్రచురణలు

దండకారణ్యం

దొరికింది. దానిని అతను తెచ్చి ఇంట్లో వాసానికి పెడతాడు. దానితో ఆ ఇల్లు మొత్తం వెలుగుతుంటుంది. ఒకరోజు రాజు తన జీతగాడి ఇల్లు ధగధగ వెలుగుతుండడం చూస్తాడు. ఆశ్చర్య పోతాడు. వెంటనే జీతగాడిని పిలిపించి అడుగుతాడు, నీ ఇల్లు ఎలా వెలుగుతుందని. జీతగాడు విషయం అంతా చెప్పుతాడు. రాజు ఆ బంగారు కడ్డీ ఇవ్వమని జీతగాడిని అడుగుతాడు. నీ దగ్గరే బతుకుతున్నవాడిని, ఆ బంగారు కడ్డీతో నాకేమి పనిలేదు అని ఆ బంగారు కడ్డీని రాజుకు ఇచ్చివేస్తాడు జీతగాడు. రాజు ఆ బంగారు కడ్డీని తన ఇంట్లో ఒక కర్రకు పెడతాడు. దానితో ఇప్పుడు రాజు ఇల్లు వెలుగుతుంటుంది. రాజు ఇల్లు వెలగడాన్ని కాపూర్‌గోండు చూస్తాడు. కాపూర్ గోండు రాజు దగ్గరకు వచ్చి అడుగుతాడు, నీ ఇల్లు ఎందుకు వెలుగుతుందని. రాజు విషయాన్ని దాచిపెడతాడు. నాకు తెలువదు అంటాడు. కాని కాపూర్‌గోండు పదే పదే రాజు వెంట పడతాడు విషయం చెప్పమని. దానితో రాజు ఈ కాపూర్ గోండు బంగారు కడ్డీ గురించి ఎలాగైనా తెలుసుకొని నన్ను చంపిం అయినా తీసుకుంటాడు అని అనుకుంటాడు. దానితో ఆ రాజు బంగారు కడ్డీ తీసుకొని దేశం విడిచి పరుగెత్తడం మొదలు పెడతాడు. ఈ విషయం కాపూర్‌గోండుకు తెలిసి తుపాకి తీసుకొని రాజు వెంట పడతాడు. రాజు ముందు పరుగెత్తుతూ ఉంటే కాపూర్‌గోండు వెంబడిస్తూ వెళ్తూ వెళ్తూ గంగలూరు, బైలదిల్లా కొండల్లోకి వస్తారు. ఈ తతంగం అంతా అక్కడి పేనులు చూస్తాయి. అక్కడి పేనులన్నీ రాజుకు సహాయంగా వెళ్లాలనుకొని వారి వెనుక ఈ పేనులు కూడా బయలుదేరుతాయి. చివరికి కాపూర్‌గోండు అలసిపోయి వెనుదిరిగి పోతాడు. అప్పుడు ఈ పేనులన్నీ రాజును జగదల్‌పూర్‌కు తీసుకువెళ్లి అక్కడ ఉండమని చెప్పుతాయి. రాజు అక్కడ స్థిరపడతాడు. తరువాత ఈ పేనులన్నీ తిరిగి బైలదిల్ల కొండలలోకి వచ్చి ఒక కొండమీద మీటింగ్ అవుతాయి. ఏయే పేను ఎక్కడ స్థిరపడాలనే విషయాన్ని చర్చించుకొని నిర్ణయానికి వస్తాయి. ఆ నిర్ణయం ప్రకారంగా ఆ పేనులన్నీ ఆ కొండపై నుండి "పర్రాసి" (విడిపోయి) వెళ్లిపోతాయి. దానితో ఆ కొండకు పరాల్ కొండ అని పేరు వచ్చింది. ఈ కొండపై జరిగిన మీటింగులోనే ఇక అప్పటినుండి ఆచార సాంప్రదాయాల ఉల్లంఘన కేసులన్నీ పేనులకు, కొట్టుకోవడం, చంపుకోవడం (క్రిమినల్) కేసులన్నీ రాజుకు వెళ్లాలని డిసైడ్ అయ్యింది. అప్పటి నుండి క్రిమినల్ కేసులన్నీ రాజుకు వెళ్లడం మొదలైంది.

అయితే బైలదిల్లా కొండలలోని పేనులన్నీ రాజుకు మద్దతుగా వెనక వెళ్లినప్పుడు ఓయం వాళ్ల పేను వెళ్లలేదట. ఆ పేనులన్నీ తిరిగి వచ్చి కొండమీద (పరాల్ కొండ) మీటింగ్ అవుతున్నప్పుడు అక్కడికి అందిందట ఓయం వాళ్ల పేను. దానితో మిగతా పేనులన్నీ నీవు ముందుకు ఎందుకు రాలేదని ఓయం వాళ్ల పేనును కొంత పక్కగా కూర్చోబెట్టాయట తమతో పాటు కాకుండా.

పై కథంతా కూడా కేవలం కథ కాదు. ఇందులో నుండి కూడా కొన్ని చారిత్రక, సామాజిక విషయాలను తెలుసుకోవచ్చు. ఇందులో క్రిమినల్ కేసులన్నీ రాజుకు వెళ్లడం అనేది మధ్యలో వచ్చినట్టు తెలుస్తుంది. అంటే ముందు అన్ని కేసులను పేనులే (గుంపు పెద్దలే) పరిష్కరించేవి అని అర్థం అవుతుంది. రాజు వచ్చిన తరువాత ముందు క్రిమినల్ కేసులు రాజుకు అని మొదలై మెల్లగా గుంపు పెద్దల అధికారాన్ని రాజుకు బదిలీ అయినట్టు కనిపిస్తుంది. ఈ క్రమంలోనే

ఉంటాయి. అలాగే ఈ కథల్లో చాలా అతిశయోక్తులు, కల్పితాలు ఉంటాయి. ఇంతవరకు ప్రపంచమంతటా ఆదివాసీ తెగలలో ఒక పేను ఒక కుదురువాళ్లకే చెందినదిగా ఉండడం కనిపిస్తుంది. కానీ బస్తర్‌లో రెండు మూడు కుదుర్ల వాళ్లు కూడా ఒకే పేనును కలిగి ఉండడాన్ని చూడగలం. అయితే సోదర సంబంధాలు గల రెండు మూడు కుదుర్లకు ఒకే పేను ఉండడం ఆశ్చర్యకరమైన విషయం కాదు. ఒకే కుదురు సంఖ్య పెరుగుతూ ఉంటే రెండు మూడు కుదుర్లుగా విడిపోతుంది. అలా విడిపోయిన రెండు, మూడు కుదుర్లకు ఒకే పేను ఉండవచ్చు. (లేక విడివడిన కుదురు కొత్త పేరు సృష్టించుకోవచ్చు) అయితే ఇక్కడ వరుస అయ్యే రెండు కుదుర్లకు కూడా ఒకే పేను ఉండడం ఆశ్చర్యాన్ని కలిగిస్తుంది. ఇలాంటి ఉదాహరణలు దక్షిణ బస్తర్‌లో ఒకటి రెండు ఉన్నాయి. ఒక గ్రామంలో మామ వరుస అయ్యే కుదురు వాళ్లు తమ అల్లుళ్లకు కూతురుతో పాటు ఒక పేనును కూడా దానం చేశారట. ఒకే కుదురు వాళ్లకు రెండు మూడు పేనులు కూడా ఉంటాయి. అందులో నుండి ఒకటి దానం చేసినట్లుంది. ఈ పేనుల సంఖ్య కథంతా గందరగోళంగా కనిపిస్తుంది గాని మంచిగా అధ్యయనం చేస్తే చాలా చారిత్రక సాంస్కృతిక విషయాలు తెలుస్తాయి.

"ఓయం" వాళ్ల పేను పడమటి వైపు నుండి బయలుదేరి వచ్చింది. తూర్పుకు ప్రయాణం చేస్తూ ఉండింది. అప్పుడు తూర్పు నుండి "కారం" వాళ్ల పేను బయలుదేరి పడమటికి ప్రయాణం చేస్తూ ఉండింది. ఈ రెండు పేనులు బైలదిల్ల కొండలలో ఎదురయ్యాయి. నువ్వు ఎటు బయలుదేరావు అంటే, నువ్వు ఎటు బయలుదేరావు అంటూ ప్రశ్నించుకున్నాయి. కొంత చర్చించుకున్న తర్వాత ఇక ముందుకు ప్రయాణాన్ని కట్టిపెట్టి అక్కడే స్థిరపడడానికి నిశ్చయించుకున్నాయి. అయితే ముందు ఒక ఒప్పందం జరిగింది. అదేమంటే రెండు గుంపుల మధ్య బంధుత్వం ఉండాలని. అంటే ఒక గుంపు అమ్మాయిలను మరో గుంపువారికి పెండ్లి కొరకు ఇవ్వాలని ఒప్పందం అన్నమాట. ఈ ఒప్పందం తర్వాతే ఆ రెండు పేనులు తమ ఫరదర్ ప్రయాణం కట్టిపెట్టి స్థిరపడ్డాయి. కారం వాళ్ల పేను పరార్‌నార్‌లో స్థిరపడింది. ఈ ఊరుకు దగ్గరలోనే ఓమం వాళ్ల పేను తిమ్మనార్‌లో స్థిరపడింది (తరువాత వెచ్చపాడు వెళ్లింది).

పై కథ కేవలం ఒట్టి కట్టుకథ మాత్రం కాదు. ఆ పేనులకు ఉన్న అద్భుత దైవిక శక్తులు బూటకం. మిగతా కథ నుండి ఒక చారిత్రక విషయం అర్థం అవుతుంది. అదేమంటే వివిధ గుంపుల మధ్య బంధుత్వాలు ఎలాఎలా ఏర్పడ్డాయి అని. అన్ని గుంపుల మధ్య (కుదుర్ల) ఈ విధంగానే బంధుత్వాలు ఏర్పడలేదు. కాని ఈ విధంగా కూడా వివిధ గుంపుల మధ్య వలసల సందర్భంగా బంధుత్వాలు ఏర్పడ్డాయి అని అర్థం చేసుకోవచ్చు. ఒక పేను ఇటు నుండి అటు, అటు నుండి ఒక పేను ఇటు వలస వచ్చాయంటే అర్థం అటు నుండి ఒక గుంపు, ఇటు నుండి ఒక గుంపు వలసకు బయలుదేరాయని మాత్రమే అర్థం.

ఓయం వాళ్ల పేను: ముద్దరాజు, గడి, కామాలు

కారం వాళ్ల పేను : బొమ్మల్ ఊంగాల్

పిట్టపోరు దేశంలో ఒక రాజు ఉండేవాడు. ఆ రాజు దగ్గర ఒక జీతగాడు (కబాడ్) ఉండేవాడు. ఆ జీతగాడు ఒకరోజు ఒక మడుగులో చేపలు పడుతుండగా ఒక బంగారు కడ్డీ



## ఇందులో...

| | | |
|---|---|---|
| ముందు మాట | ....... | 5 |
| బస్తర్ గోండీ ఆదివాసీ ప్రజల జీవితం | ....... | 8 |
| ఉత్పత్తి విధానం - ఆహార అలవాట్లు | ....... | 21 |
| ఆచారాలు - సాంప్రదాయాలు | ....... | 30 |
| గోండీ భాషను ద్రావిడ భాషలకి మాతృభాష అనవచ్చు! | ....... | 45 |
| మనుగడ కోసం - హెమన్‌డార్ఫ్ రాసిన పుస్తకంపై సమీక్ష | ....... | 50 |

## కుదురు గ్రామాలు

అబూర్ఝమాడ్‌లో గతంలో చాలా గ్రామాలలో ఒకే ఇంటిపేరుకు చెందినవారే ఉండేవారు. అపవాదుగా చెప్పాల్సి వస్తే తామే (ఇల్లరికం) వచ్చి స్థిరపడిపోయిన ఒకటి రెండు కుటుంబాలు ఇతర ఇంటి పేర్లు కలవి ఉండేవి. ఇప్పటికీ చాలా గ్రామాలు అలాగే ఉన్నా కొన్ని గ్రామాలలో వలసల వల్ల పాత పరిస్థితి మారిపోతున్నది. అంటే ఒక గ్రామంలో కుదురుకు చెందిన వారే ఉంటారు. ఇక్కడ గ్రామ వ్యవస్థ కూడా మిగతా గ్రామాల కంటే భిన్నంగా ఉంటుంది. ఒకే కుదురు వాళ్లు ఉన్న గ్రామాలలో కుదురు పెద్దలే గ్రామ పెద్దలుగా కూడా ఉంటారు. ఈ గ్రామాలలోని పటేళ్లు నామమాత్రానికీ, ప్రభుత్వ పనుల కోసం మాత్రమే ఉంటారు. అధికారం అంతా వాస్తవంగా కుదురు పెద్దల చేతుల్లోనే ఉంటుంది. కుదురు పెద్దల అధికారానికి ఎదురు ఉండదు.

క్రింద మైదాన అడవి ప్రాంత గ్రామాలలో కూడా అక్కడక్కడా (ముఖ్యంగా పశ్చిమ బస్తర్‌లో) గ్రామాలలోకి ఒకే ఇంటిపేరు గల వాళ్లు మిగతా వారికంటే ఎక్కువగా ఉంటారు. అంతేకాదు. ఒకే ఇంటి పేరు వారు ఒక్క గ్రామంలోనే ఎక్కువగా ఉండడం గాక దగ్గర దగ్గరగా ఉన్న నాలుగు లేక ఐదు గ్రామాలలో కూడా ఒకే ఇంటి పేరు వారు ఎక్కువగా ఉండడం కనిపిస్తుంది. ఉదాహరణకు 'మజ్జి' అనే కుదురు (ఇంటిపేరు) వాళ్లు దగ్గర దగ్గర (ప్రక్క, ప్రక్క) 4 లేక ఐదు గ్రామాలలో మిగతా వారికంటే ఎక్కువగా ఉన్నారు. అలాగే 'యాలం' అనే కుదురు వాళ్లు, 'కుడియం' అనే కుదురు వాళ్లు కూడా ప్రక్కప్రక్కనే గల నాలుగు లేక ఐదు గ్రామాలలో మిగతా వారి కంటే అధికంగా ఉన్నారు. దీన్ని బట్టి ఇక్కడ కూడా ఇంతకు ముందు ఒకే కుదురు వాళ్ల గ్రామాలు గానే గ్రామాలు ఉన్నాయని చెప్పవచ్చు.

సహజంగానే ఇటువంటి గ్రామాలలో ఏ కుదురు వాళ్లు అయితే అధికంగా ఉంటారో ఆ కుదురుకు చెందిన వారి చేతిలోనే అధికారం ఉంటుంది (సాధారణంగా). అంతా బీరకాయ పీచు చుట్టరికాలు ఉంటాయి.

అబూర్ఝమాడ్‌లో అయితే గ్రామాల పేర్లు కూడా వారి ఇంటి పేరు మీదనే ఉంటాయి. ఉదాహరణకు ముడుమ్‌వెడ అదే గ్రామంలో అందరూ ముడ్మ అనే ఇంటి పేరు కలవారే. ఇంకా అలాగే జాట అనే పేరు ఉన్న వాళ్ల గ్రామం పేరు జాటలూర్ అని ఉంది.

మొత్తంగా చూస్తే 'కుటుంబం, వ్యక్తిగత ఆస్తి, రాజ్యాంగాల పుట్టుక' అనే పుస్తకంలో ఏంగెల్స్ చెప్పినట్లు ఒకప్పుడు గ్రామాలు ఒకే కుదురు వాళ్లతో ఉండేవి అనేది బస్తర్‌ను పరిశీలించితే కూడా ఎంతో నిజం అని అర్థం అవుతుంది.

## పేను కథలు

పేను అంటే ఆదివాసీ తెగలకు సంబంధించిన కుదురులు మూలపురుషులుగా చెప్పబడేవి, పూజలు అని చేయబడేవి. బస్తర్ అంటేనే పేనుల దేశం అని పేరు. అసలు బస్తర్ పేనుల గురించే పెద్ద పుస్తకం రాయవచ్చు. ఎందుకంటే ప్రతి కుదురుకు ఒక పేను ఉంటుంది. దానికో కథ తప్పకుండా ఉంటుంది. ఆ కథల్లో కొన్ని చారిత్రక విషయాలు, వెనకటి ఆచార వ్యవహారాలు

# బస్తర్ గోండీ ప్రజల ఆదివాసీ జీవితం

## సమాజ నిర్మాణం

మిగతా దేశాల ఆదివాసీల చరిత్రలో రకరకాల సామాజిక నిర్మాణాలు కనిపిస్తాయి. భారతదేశంలో కూడా మిగతా ప్రాంతాల ఆదివాసీలలో రకరకాల సామాజిక నిర్మాణాలు ఉండవచ్చు. కానీ బస్తర్‌లో మాత్రం ఆదివాసులలో కుదురు (గణం) వరకే ఒక స్పష్టమైన నిర్మాణం ఉంది. ఆ పైన అంతా అస్పష్టంగా ఉంటుంది. ఒక ఖచ్చితమైన నిర్మాణం ఉన్నట్టు కనిపించదు. ఒక కుదురు వరకు కుదురు పెద్దను ఏర్పాటు చేసుకోవడం (వేట ద్వారా) ఉంది. కుదురు (గణం) పెద్దను ఏర్పాటు చేసుకోవడంలో ఆ కుదురు వాళ్లంతా పాల్గొంటారు. అది వాళ్ల కర్తవ్యం, బాధ్యత. అయితే ఇలాగే మొత్తం తెగకు సంబంధించి (వివిధ కుదుర్లన్నిటికి) ఒక నిర్మాణం లేదు. అన్నా తమ్ముల వరుస, కుదుర్లు, మామ, బావ వరుస అయ్యే కుదుర్లు అన్నీ కలిసి బ్రతుకుతున్నా వీరందరికి కల్సి ఒక నిర్మాణం లేదు. అయితే ఆయా కుదుర్ల పెద్దలు ఆయా పెద్ద సమస్యలను పరిష్కరిస్తుంటారు. ఒక నిర్దిష్ట ప్రాంతం వరకు. అయితే పెద్ద సమస్యలను ఒక నిర్మాణం ఉండి ఒక పద్ధతి ప్రకారం పరిష్కరించడం ఉండదు. అప్పటికి ఒక ప్రాంతంలో ఏ కుదురు పెద్ద బలంగా ఉంటే అతడి మాటే చెల్లుబాటవుతుంది. ఆయా కుదుర్ల పెద్దల బలం ఆ కుదుర్ల జనసంఖ్యపై, ఆర్థిక శక్తిపై ఆధారపడి ఉంటుంది. కొందరు పెద్దల బలం వాళ్లు పెద్ద మంత్రగాళ్లుగా పేరుపొందడంలో కూడా ఉంటుంది. మొత్తానికి కుదుర్లన్నింటికి కలిపి (ఒక ప్రాంతం వరకు) ఒక ఖచ్చితమైన పద్ధతులపై, సూత్రాలపై ఆధారపడి నిర్మాణం లేదు. అయితే ఆచరణలో ఒక్కొక్క ప్రాంతంలో అక్కడి వివిధ కుదురు పెద్దల మధ్య ఉన్న పరస్పర అవగాహనలలో అందరికి సంబంధించిన పనులు (ఆ ప్రాంతానికి చెందినవి) నడుస్తుంటవి. కుదురు పెద్దల మధ్య ఉండే పరస్పర అవగాహన వారి ఆచారాలు, సాంప్రదాయాలపై ఆధారపడి ఉంటుంది. అయితే రాజుల కాలంలోనో బ్రిటీష్ వాడి కాలంలోనో గాని ఒక్కొక్క పరగణాకు మాంజీలు అనే పెద్దలను నియమించే పద్ధతి వచ్చింది. మాంజీలు ఆదివాసీ నిర్మాణాలలో నుండి వచ్చిన నిర్మాణం కాదు. అందుకే ఈ రోజు రాజరికం, బ్రిటీష్ వాళ్లు పోయే సరికి మాంజీల వ్యవస్థ పనిలేనిదిగా మారింది. కాని అదే కుదురు పెద్దల వ్యవస్థ ఇప్పటికీ బలంగా ఉంది. (అక్కడక్కడా కుదురు పెద్దలే మాంజీలుగా ఉన్నచోట కొంత బలంగా ఉన్నారు)

రాజరికం ఆదివాసీ వ్యవస్థపై దాడి చేయకుంటే అభివృద్ధి క్రమంలో కుదుర్లన్నింటికి కూడా అవసరమైన ఉన్నత నిర్మాణం ఉనికిలోకి వచ్చి ఉండేది. ఆ తర్వాత వివిధ తెగల మధ్య కూడా సమాఖ్య లాంటి నిర్మాణం జరిగి ఉండేది. కాని రాజరికం బయటి నుండి దాడిచేసి ఆదివాసీ సామాజిక నిర్మాణం అభివృద్ధిని ఆపివేసింది.



# ముందుమాట

ఆదివాసీలు అమాయకులు అని అందరిలోనూ ఉంది. నాగరికత తెలియని అనాగరికులని, సంస్కృతి అంటే ఏమిటో తెలియదని, నైతిక విలువలు లేని మనుషులు అని అంటుంటారు. కాని, ఇది వాస్తవం కాదు. ప్రపంచంలోని మానవులందరు ఒకే స్థాయి తెలివితేటలు గల (వ్యక్తులుగా స్వల్ప తేడాలున్నప్పటికీ) వారని అమెరికాలోని ''మానవ వికాస్ సొసైటీ" వారు తమ నివేదికలో ఇటీవలే పేర్కొన్నారు.

మానవజాతి తన పరిణామక్రమంలో తెలివితేటల్ని, ఆలోచనల్ని ఆపాదించుకుంది. విజ్ఞానం ఆయా సామాజిక ఉత్పత్తి వ్యవస్థల నుండి అలవరుతుంది. విజ్ఞానం వేరు, తెలివితేటలు ఆలోచనలు వేరు.

రాజు, రాణి, భూస్వామి, రాజ భటులు, బలవంతపు పంట వసూళ్లు, చెరువులు, నాగళ్లు, ఆడంబరమైన రాజభోగాలు, సతీసహగమనం, బాల్య వివాహాలు, వీధి భాగోతాలు, పూజలు మొదలగునవి భూస్వామ్య విధానంలోని రాజకీయ, ఆర్థిక, సాంస్కృతికపరమైన భావాలు.

ఊరు, ఊరుపెద్ద పటేల్, వడ్డె (పూజారి), వేటాడడం, అడవిలో ఆకులు కాయలు సేకరించడం, పోడు నరకడం, అడవి కాల్చడం, మడుగులోని నీటిని చల్లి చేపలు పట్టడం, కబుర్లాడుతూ గొర్ల కల్లు తాగడం, వర్షాకాలపు తొలిదినాల్లో వెదురు మొలకలతో కమ్మటి కూర వండడం, ఎండు మాంసం, రాత్రిళ్లు డాకాలు (నృత్యం) వేయడం, గోటుల్, ఉద్దుల్ ఆచారం, కన్యాశుల్కం, ఇల్లరికం (లామ్), యువతులని ఎత్తుకెళ్లి పెళ్లి చేసుకోవడం, మంత్రాలు, బలులు ..ఇవి ఆదివాసీల రాజకీయ, ఆర్థిక, సాంస్కృతిక జీవనానికి సంబంధించిన భావాలు.

పరిశ్రమలు, ట్రాక్టర్లతో వ్యవసాయం, బస్సులు, రైళ్లు, లారీలు, విమానాలు లాంటి రవాణా సాధనాలు, రేడియోలు, రంగురంగుల మార్కెట్లు వస్తువులు, టివీలు, కంప్యూటర్లు లాంటి మీడియా సాధనాలు, లంచగొండితనం, నిరుద్యోగం, రేప్‌లు, హత్యలు, రాజకీయ పార్టీల కుమ్ములాటలు, ప్రపంచ యుద్ధాలు, అందాల పోటీలు, పాశ్చాత్య పాప్ సంగీతం, టూరిజం, వ్యభిచారం ... ఇవి పెట్టుబడిదారీ వ్యవస్థ లేదా సామ్రాజ్యవాద వ్యవస్థ యొక్క ఆర్థిక, రాజకీయ, సాంస్కృతిక పోకడలు.

కంప్యూటర్‌లు నడపడానికి ఎంత నిపుణత అవసరమో వేటాడటానికి కూడ అంతటి అనుభవం గల వాడై ఉండాలి. గురిచూసి కాల్చడం, గాయపడ్డ జంతువుని జాడలతో వెతకడం మొదలగునవి. ఆలుగడ్డలు పండించడానికి ఎంతటి శ్రమకోడ్చి పాదులు కట్టాలో, అంతకంటే నిపుణతతో కూడినదే అడవిలో దుంపలను గుర్తించడం, తవ్వడం కూడాను. దిక్కులు పట్టుకుని ఊర్లు చేరడం ఆదివాసీలకు చాలా సాధారణమైన విషయం. అడివంతా ఆదివాసీల సొంతం. తెలివితేటలనేవి ఎవరి రంగంలో వారివి. ఎవరి వ్యవస్థలో వారివి.

ఆధునాతన ఉత్పత్తి సాధనాలు ఉత్పాదక శక్తిని పెంపొందింప చేస్తాయి. ఆదివాసులు

ఉత్పత్తిపరంగా వెనుకబడివున్న మాట వాస్తవం. ఒకప్పటి తెగలు, ఈనాటి జాతులు ఆధునాతన ఉత్పత్తి సాధనాలపై ఆధారపడే వికాసం పొందాయి.

మాడ్‌లోని లోతట్టు ప్రాంతాల్లోని ఆదివాసీలు కూడ నేడు గడియారాలు ధరిస్తున్నారు. టివీలని చూసి వాటిని అర్థం చేసుకుంటున్నారు. వారికి సరైన అవకాశాలు దొరికితే అన్నీ చేసి చూయిస్తారు. వీరు మిగతావారి కంటే తక్కువేమీ కారు. అమాయకులు అంతకంటే కారు.

ఆదివాసులకు కూడ ఓ సమాజ నిర్మాణం , ఒక ఆర్థిక వ్యవస్థ, తమ దంటూ సాంస్కృతిక సాంప్రదాయం, ఆచారాలు, విశ్వాసాలు వారికున్నాయి. ఈ విశ్వం, ప్రపంచం, మానవజాతి ఎలా ఆవిర్భవించిందో తెలుపుతూ తమకంటూ ఓ ప్రాపంచిక దృక్పథం కూడా వీరికుంది.

ఈ విషయాలనే బయటి ప్రపంచానికి తెలియజేయడమే రచయిత లక్ష్యం. రచయిత గత ఇరవై సంవత్సరాలుగా బస్తర్ ఆదివాసీలలో రాజకీయ కార్యకర్తగా కృషిచేస్తూ రాసుకున్న నోట్సు ఈ పుస్తకం. రోజువారీ కార్యాచరణలో బస్తర్ ఆదివాసీలతో మమేకం కావడంవల్ల వారి జీవితాలని, అలవాట్లని, ఆచారాలు విశ్వాసాలని, వేషభాషల్ని, ఆటపాటల్ని వారి సామాజిక నిర్మాణాలు, ఉత్పత్తి విధానాల గూర్చి లోతుగా అధ్యయనం చేసే అవకాశం దొరికింది. రచయిత సావన్ ఈ పుస్తకంలో బస్తర్ ఆదివాసీ జీవన విధానాన్ని చాల చక్కగా వివరిస్తూ విశ్లేషణలు చేశాడు. మరీముఖ్యంగా ఆదివాసీ సమాజాలలో సామాజిక పరిణామాల్ని వివరించడానికి ఎక్కువ శ్రద్ధ చూపాడు.

గోటుల్-ఉద్దుల్ ఆచారాన్ని వివరిస్తూ, రక్త సంబంధీకుల మధ్య లైంగిక సంబంధాల నిషేధంలో వస్తున్న సమస్యలని పరిష్కరించుకునే విధంగా, నూతన ఉత్పత్తి శక్తుల ఆవిర్భావంలో యువతరం యొక్క శ్రమ శక్తి యొక్క ఆవశ్యకతని గుర్తించి కొన్ని సామాజిక నిర్మాణాల్ని, కట్టుబాట్లని ఏర్పరచుకున్నారు. అందులో నుండే ఆవిర్భవించిందే గోటుల్, ఉద్దుల్ వ్యవస్థలు అనే నిర్ధారణ.

బస్తర్‌లో కుదురు (గణం) వరకే ఒక స్పష్టమైన నిర్మాణం ఉంది.కానీ మిగతా ఆదివాసీ తెగలలో అలా కాదు. తెగల, సమాఖ్యల నిర్మాణం కూడ ఉంది. రాజరికం ఆదివాసీ వ్యవస్థపై దాడి చేయకుంటే అభివృద్ధి క్రమంలో కుదుర్లన్నింటినీ కలుపుతూ ఉన్నత నిర్మాణం, ఆపై తెగల మధ్య సమాఖ్య నిర్మాణం వచ్చి ఉండేదేమో! అనే నిర్ధరాణలు పాఠకులని ఆలోచింప చేస్తాయి.

ఈ పుస్తకం సాధారణ పాఠకులకి, బస్తర్ ఆదివాసుల జీవన విధానం తెలుసుకునేందుకు ఉపయోగపడితే, సామాజిక పరిశోధకులకి ఆదివాసీల జీవన విధానంతోపాటు మానవ సామాజిక పరిణామ క్రమాన్ని అర్థం చేసుకోవడానికి మరింతగా ఉపయోగపడుతుంది.

గోండులు మధ్య భారతం అంతటా విస్తరించి ఉన్నారు. మరీ ముఖ్యంగా దండకారణ్యంలో భారతదేశంలోని అతి ప్రాచీనులు బహుశా వీరేనేమో! రాజగోండులు, మాడియాలు, బైగాలు, దుర్గ్ గోండులు, మురియాలు, దొర్ల అనే పేర్లతో 70 లక్షలకు పైగా జనాభా కలిగియున్నారు. 1947 తర్వాత బ్రిటిష్ వలస పాలకులు భారత దళారీ బూర్జువా, భూస్వామ్య వర్గాలకి అధికార మార్పిడి తర్వాత, పాలకవర్గాలు గోండు ప్రజానీకాన్ని 7 రాష్ట్రాలలో విభజించి పాలిస్తున్నారు. పాలకవర్గాల ఈ కుట్ర వల్ల, జాతి వికాసం పొందుతున్న గోండు జాతి తమ జాతి ఉద్యమాన్ని ముందుకు



తీసుకుపోవడంలో ఒక బలహీనతగా తయారయింది.

ఈనాడు ఆదివాసీలపై దాడి బహుముఖంగా జరుగుతున్నది. ఆదివాసీల తిండిపై, అలవాట్లపై, వేష భాషలపై, పేర్లపై, దేవుల్ల మీద, విశ్వాసాల మీద, సంస్కృతిపై హిందూమత దురహంకారులు పెద్ద ఎత్తున దాడి చేస్తున్నారు. ఆదివాసీల పేర్లని, దేవుళ్లని, మతాలని మార్చేస్తున్నారు. దీన్ని ప్రతిఘటించాలి. ఆదివాసీలలోని కొందరు హిందూమత ప్రచారానికి లోనై, ''ఆదివాసులు అంటే చులకన'' అనే భావనకి లోనై హిందూమతాన్ని అవలంబిస్తున్నారు. ఊరి పేర్లను, తమ పేర్లను, తమ దేవుళ్ల పేర్లను మార్చేస్తున్నారు. ఇది విచారించదగ్గ విషయం. మరోవైపు సామ్రాజ్యవాద సంస్కృతి ప్రభావం వల్ల వస్తు వ్యామోహానికి గురై మార్కెట్ వైపు ఆకర్షించబడుతున్నారు. దాంతో అనేక దురలవాట్లకి లోనవుతున్నారు. ఈనాడు ఆదివాసీ అస్థిత్వానికే ముప్పు ఏర్పడింది. ఆదివాసీలు ఆర్థిక వికాసం చెందకుండా తమ సంస్కృతిని, అస్థిత్వాన్ని కాపాడుకోలేరు. అందుకు గేంద్‌సింగ్, గుండాదురై 1910 మహాన్ భూంకాల్ తరహాలో ఉద్యమించాల్సిన అవసరం ఉంది.

బస్తర్ ఆదివాసీ జీవన విధానం, ద్రావిడ భాషలకి గోండిని మాతృ భాష అనవచ్చు. ''హెమన్‌డార్ఫ్'' ఆదివాసీలపై రాసిన ''మనుగడ కోసం'' పుస్తకం సమీక్షా వ్యాసం ఆదివాసీ జీవనాన్ని, వారి సంస్కృతిని, వారు ఎదుర్కొంటున్న సమస్యలని అర్థం చేసుకోవడానికి ఎంతగానో ఉపయోగపడతాయి

***28.1.2004***



క్రమంలో బొందలు లాగా లేకున్నా సమానంగా మళ్లు చేసి నిండుగా నీళ్లు ఉంచినా సరిపోతుంది అని అర్థమైన తర్వాత ఈ కుంటల వ్యవసాయం పోయింది. కాని కోయతూర్‌లో ప్రధానంగా దక్షిణ బస్తర్‌లో ఇప్పటికీ ఈ కుంటల పద్ధతిలోనే వరిని ఎక్కువగా పండిస్తారు. అయితే ఈ పద్ధతిలో భూమి ఎక్కువగా వృధా అవుతుంది. కుంటలో కొంత భూమి ఎప్పటికి నీటిలోనే మునిగి ఉంటుంది. ఆ కుంటలలో నీటి అంచుల వెంటనే వరి పండుతుంది. అయితే ఆ నీటిలో చేపలు మాత్రం దొరుకుతవి. చేపలు ఆదివాసులకు ప్రియమైన వంటకం.

## వరి కుప్పలు

నేషనల్ పార్క్ ఏరియాలో ఇప్పుడు అందరు వరి కుప్పలు నూర్చడంలో మునిగిపోయి ఉన్నారు. దాదాపు చాలా విషయాలలో సమిష్టితత్వం చాలా కాలం క్రితమే ముగిసిపోయినా ఈ వరి కుప్పలను నూర్చడంలో మాత్రం ఈ ఏరియాలో జనం సమిష్టిగా పాల్గొంటారు. వరికోతలప్పుడు సాధారణంగా ఎవరి వరి ఆ ఇంటివారే కోసుకుంటారు. కాని నూర్పిడి మాత్రం ఊరంతా కల్సి చేస్తారు. ముందు వేసిన కల్లాన్ని నెత్తురుకాడ అంటారు. పటేల్ వరికుప్పను ముందు పూర్తి చేసిన తర్వాత వరుసగా ఒకరి తర్వాత ఒకరి వరి కుప్పలను నూర్చుతారు. గతంలో ఈ పద్ధతి వల్ల ఎవరికి ఎలా ఎక్కువ లాభం కలిగిందో తెలియదు. లేక కొద్దిగా అటో, ఇటో అందరూ లాభం పొంది ఉండవచ్చు. కానీ ఇప్పుడు రోజురోజుకు పోలరైజేషన్ అవుతూ స్పష్టంగా వర్గాలు ఏర్పడుతున్న కొలదీ ఈ పద్ధతి వల్ల పెద్ద రైతులే లాభపడుతున్నారు. మిగతా మామూలు రైతుకు పండే పంట తక్కువ. వారి పంటను నూర్చడానికి ఒక రోజు లేకపోతే రెండు రోజులు పడుతుంది. కానీ ధనిక రైతుల పంటను నూర్చడానికి ఐదు లేక ఆరు రోజుల వరకు పడుతుంది. దానితో కేవలం తిండిపెట్టి నడిపించే ఈ పద్ధతి వల్ల బయటి లాగా కూలి గీలి ఏమి లేకుండానే తక్కువ ఖర్చుతోనే తమ పంటల నూర్పిడి పనులను చేయించుకుంటారు. ఎవరి వరి కుప్పను నూర్చడానికి ఊరంతా వెళతారో వారికి ఆ కుప్పవారే తిండి పెట్టాలి. ఎన్ని పూటలు ఆ పని అయితే అన్ని పూటలు. ఈ పద్ధతి వల్ల చిన్న రైతులు తాము కూడా కూలి లేకుండా తిండి పెట్టి పనిచేయించుకుంటున్నాం కదా అని అనుకుంటారు. కాని ధనిక రైతుల వద్ద ఎక్కువ పనిచేయాల్సి ఉంటుంది అని అనుకోరు. ఇటువంటి అవగాహన వల్లనే కొన్ని ప్రాంతాలలో ఇటువంటి పాత సాంప్రదాయ పద్ధతులను రద్దుచేయాలని మనం అన్నప్పుడు చిన్న రైతులు కూడా ఒప్పుకోలేదు. అయితే కొంత అభివృద్ధి చెందిన ప్రాంతాలలో ఒక రోజు కూలి విలువ ఎంత అనేది అర్థం అయిన వద్ద ఈ పద్ధతి పోయింది. పోతున్నది. ఇంకా ఈ ఏరియాలో పంట నూర్పిడి సందర్భంగా కొన్ని రూల్సు కూడా ఉన్నాయి. వరికుప్ప పూర్తయ్యే వరకు ఆ పనిలో ఉన్న వాళ్లు స్నానాలు చేయకూడదు. ఒల్లు దురద పెడితే పచ్చి ఈత ఆకులు వేడిచేసి ఒల్లు రుద్దుకోవడం చేస్తుంటారు. ఇంకా మహిళలు కల్లంలోకి రాకూడదు. అయితే కల్లం జాగను చెక్కడం, పేడ నీళ్లతో అలకడం అన్నీ చేస్తారు. కాని కల్లంలోకి వరి నూర్చడానికి మాత్రం రాకూడదు. అంటే మగవాడు తన చేతిలో అసలు తాళంచెవి ఉంచుకుంటాడన్నమాట.

ఇవ్వాళ అబూర్ఘమాడ్ లోని ఒక గ్రామంలో వరికుప్పలు నూర్చే వద్దకు వెళ్లాము. కల్లంలో



ఉన్నాయి. అలాగే ఇది సంతానాన్ని స్త్రీ వైపు నుండే గుర్తించే పద్ధతి ఒకప్పుడు ఆచరణలో ఉన్న విషయాన్ని కూడా రుజువు చేస్తున్నది. అటువంటి పద్ధతి ఉండడం వల్లే స్త్రీ పేనులు అస్థిత్వంలోకి రావడం ప్రాముఖ్యం పొందడం జరిగింది. హెన్రీ మోర్గాన్ ఈ కుదురులకు చెందిన మూల పురుషులందరూ ఒట్టి బూటకం అంటాడు. ఎందుకంటే ఆదిమ సమాజంలో ఏకపత్నీ వ్యవస్థ లేనప్పుడు కుదురులకు మూల పురుషులు ఎక్కడి నుండి వస్తారు అని అంటాడు. ఈ విషయం బస్తర్‌లో చూసినా ఎంతో వాస్తవం అని తెలుస్తుంది. కుదుర్లలోని జన సంఖ్య ఎక్కువైనప్పుడు ఆ కుదుర్లు చీలిపోతుంటాయి. అలా చీలిపోయిన కొత్త కుదుర్లు కొత్త పేనులను నెలకొల్పుకుంటాయి. వీటికి ఓ కథను సృష్టిస్తాయి. అప్పుడు మాత్రమే ఆ కొత్త కుదురు వాళ్లు ఒకటిగా ఉండగల్గుతారు. అదీ కథ. అయితే ప్రాచీనమైన పేనులు బూటకం కాకపోవచ్చు. ఎందుకంటే ఏకపత్నీ వ్యవస్థ లేనందునే గుంపులకు స్త్రీలే నాయకత్వం వహించారు. ఆ గుంపు సంతానం అంతా ఆమె సంతానమే అయి ఉండడం సాధారణమే. అందువల్లే పేనులు అప్పుడు మూలపుటమ్మలుగానే వాస్తవ పరిస్థితికి అనుకూలంగానే ఉన్నాయి. అయితే మాతృస్వామ్యం ఆధిపత్యం కోల్పోతూ పితృస్వామ్యం ఆధిపత్యంలోకి వస్తున్న క్రమంలో కుదుర్లకు మూల పురుషులు పేనులు కృత్రిమంగా పుట్టడం మొదలైనట్లుంది. ఇప్పుడు ఇక మూలపుటమ్మలు, మూల పురుషులకు గడ్డురోజులు వచ్చినట్లున్నాయి. కులాలు, మతాలు చొచ్చుకు వస్తున్నాయి. అయినప్పటికీ అక్కడక్కడ ఇప్పటికీ కొత్త పేనులు పుడుతూనే ఉన్నాయి.

## ఉద్దుల్-గోటుల్

ప్రస్తుతం ఉత్తర బస్తర్‌లో ఉద్దుల్ అనే ఆచారం, గోటుల్ వ్యవస్థ ఆచారంలో ఉన్నాయి. ఒక గ్రామంలో ఒకే కుదురుకు(గణంకు) చెందిన వారు ఉంటే ఆ గ్రామంలో 'ఉద్దుల్' ఆచారం ఉంటుంది. ఒక గ్రామంలో వివిధ కుదుర్లకు (ముఖ్యంగా వరుసైన) చెందినవారు ఉంటే ఆ గ్రామంలో గోటుల్ వ్యవస్థ ఉంటుంది. గోటుల్ వ్యవస్థ అంటే పెండ్లికాని యువతీ యువకులందరూ రాత్రిపూట తమకోసం ప్రత్యేకంగా కట్టుకున్న ఇంట్లో పడుకుంటారు. దాన్ని గోటుల్ అంటారు. అయితే యువతీ యువకులలో బావ మరదలు వరసైన వాళ్లు జంటగా పడుకుంటారు. వారి మధ్య శారీరక సంబంధాలు ఉంటాయి. వీరికి పెండ్లి అయి ఎవరి కుటుంబాలు వారివి ఏర్పడేవరకు ఇలానే సాగుతుంది. పాతవాళ్లు పెళ్లిళ్లు అయ్యి గోటుల్ నుండి వెళ్తుంటే మళ్లీ కొత్తగా యువకులు అయిన వారు చేరుతుంటారు.

ఉద్దుల్ అంటే ఒక గ్రామానికి చెందిన యువకులు వేరే గ్రామానికి (మరదలు వరస ఉండే వాళ్ల గ్రామం) వెళితే, ఆ గ్రామానికి చెందిన పెండ్లికాని వరుసైన యువతులు ఈ యువకులను ఏదో ఒక ఒంటరి ముసలి విధవరాలు ఇంటికి తీసుకుపోయి, అక్కడ వారికి అన్న పానీయాలు ఇస్తారు. తర్వాత రాత్రిపూట ఆ యువతీ యువకులకు చెందిన కుదుర్ల మూల పురుషులకు చెందిన పాటలు పాడతారు. రెండు కుదుర్ల మధ్య సంబంధం గురించి, బంధం గురించి పాడతారు. తర్వాత సెక్స్ పరమైన పరాచికాలు సాగుతాయి. తర్వాత ఎవరికి నచ్చినవారు వారితో జంటలుగా విడిపోయి ఆ రాత్రి శారీరక సంబంధాలు సాగిస్తారు. తెల్లవారి ఆ యువకులు తమ

ఊరికి వెళ్లిపోతారు. ఈ ఊరి యువకులు ఆ ఊరికి పోతే అక్కడ ఇలాగే జరుగుతుంది. అలాగే పెండ్లి కాని యువతులు కూడా మరో గ్రామం (బావ వరుస అయిన వాళ్లున్న గ్రామానికి) పోతే అక్కడి యువకులు ఈ యువతులను ఒక ఇంటికి తీసుకెళ్లి బస ఏర్పాటు చేస్తారు. రాత్రికి అవే పాటలు, అవే సంబంధాలు నడుస్తాయి. ఇదే 'ఉద్దుల్' ఆచారం. ముందు చెప్పినట్టుగా ఈ పద్ధతి ఒకే కుదురు వాళ్లు ఒక గ్రామంగా ఉండే గ్రామాల మధ్యనే ఇది సాధారణంగా ఉంటుంది. అంటే ఈ గ్రామంలో అందరూ ఒకే కుదురు వాళ్లుంటారు. ప్రక్క గ్రామంలో అందరూ మరో కుదురుకు చెందినవాళ్లుంటారు. ఈ రెండు కుదుర్లు వరుసైన కుదుర్లు అయినప్పుడు ఈ ఉద్దుల్ పద్ధతి నడుస్తుంది. అదే ఒక కుదురు యువకులు తమకు అన్నదమ్ముల వరుస అయ్యే కుదురు వాళ్లు గల గ్రామానికి వెళితే ఈ ఉద్దుల్ పద్ధతి నడువదు. ఒకే కుదురుకు చెందినవాళ్లు అంతా ఒకే గ్రామంగా ఉన్న వద్ద యువతీ యువకులంతా అన్నా చెల్లెల్ల వరుస అవుతారు. అందుకే అక్కడ గోటుల్ వ్యవస్థ ఉండదు (లైంగిక సంబంధాల గోటుల్). ఉద్దుల్ ఆచారం గల గ్రామాలలో కూడా గోటుల్ ఉంటుంది. కాని అక్కడ యువకులే పడుకుంటారు.

బస్తర్ గురించి తెలిసిన వాళ్లకు చాలా మందికి గోటుల్ వ్యవస్థ, ఉద్దుల్ ఆచారం గురించి తెల్సిందే. అయితే అసలు గోటుల్ వ్యవస్థ, ఉద్దుల్ ఆచారం పుట్టడానికి కారణం ఏమిటి ? ఏ నేపథ్యంలో ఈ ఆచారాలు పుట్టాయి అనేది అసలు సమస్య. ఇంతకు ముందు గోటుల్ గురించి రాసినవారు ఏయే కారణాలు చెప్పారో తెలియదు గాని, ఎక్కువగా గోటుల్ వ్యవస్థ ఎలా పనిచేస్తుందనే వివరాలే ఎక్కువగా రాసినట్టుంది. ఎక్కువగా ఆ విషయాలే అడపాదడపా పత్రికలలో చర్చలు జరుగుతుంటాయి.

ఇక అసలు విషయానికి వద్దాం. ముందు రక్త సంబంధీకుల మధ్యనే లైంగిక సంబంధాలుండేవి అని తెలిసిందే. అంటే గుంపులోపలే లైంగిక సంబంధాలు ఆమోదయోగ్యంగా ఉండేది. ఆ గుంపు అభివృద్ధి కూడా అలాగే జరిగేది. అయితే ఇదంతా ఉత్పత్తి సాధనాలు, ఉత్పత్తి అనేది లేని కాలం మాట. ఉత్పత్తి సాధనాల సృష్టి జరుగుతూ ఉత్పత్తి అనేది మొదలు అయ్యేసరికి గుంపులో అంతర్గతంగా ఉన్న లైంగిక సంబంధాల వ్యవస్థ ఉత్పత్తి అభివృద్ధికి ఆటంకంగా మారింది. ఆదిమ కాల ఉత్పత్తి సాధనాలు ప్రాథమికమైనవి కావడం వల్ల ఉత్పత్తి పెరగాలంటే ఎక్కువ సమయం కేటాయించాల్సి వచ్చేది. దీనికి గుంపులోనే ఉన్న స్వేచ్ఛా లైంగిక సంబంధాల వ్యవస్థ అడ్డు వచ్చేది. దానితో గుంపులోని స్వేచ్ఛా లైంగిక సంబంధాలను నియంత్రించటం, క్రమబద్ధీకరించడం అవసరం అయింది. ఇదే క్రమంలో నెమ్మదిగా గుంపులోని వారి మధ్య లైంగిక సంబంధాలు నిషేధించబడ్డాయి.

అదే సమయంలో లైంగిక సంబంధాలు నిషేధించ బడిన తర్వాత లైంగిక కోరికలను తీర్చుకోవడం కోసం ఇతర గుంపులతో ఒప్పందాలు కుదుర్చుకోవడం జరిగింది. ఇది అన్ని గుంపుల వారికి ఉపయోగపడింది. గుంపులలోని యువతీ యువకులు అన్నా చెల్లెలు అయ్యేవారు ఇప్పుడు ఉత్పత్తి మీద కేంద్రీకరించడానికి అవకాశం ఏర్పడింది. గుంపులో లైంగిక సంబంధాల నిషేధం ముందు అన్నా చెల్లెల మధ్యనే జరిగింది. తల్లిదండ్రులకు తమ పిల్లలపై సర్వాధికారాలుంటాయి. పిల్లలంటే తల్లిదండ్రుల ఆస్తి. అందువల్ల తమ పిల్లలతో పూర్తి



చేసేవారా అని నాతో ఉన్న అతనికి అనుమానం వచ్చింది. అదే నన్ను కూడా అడిగాడు. అప్పుడు నాకు కూడా నిజమేననిపించింది. ఏమిటంటే ... పోడు వ్యవసాయం కంటే వేడ వ్యవసాయమే మొదటిది. ఎందుకంటే ముందు గొడ్డలి పుట్టలేదు. పెంద వ్యవసాయం చేయాలంటే గొడ్డలి ఉండాలి. పోడు వ్యవసాయంలో పెద్దఎత్తున చెట్లను నరకాల్సి ఉంటుంది. వేడ వ్యవసాయంలో భూమిని పెల్లకించడం చేస్తారు. భూమిని పెల్లగించడానికి (పెకిలించడానికి) మొనదేలిన కర్రముక్క కూడా చాలు. నిజానికి ముందు స్త్రీలు మొనకర్ర ముక్కలను ఉపయోగించి భూమిని పెల్లగించి విత్తనాలు చల్లి వ్యవసాయం చేశారు. తర్వాత వంకు గల కర్రలతో భూమిని తవ్వటం విత్తనాలు చల్లడం వచ్చింది. ఇనుము వచ్చిన తర్వాత ఇనుప పారలతో తవ్వటం పెట్టటం వచ్చింది. అయితే తవ్వటం పెట్టటం వలన ఎక్కువ భూమిని సాగు చేయటం కుదరదు. పంట అంతంత మాత్రమే వచ్చేది. ఇనుము వచ్చి గొడ్డలి ఉపయోగంలోకి వచ్చేసరికి పెద్దఎత్తున పోడు వ్యవసాయం చేయడానికి వీలయింది. చాలినంత పంట (కోహల) పొందడం సాధ్యం అయింది. దానితో పోడు వ్యవసాయం ప్రధానం అయి వేడ (పరిపాలం) వ్యవసాయం అప్రధానం అయింది. తిరిగి ఇప్పుడిప్పుడు నాగలితో వ్యవసాయం వచ్చేసరికి వేడ వ్యవసాయం పెద్దయెత్తున చేయడానికి అవకాశం ఏర్పడడంతో వేడ వ్యవసాయానికి ప్రాధాన్యత పెరుగుతున్నది. వేడ వ్యవసాయం (మాత్రమే) ఆదిమ వ్యవసాయం. కావుననే ఈ రోజుకూ వేడలను స్త్రీలే తవ్వడం పెడతారు. అబూఝ్‌మాడ్‌లో వేడలను ముఖ్యంగా స్త్రీలే తవ్వడం పెట్టడం యాదృచ్ఛికం కాదు. ముందు స్త్రీలే వ్యవసాయాన్ని కనిపెట్టారు అనే దానికి కూడా నిదర్శనం. ఇంకా ఇక్కడి గ్రామాలకు కూడా చివర వేడ అని వస్తుంది. ఉదాహరణకు ముడ్మవేడ, దుర్‌వేడ, అంటే వారికి చెందిన పొలం అని అర్థం.

అలాగే పెందల విషయానికి వస్తే పెందలను పురుషులే నరుకుతారు. ఆడవాళ్లు నరికితే పోలో (మేలు కాదు) అంటారు. కేవలం రొట్ట, గడ్డి ఏరడం దూరంగా కుప్ప వేయడం మాత్రమే స్త్రీలు చేస్తారు. గొడ్డలి మీద పురుషుని ఆధిపత్యమే పెంద వ్యవసాయంపై పురుషుని ఆధిపత్యాన్ని నెలకొల్పినట్టుంది. గొడ్డలి మొదట అసలు వేటకు చెందిన సాధనం. తర్వాత వ్యవసాయానికి చెందిన ఉత్పత్తి సాధనం. అయితే పురుషునికి వేట కాలంలోనే గొడ్డలిపై అధికారం ఏర్పడి అది కొనసాగినట్లుంది.

## అడవి వరి

ఇక్కడ బస్తర్‌లో చాలా చోట్ల అడవిలో చిన్న చిన్న కొండలలో వర్షాకాలం అడవి వరి (దుసవడ్లు) పెరుగుతుంది. దీనికి ముండ్లు ఉంటాయి. అందువల్ల పిట్టలు, జంతువులు ముట్టవు. అందువల్ల ఆ వడ్లు అక్కడే రాలి మళ్లీ వర్షాకాలం తిరిగి మొలుస్తుంటుంది. దీనిని మాత్రం చేతితో ముట్టుకోకుండా గంపలలోకి దులిపి తెచ్చుకుంటారు. బస్తర్‌లో కోయితూర్ కుంటల వ్యవసాయాన్ని చూస్తే ఈ చిన్న చిన్న కొండలలోని దుస వరిని చూసే అనుకరించినట్లు కనిపిస్తుంది. తాము కూడా అనుకున్నచోట వరిని పండించాలనుకున్నప్పుడు ప్రకృతి సహజంగా ఉన్న ఈ బొందల లాంటివే కృత్రిమంగా చేయాలని అనుకొని ఉంటారు. అయితే తర్వాత

చెప్పుకోవచ్చు. అలాగే నాగండ్లతో దున్నడం వల్ల ఎక్కువ పొలం చేయగలిగి ఎక్కువ వడ్లు పండుతుంటే మెల్లగా పోడు వ్యవసాయం కూడా ప్రాధాన్యత కోల్పోతూ ఉంది.

## పోడు (మంటల పంటలు)

భారతదేశంలో సాగుచేయబడే భూములు ఎక్కువగా వర్షాధార భూములే. వర్షాలు పడకపోతే అంతే సంగతులు. బతికి ఉండడం కోసం మిగిలి ఉన్నది అమ్ముకోవాల్సిందే. అయితే అబూర్ఖమాడ్‌లో వర్షాలు రాకపోతేనే కాదు అడవి మండకపోతే కూడా పంటలు పండవు. పోడు వ్యవసాయంలో అడవిని కాలబెట్టి విత్తనాలు (కోహల) చల్లుతారు. సాధారణంగా నరికిన అడవిని మే నెలలో కాలబెడతారు. కాలబెట్టడానికి ఒక నెల ముందు (దాదాపు) అడవిని నరుకుతారు. మే నెలలో మంచిగా ఎండిన తర్వాత కాలబెడతారు. కొంపదీసి మే నెలలో వర్షాలు కురిస్తే నరికిన అడివిని కాలబెట్టడం సాధ్యం కాదు. అడవి కాలకపోతే విత్తనాలు చల్లడమూ ఉండదు. పంటలు పండడమూ ఉండదు. గత సంవత్సరం (95) అబూర్ఖమాడ్ చాలా ప్రాంతాలలో మే నెలలో వానలు పడేసరికి పోడు కాల్చలేదు. పంటలు పండలేదు. 1990లో కూడా ఇలాగే జరిగింది. అయితే ఈ సంవత్సరం ఉల్టా జరిగింది. ఎండాకాలంలో ఎండలు బాగానే ఉన్నాయి. దానితో ఏ ఆటంకాలు లేకుండా పోడులు (పేందలు) కాల్చారు. కాని జూన్ నుండి వర్షాలు లేవు. వర్షాలు ప్రారంభం అవుతేగానీ విత్తనాలు చల్లడం కుదరదు. అపుడు పోడే కాదు, చేతులు, కాళ్లు కాల్చుకున్నట్లు అయింది. మంటలు మండాలి. వర్షాలు కూడా పడాలి. అప్పుడే పంటలు పండుతాయి. మంట మండకున్నా, వాన పడకున్నా అంతే సంగతులు.

## వేడ (వరి పొలం)

బస్తర్‌లోని అబూర్ఖమాడ్‌లో పోడు వ్యవసాయమే కాకుండా పొలం పనులు కూడా చేస్తారు. చాలా గ్రామాలలో పోడుతో పాటు ప్రతి కుటుంబానికి వరి పండే కొంత పొలం ఉంటుంది. వీరి పొలం కుంటలుగా గాక సమానమైన మళ్లుగా ఉంటుంది. పోడుతో పోల్చితే వరి పండే పొలం తక్కువగా ఉంటుంది. మాడియా ప్రజలు వరి పొలాన్ని నాగళ్లతో దున్నడం కాక పారలతో తవ్వటం పడతారు. అందువల్ల ఎక్కువ పొలం చేయలేరు. కాబట్టి వరి పండే పొలం తక్కువ ఉంటుంది. (ఇప్పుడు నాగళ్లతో దున్నడం కూడా ప్రారంభమైంది) నాగండ్లతో దున్నడం ఎక్కువవుతున్న కొలదీ వరిపొలం ఎక్కువ చేయడం జరుగుతున్నది. అదే సమయంలో పోడు వ్యవసాయంపై కేంద్రీకరణ తగ్గుతున్నది. అయితే ఇప్పటికీ అబూర్ఖమాడ్‌లో చాలా గ్రామాల్లో పోడు వ్యవసాయమే ప్రధానమైనదిగా ఉంది. అబూర్ఖమాడ్ కొండలలో పాడుబడిపోయిన చాలా గ్రామాల వద్ద వరి పండించే పొలాల (వేడ) జాడలు స్పష్టంగా కనిపిస్తాయి. అంటే మాడియా ప్రజలు మొదటి నుండి కూడా వరి పండిస్తున్నట్లు అర్థం అవుతుంది. అలాగే ఇప్పటికీ కొన్ని గ్రామాలలో పాతవేడలు (వరిపొలం) సాగు చేయకుండా పడి ఉండడం కనిపిస్తుంది. వాటిని సాగుచేయకుండా పోడు వ్యవసాయం చేస్తుంటారు. పోడుల వద్ద వేడలు కనిపిస్తాయి. గ్రామాల వద్ద పాడుపడిన వేడలు కనిపిస్తాయి. అసలు వెనుకట వేడలు సాగు చేసేవారా లేక పోడు



పనితీసుకోవడంలో స్వేచ్ఛా లైంగిక సంబంధాలు అడ్డు వస్తుండటంతో ముందు అన్నా చెల్లెల మధ్య లైంగిక సంబంధాలు నిషేధించబడ్డాయి. అయితే ప్రత్యామ్నాయం చూపించాల్సి వచ్చింది. లేకుంటే మొదటికే మోసం. అందుకే వివిధ గుంపులలోని యువతీ యువకుల మధ్య లైంగిక సంబంధాలు అమలులోకి వచ్చాయి. ఇప్పుడు ఒక గుంపు యువతీ యువకులు మరో గుంపు దగ్గరికి పోయినప్పుడే లైంగిక కోరికలు తీర్చుకోవాల్సి ఉంటుంది. అందువల్ల గుంపులోనే ఉన్నన్ని రోజులు ఆ ఆలోచనలను ప్రక్కన పెట్టి పని మీద కేంద్రీకరిస్తారు. దీని నుండే ఆయా గుంపులలో ఉత్పత్తికి సంబంధించిన పనులు అన్నీ పూర్తయ్యాక యువతీ యువకులు గుంపులు గుంపులుగా బయలుదేరి అన్ని గుంపులు తిరిగి వస్తారు. బస్తర్‌లో ముఖ్యంగా ఉత్తర బస్తర్‌లో వ్యవసాయ పనులు అన్నీ ముగిసిన తర్వాత జనవరి నెలలో ఇలా దాదాపు ఒక నెల రోజులు తిరుగుతారు. ఈ పద్ధతి ఉత్తర బస్తర్‌లో ఇప్పటికీ ఉంది. అయితే క్రమంగా ఇటువంటి యాత్రలలో లైంగిక సంబంధాల ఆచారం తగ్గిపోతూ ఉంది. ఆటలు ఆడుతూ, పాటలు పాడుతూ గ్రామాలు తిరిగే ఆచారంగా మారుతూ ఉంది. ఇంకా వ్యవసాయ పనులు ముగిసిన తర్వాతనే కాకుండా ఇంకా అనేక పండుగల పేరు మీద (సందర్భంగా) కూడా ఒక గుంపు యువతీ యువకులు ఇతర గుంపులకు వెలుతుంటారు. ఈ సందర్భంగా కూడా వరసయిన యువతీ యువకుల మధ్య లైంగిక సంబంధాలు సాగుతాయి.

ఇదే సందర్భంగా ఒక విషయం. గుంపులోని అన్నాచెల్లెల్లు అయ్యే వారి మధ్య లైంగిక సంబంధాలు నిషేధాన్ని ప్రకటించగానే ఒకేసారి ఆగిపోలేదు. ఎన్నో కట్టడులు చేశారు. శిక్షలు వేశారు. రాత్రిల్లు యువకులందరూ ఒక దగ్గరనూ, యువతులందరు ఒక దగ్గరనూ పండుకునే విధంగా ఏర్పాట్లు చేశారు. ఇది ఇప్పటికీ దక్షిణ బస్తర్‌లో చాలా చోట్ల అమలులో ఉంది. అలాగే ఉత్తర బస్తర్‌లో ఒక గ్రామంలో ఒకే కుదురు వాళ్లున్నచోట్ల కూడా యువకులందరూ గోటుల్‌లోనే పడుకోవాలి. అయినా ఇప్పటికీ చాలా లోతట్టు (ఇంటీరియర్) ఆదివాసీ ప్రాంతాలలో అన్నా చెల్లెల్ల వరుస అయ్యేవారి మధ్య లైంగిక సంబంధాలుండడం, వాటిపై పంచాయతులు చేయడం, శిక్షలు విధించడం ఇప్పటికీ అక్కడక్కడ కనిపిస్తూనే ఉంటుంది. ఇప్పుడు ఇది ఎక్కువగా ఒక గ్రామంలో ఒకే కుదురు వాళ్లున్న చోట ఎక్కువగా కనిపిస్తుంది. అంటే నిషేధం విధించినా వరుస అయ్యేవారు ఆ గుంపులో ఉండరు కావున కోరికలను నియంత్రించుకోలేనివారు అన్నా చెల్లెల్ల వరుస అయ్యే వారితోనే సంబంధాలు పెట్టుకునేవారు. (అయితే ఈరోజు రోజురోజుకు బయటి సంస్కృతి భావజాల ప్రభావం పెరుగుతుండడంతో పరిస్థితి మారుతున్నది)

మొత్తంగా.... ఉత్పత్తి అభివృద్ధి క్రమంలో గుంపులోని అన్నా చెల్లెలు అయ్యే యువతీ యువకుల మధ్య లైంగిక సంబంధాలు నిషేధించడంతో ప్రత్యామ్నాయ మార్గంగా ఇతర గుంపులలో అన్నా చెల్లెలు అయ్యే యువతీ యువకులతో లైంగిక సంబంధాలు అమలులోకి వచ్చాయి. (ఇవి పితృస్వామ్యం వచ్చాక జరిగింది) ఈ నేపథ్యంలోనే ఒక గుంపు యువతీ యువకులు మరో గుంపుకు వెళ్లితే లైంగిక సంబంధాలు పెట్టుకోవడం అనేది అమలులోకి వచ్చింది. ఇదే ఉద్దుల్ ఆచారానికి పునాది.

ఇక 'గోటుల్' విషయానికి వద్దాం. అభివృద్ధి క్రమంలో కొండలపై నుండి (అబూర్ఖమాడ్)

ఆదివాసులు మైదాన అడవులలోకి దిగారు. కొత్త కొత్త గ్రామాలు రూపొందాయి. ఈ క్రమంలో ఒక గ్రామంలో ఒకే కుదురు వాళ్లు అని కాకుండా వివిధ కుదుర్లకు చెందిన వారితో కూడిన గ్రామాలు ఏర్పడ్డాయి. ఈ వివిధ కుదుర్లలో అన్న దమ్ములు వరుస అయ్యే కుదుర్లేకాక బావ, మామ వరుస అయ్యే కుదుర్లు కూడా ఉన్నాయి. దీనితో యువతులు, యువకులు వేర్వేరుగా పడుకోవడం పోయి, ఒకే గోటుల్‌లో పడుకోవడం వచ్చింది. అయితే ఉద్దుల్ ఆచారం లాగా ఎప్పుడో సందర్భంగానో పని మీదనో ప్రక్క గ్రామానికి పోయిన ఒక పూట సంగతి కాదు ఇది. ఒకే గ్రామంలో ఉంటూ రోజూ ఒకే గోటుల్‌లో పడుకునే వరుస అయిన యువతీ యువకుల విషయం కావడంతో తాత్కాలికంగా ఏర్పాటు చేయడం గోటుల్‌లో వచ్చింది. ఇది ఆయా యువతీ యువకులకు పెళ్లిళ్లు అయ్యి గోటుల్ నుండి వెళ్లిపోయే వరకు ఇలా నడుస్తుంది. ఇదీ గోటుల్ నేపథ్యం. వరుస అయ్యే యువతీ యువకులు ఒకే గ్రామంలో ఉండడం అనేది అమలుకు రావడంతో జంటలుగా పడుకునే గోటుల్ సిస్టం వచ్చింది. ముందు మాత్రం గోటుల్‌లో యువకులే పడుకునే వారు. యువతులందరూ వేరే చోట పడుకునే వారు. అందువల్ల గోటుల్ అంటేనే స్వేచ్ఛగా లైంగిక సంబంధాలు సాగే ఒక వ్యవస్థ అనుకోవడం తప్పు. ఇది ఒక క్రమంలో ఒక నేపథ్యంలో ముందుకు వచ్చింది. అసలు గోటుల్ వ్యవస్థ ఆదివాసీ గ్రామాలలో అనేక ఉమ్మడి పనులను నిర్వహించే వ్యవస్థ. ఆదివాసులు అందుకే దీనికి ఎక్కువ ప్రాధాన్యత ఇస్తారు. బయటి వారు మాత్రం సెక్సులాంటి విషయాలకు ఎక్కువ ప్రాధాన్యత ఇస్తారు. అయితే ఇప్పుడు గోటుల్ కాలం చెల్లిన వ్యవస్థ. ఇందులో అన్ని రకాలుగా మహిళలపై అణచివేత అమలు అవుతుంది.

## కోల ఎందనా

'ఉద్దుల్-గోటుల్' పేరు మీద కొంత రాయటం జరిగింది. ఈ విషయానికి సంబంధించినదే 'కోల ఎందనా' అనేది కూడా. దీన్ని దానికి కలుపుకొని చదువుకుంటే విషయం పూర్తిగా అర్థమవుతుంది.

'కోల ఎందనా' అనేది ఒక పండుగగా జరుపుకుంటారు బస్తర్‌లో. ఇది ఉత్తర బస్తర్‌లో ఒక విధంగా ఉంటుంది. కోల అంటే కర్ర. ఎందనా అంటే ఎగరడం (నాట్యం) ఒక విధంగా తెలంగాణాలో జాజిరి పండుగ సందర్భంగా రెండు కర్రముక్కలు పట్టుకొని వాటిని కొట్టుకుంటూ పాడడం లాంటిదే. అయితే కోలాటం మాత్రం కాదు. వ్యవసాయ పనులు ముగియగానే అంటే జనవరి నెలలో గ్రామాలలోని యువతీ యువకులు అందరు గుంపులు గుంపులుగా గ్రామాల పర్యటనకు బయలుదేరుతారు. ఊరూరికి వెళ్లి నాట్యం ఆడుతారు. ఆ ఊరి వాళ్లు ఈ యువతీ యువకులకు ఆతిథ్యం ఇస్తారు. ఇలా ఒక 15 రోజులు ఇళ్లు విడిచిపెట్టి తిరుగుతారు. ఇలా తిరిగే క్రమంలో ఈ యువతీ యువకులకు బావలు, మరదల్లు కలుస్తుంటారు. వారితో పరాచికాలు, ప్రేమలు సాగుతాయి. రక్త సంబంధీకుల మధ్య లైంగిక సంబంధాలు నిషేధించిన తర్వాత వెంటనే అమలులోకి వచ్చిన ఆచారం లాగా కనిపిస్తుంది. అంటే ఉత్పత్తి కార్యకలాపాలు ముగియగానే ఇక యువతీ యువకులకు విడుదల అన్నమాట. ఒక గ్రామంలో ఒకే కుదురు వాళ్లుంటారు. కావున వేరే గ్రామాల పర్యటనకు బయలు దేరక తప్పదు తమ కోరికలు తీరాలంటే.



# ఉత్పత్తి విధానం - ఆహారపు అలవాట్లు

## రాతి గొడ్డలి

కొండలపై కంటే మైదానాలలో అడవులు చిక్కగానూ చెట్లు లావుగానూ ఉండడం వల్ల ఆది మానవుడు ఇనుప గొడ్డలి లేకుండా మైదానాలలో వ్యవసాయం (పోడు) చేయటం కష్టమైన విషయం. పలుచని లావు తక్కువ గల చెట్లతో కూడిన అడవులున్న కొండలపైనే ఆదిమానవుడు నివాసం ఏర్పర్చుకున్నాడని చరిత్రకారుల అభిప్రాయం. అయితే ఇప్పుడు బస్తర్‌లో అడవులను నరికే పద్ధతి చూస్తే చరిత్ర కారుల అభిప్రాయంపై అనుమానం వస్తుంది. లావు గల చెట్లతో కూడిన చిక్కని అడవులను నరకడానికి ఇనుప గొడ్డలి యొక్క అవసరం తప్పనిసరి కాదనిపిస్తోంది. ఒక వైపు పదును గల చిన్న రాతిముక్కతో కూడా పెద్ద పెద్ద అడవులను మాయం చేయవచ్చు. బస్తర్ ఆదివాసులు ముఖ్యంగా కోయతూర్ ప్రజలు చెట్లను పూర్తిగా ఒకేసారి నరకరు. చెట్లు మొదట్లో చెట్టు చుట్టూతా ఒక ఫీట్ వెడల్పుతో చెట్టు తొక్కను తీసివేస్తారు. ఇలా తొక్క తీసిన చెట్లు చనిపోతాయి. క్రమంగా ఎండిపోతాయి. ఎండిపోయిన చెట్ల మొదల్లలో చిన్న చిన్న కర్రపుల్లలు కుప్పగా పోసి వాటికి నిప్పు పెడతారు. అంతే ఆ చెట్టు నేలకూలుతుంది. బూడిదవుతుంది. ఈ పద్ధతిలో ఇప్పుడు కూడా బస్తర్‌లో అడవులను నరికి వ్యవసాయం చేస్తున్నారు. అయితే ఇప్పుడు ఇనుప గొడ్డళ్లు అందుబాటులో ఉన్నందున ఇలా తొక్కతీయడానికి ఇనుప గొడ్డళ్లనే వాడుతున్నారు. అలాగే ఇట్లా చెట్ల తొక్క తీసి అడవులను సాఫు చేయడం వల్ల ఒక సంవత్సరంలోనే పూర్తి కాదు. రెండవ సంవత్సరంలోనే సాధ్యం అవుతుంది. ఎందుకంటే చెట్టు చనిపోయి ఎండిపోవడానికి సమయం పడుతుంది. అందువల్ల అదే సంవత్సరం పోడు వ్యవసాయం చేయాలనుకునే వారు మాత్రం గొడ్డళ్లతో చెట్లను పూర్తిగా నరకక తప్పదు.

## నాగలి

దశాబ్దం క్రితం అబూర్ఘమాడ్ కొండల పైన నాగళ్లు పట్టి వ్యవసాయం చేసే గ్రామాలు ఒకటి రెండుగానే ఉండేవి. మెజారిటీ గ్రామాల వాళ్లు ప్రధానంగా కొండలకు పోడు నరికి కాల్చి విత్తనాలు (కోహల) చల్లే వ్యవసాయం చేసేవాళ్లు. దీనికి తోడు ప్రతి ఇంటికి కొంత వరి పండించే పొలం కూడా ఉండేది. అయితే ఈ పొలాన్ని నాగళ్లతో దున్నడం కాకుండా పారలాంటి పనిముట్టుతో చేతులతోనే తవ్వి విత్తనాలు చల్లుతారు. పారతో తవ్వటం పెట్టి వ్యవసాయం చేయటం వల్ల ఎక్కువ పొలం చేయలేకపోయేవారు. కాని ఇప్పుడు అంటే పది సంవత్సరాల తర్వాత అబూర్ఘమాడ్ గుట్టల మీద నాగళ్లతో వ్యవసాయం చేయని గ్రామాలు ఒకటి రెండు మాత్రమే మిగిలాయి. అయితే ఇప్పటికీ కొండలకు పోడు వ్యవసాయమే ప్రధానంగా ఉంది. కాని పొలం (వరి) విషయానికి వచ్చేసరికి మెజారిటీ గ్రామాలు నాగండ్లను ఉపయోగిస్తున్నారు. కొన్ని రోజులకు అబూర్ఘమాడ్ మీద వెనకటికి పారలతో తవ్వటం పెట్టి పొలం చేసేవారు అని

## పరగణా

ఆదివాసుల సమాజ నిర్మాణం గురించి రాయడం జరిగింది. అందులో పరగణా నిర్మాణం గురించి పేర్కోనడం జరిగింది. కాని వివరించబడలేదు. (అక్కడ అవసరం లేదనే రాయలేదు). బస్తర్‌లో దగ్గరి దగ్గరి కొన్ని గ్రామాలను కలిపి పరగణాలుగా చేశారు. ఒక్కొక్క పరగణాలో 10, 15, 20, 30 గ్రామాల వరకు ఉంటాయి. భౌగోళిక, ఆర్థిక, సాంస్కృతిక పరిస్థితులను బట్టి గ్రామాల సంఖ్య ఉంటుంది. ముందే చెప్పినట్టు ఈ పరగణా వ్యవస్థ ఆదివాసీ వ్యవస్థ కాదు. బయటి నుండి రుద్దబడింది. ఒక్కొక్క పరగణాకు ఒక్కొక్క మాంజీ, పెద్దగా వ్యవహరిస్తాడు. ఈ మాంజీ తన పరగణాలోని కుదురు పెద్దలతో కలిసి వివిధ సమస్యలు పరిష్కరిస్తాడు. ముఖ్యంగా మాంజీ, పెద్దలు - ఆదివాసుల రీతి రివాజులకు సంబంధించిన తీర్మానాలు చేస్తుంటారు. పెండ్లి అయిన అమ్మాయిని మరొకడు తీసుకెళ్తే ఎంత దండుగ వేయాలి, వరుసగాని వాళ్ల మధ్య వివాహం జరిగినా శారీరక సంబంధాలు ఉన్నా ఎంత దండుగ వేయాలి, పండుగలు జరగక ముందే సంబంధిత పనులకు దిగితే ఎంత దండుగ వేయాలి (అంతా తినే కథే) - ఇటువంటివే అన్ని తీర్మానాలు. అలాగే గ్రామ స్థాయిలో తెగని పంచాయతీలను పరగణాల లెవల్లో మీటింగ్ చేసి పరిష్కరిస్తాడు. అయితే పరగణా లెవల్లో పంచాయతీని తీసుకెళ్లాలంటే మంచిగానే ఖర్చు భరాయించాల్సి ఉంటుంది (తినడానికి, తాగడానికి). దోషిగా తేలినవాడు కూడా అంత పెద్ద ఎత్తున్నే మునగాల్సి ఉంటుంది. అలాగే పరగణా పెద్దలే తమ చారుల ద్వారా ఏయే గ్రామాలలో ఏమి జరుగుతున్నదనే వివరాలు సేకరిస్తూ ఉంటారు. ఏదేని గ్రామంలో ఏదైనా కట్టుబాటు తప్పినట్టు తెలిస్తే చాలు మాంజీ, మరియు పెద్దలు మంది మార్బలంతో గద్దల్లా దిగుతారు. ఇక అంతే సంగతులు. ఈ వ్యవస్థ అసలు ఆదివాసీ వ్యవస్థ యొక్క పరిణామం కాదు. ఈ పరగణా మాంజీ వ్యవస్థ పచ్చి ఫ్యూడల్ వ్యవస్థ యొక్క పరిపాలనాంగం మాత్రమే. ఆదివాసీ సమాజం ఫ్యూడల్ వ్యవస్థగా మారకున్నా, అప్పుడు రాజులు ఈ ఫ్యూడల్ పద్ధతుల నిర్మాణాల ద్వారానే ఆదివాసీ సమాజాన్ని నియంత్రించారు. పెద్ద పెద్ద క్రిమినల్ కేసులు మాత్రం మాంజీలు పరిష్కరించేవారు కాదు. అవి రాజు లేక జమీందారు వద్దకే వెళ్లేవి. రాజుల కాలం తర్వాత కూడా అంటే బ్రిటీష్ వాళ్ల కాలంలో కూడా మాంజీల వ్యవస్థ బ్రహ్మాండంగా సాగింది. ఇప్పుడు కూడా క్రిమినల్ కేసులు అన్నీ పోలీసు స్టేషన్‌కి వెళ్లేవి. అయితే దొంగతనంగా మాంజీలు ఎన్నో హత్యకేసులను ఆ పైకి వెళ్లకుండానే చేసేవారు. ఇందులో వారికి ఎంతో లాభం ఉంటుంది. కొంతమంది ఈ మాంజీ వ్యవస్థను, పరగణా వ్యవస్థను ఆదివాసుల వ్యవస్థగానే పరిగణిస్తూ తెగపొగడుతుంటారు. ఇందులో ఉండే ఫ్యూడల్ నియంతృత్వ పద్ధతులను చూడరు.

## రాజుల పేర్లు గల పేనులు

పూజారి కాంకేర్‌లో ధర్మరాజు అనే పేను ఉంది. దీని తమ్ముడే బీజాపూర్‌లో ఉన్న చీకటి రాజు. అలాగే చెర్‌పల్లి (ఏర్‌పాడ్)లో ఉన్న పోతరాజు కూడా ధర్మరాజుకు (పూజారి కాంకేర్) తమ్ముడే అవుతాడు. సాధారణంగా దొర్ల గోండుల పేనులకే చివర రాజు అని ఉంటుంది. అయితే ఇప్పుడు దొర్ల గోండులు కొన్ని గ్రామాల నుండి ఆంధ్ర వైపుకు వలసపోవడంతో ఆ గ్రామాలలో మురియా (కోయతూర్) గోండ్స్ వచ్చి స్థిరపడ్డారు. ఇప్పుడు వీరు కూడా పాతపేనుల చివర రాజు అని ఉండడాన్ని కొనసాగిస్తున్నారు. ✶



వరుసైన యువతీ యువకుల మధ్య లైంగిక సంబంధాలు తప్పు కాదు. కావున పెద్దలు వాటిని అనుమతించేవారు. ఒకవేళ అనుమతించకపోతే ఆ రోజుల్లో ఆ సమాజం కొత్తగా అమల్లోకి తెచ్చిన రక్తసంబంధీకుల మధ్య లైంగిక సంబంధాల నిషేధం అమలులోకి తేవడం సాధ్యం అయ్యేది కాదు. అలాగే ఇది కొత్తదీ కాదు (యువతీ యువకుల మధ్య సంబంధాలు). అయితే ఇప్పుడు మాత్రం ఇది కేవలం ఒక పండుగగా మాత్రమే మిగిలింది. ఈ గ్రామాల పర్యటనలో సెక్స్ సంబంధాలు కొనసాగడం ఇప్పుడు కనపడదు. అయితే ఈ పండుగకు ఇప్పుడు కొందరు కొన్ని తోకలు కుట్టి ఏవేవో కథలు చెప్పుతుంటారు.

## వరుసలు

ఆదివాసీ కుదుర్లలో అన్న తమ్ములు అయ్యే కుదుర్లు ఉంటాయి. అన్నా తమ్ములు వరుస అయ్యే కుదుర్లన్నీ ఒక 'ఫ్రాట్రీ' అంటారు అని ఏంగెల్స్ రాశాడు. ఇలా అన్న-తమ్ములు అయ్యే కుదుర్లన్నింటికీ మామలు, బావలు వరుస అయ్యే కుదుర్లు ఒక ఫ్రాట్రీ అని, ఎందుకంటే ఆ కుదుర్లన్నీ అన్న తమ్ముల వరుస అవుతాయి కావున. కాని ఇక్కడ బస్తర్‌లో అన్ని కుదుర్లు అంత సరళంగా లేవు. ఒక ప్రక్క అన్న తమ్ములు వరుస అయ్యే కుదుర్లన్నీ ఒక గ్రూపుగా ఉండి, మరో ప్రక్క మరో గ్రూపు అన్న తమ్ముల వరుసయ్యే కుదుర్లు ఉండి, వీటి మధ్య మామలు, బావలు వరుస అయ్యే సంబంధాలుగా మాత్రమే లేవు.

| | | | |
|---|---|---|---|
| అన్న తమ్ముల బంధం | A గ్రూపు | B గ్రూపు | అన్న తమ్ముల బంధం |
| | 1) మామబావల సంబంధం | 1) | |
| " | 2) | 2) | " |
| " | 3) | 3) | " |
| " | 4) | 4) | " |
| | 5) | 5) | |

పూర్తిగా పై విధంగా మాత్రమే లేదు, ఇక్కడ ఈ క్రింది విధంగా కూడా ఉంది.




ఈ విధంగా ఉండడం వల్ల వరుసలు కొంత గందరగోళం అవుతాయి. ఒక కుదురువాళ్లు ఒకసారి అన్నతమ్ముల బంధం క్రింద లెక్కించబడితే అదే కుదురు మరోసారి మామబావల బంధం క్రిందికి వస్తుంది. ఇది ముందు చెప్పిన వరుసల సిస్టం కంటే పురాతనమైనది.

## వలస

అబూఝ్‌మాడ్ ప్రాంతానికి వేర్వేరు ప్రదేశాల నుండి పెద్దయెత్తున జనం వలస రావడం జరుగుతున్నది. అబూఝ్‌మాడ్ ప్రాంతంలో ఫారెస్టు డిపార్టుమెంట్ వాళ్లు కానీ, రెవెన్యూ డిపార్ట్‌మెంట్ వాళ్లు కానీ రావడం లేదు. పట్టించుకోవడం లేదు. ఎలాగు ఈ డిపార్ట్‌మెంట్స్ అభూజ్‌మడ్‌లో లేవు కూడా. అభూజ్‌మడ్ సరిహద్దులలో ఈ డిపార్టుమెంట్ వాళ్లు వేరే ప్రాంతాల నుండి జనం వలస రావడాన్ని ఆపలేకపోతున్నారు. దీనితో వలస రావడం తీవ్రమైంది. చివరికి ఈ ప్రాంతంలోని పెద్ద అడవులు అంతరించే పరిస్థితి నెలకొన్నది. అభూజ్‌మడ్‌కు వలస ముఖ్యంగా రెండు వైపుల నుండి జరుగుతున్నది. ఒకటి ఉత్తరం వైపు నుండి కాగా రెండవది ఆగ్నేయం నుండి. ఉత్తరం వైపు నుండి వలస వస్తున్నవారు ముఖ్యంగా గైర్ ఆదివాసులు. వీరిలో గాండో, పన్క, రాహుల్, యాదవ్, తట్‌వార్ కులాలకు చెందినవారు. ఇక ఆగ్నేయం నుండి వస్తున్న వారు మురియ గోండ్స్. వీరిని దండామి అని అంటున్నారు. అయితే వారు మాత్రం తాము 'కోయతూర్' అని చెప్పుకుంటారు. ఈ రెండు ప్రవాహాల వల్ల అభూజ్‌మడ్ ప్రాంతంలో ఆర్థిక పరిస్థితులలోనూ, సాంస్కృతిక రంగంలోనూ మార్పులు ప్రారంభమయ్యాయి.

## తర్‌వాడ్

కేరళలో పెద్ద పెద్ద ఉమ్మడి కుటుంబాలు నివసించే ఇండ్లను 'తర్‌వాడ్'లు అంటారు. ఈ తర్‌వాడ్‌లలో 30 నుండి 40 కుటుంబాల వాళ్లు నివసిస్తుంటారట. ఈ ఇళ్లలో పండుగలు పబ్బాలు జరపడానికి 'కొట్టిల్' అనే హాలు ఉంటుందట. ఇంటి ముఖ ద్వారం వద్ద పండుగలు, పబ్బాలకు కాదు గాని బంధువులు స్నేహితులు వస్తే ఉండడానికి ఇంటి ముందర ఒక పాక లేక గుడిసె ఉంటుంది. దీన్ని 'కొట్టం' (కొట్టిల్ లాగే ఉంది కదా) అంటారు. ఇంకా తర్‌వాడ్‌లలో ఒక ఉమ్మడి భోజనశాల కూడా ఉంటుందట. ఇక్కడ రాత్రిపూట పెండ్లికాని వారందరూ పడుకుంటారు. వీరికి అమ్మమ్మలు, బామ్మలు కథలు అనుభవాలు చెప్పుతుంటారు. అబూఝ్‌మాడ్‌లో కూడా గోటుల్ ఎలా పుట్టింది అంటే పెండ్లి అయిన వారందరూ వేరు వేరు చిన్న చిన్న గుడిసెలలో పడుకుంటే, పెండ్లికాని వారందరి కొరకు గోటుల్ నిర్మాణం జరిగిందని కొందరు ఇప్పటికీ చెప్పుతారు. గోటుల్‌లో కూడా ముసలివారు ఇప్పటికీ రాత్రిల్లు పీటోలు (కథలు) చెప్పుతుంటారు. యువకులకు ఈ కథల ద్వారా ఒక పౌరుడు ఎలా జీవించాలి, ఏయే విషయాల్లో ఎలా వ్యవహరించాలి అనే విషయాలు చెప్పకనే చెప్పబడతాయి. చిన్నప్పటి నుండే ఆదివాసీ సంస్కృతికి అనుకూలంగా యువకులను తీర్చిదిద్దడం జరుగుతుంది.

## వరంగల్, మట్టెవాడ

పశ్చిమ బస్తర్ మద్దేడ్ ప్రాంతంలో మినూర్ అనే ఒక ఊరు ఉంది. ఈ ఊరిలో చాలా మంది మట్టి అనే ఇంటి పేరు ఉన్నవారే ఉన్నారు. ఈ ఊరికి 1982లో మొదటిసారి పోయినప్పుడు వాళ్లు మాది వరంగల్, మేము వరంగల్ నుండి ఇక్కడికి వచ్చాము. వరంగల్‌లో మా ఇంటి పేరు మీద మట్టెవాడ అనే వాడ ఉన్నదట, మా పెద్దలు చెపుతుంటారు అని



అన్నారు. నిజంగా చాలా ఆశ్చర్యకరమైన విషయం. నిజంగానే వరంగల్ పట్టణంలో మట్టెవాడ అనే ఒక వాడ ఉంది. గోండిలో వెడ అంటే పొలం. బస్తర్‌లో ఏ ఇంటి పేరు వాళ్లది ఆ భూమి అయితే ఆ ఇంటి పేరు మీద ఆ వెడ (లేడ, వాడ) అని పిలవడం ఉంది. ఉదాహరణకు ముడమే వెడ అంటే మట్టివాడ అంటే అర్థం మట్టి ఇంటిపేరు గల వాళ్ల పొలం అని అర్థం. అంటే మట్టివెడ అనేది కాలక్రమంలో మట్టెవాడగా మారి ఉంటుంది.

పశ్చిమ బస్తర్‌లో దొర్లతెగకు (గోండ్) చెందిన చాలా మంది స్పష్టంగా మేము వరంగల్ నుండి వచ్చామని చెప్పుకుంటారు. అయితే పశ్చిమ బస్తర్‌లోని మురియా వాళ్లు కూడా కొందరు తాము వరంగల్ నుండి వచ్చామని చెప్పుకుంటారు. దీనికి మురియా వాళ్లు ఒక కథ చెప్పుతారు. వారి ప్రకారం గోదావరి అవలత ప్రాంతం జొన్నగడ్డ ప్రాంతం మురియా వాళ్లకి జొన్న కంకి కొట్టేటప్పుడు జొన్న నూగు బాగా ఏడిపించేదట. అలాగే జొన్న గట్క కంటే వరి అన్నం తినడమే ఎంతో ఇష్టంగా ఉండేదట. కాని వరి పంట పండిద్దామంటే మిగతావారు వినలేదట. దానితో మురియా వాళ్లు జొన్నగడ్డ ప్రాంతాన్ని వదిలి బస్తర్‌కు వచ్చారట. ఈ కథ ఎంత నిజమో, అబద్ధమో గాని మురియా వాళ్లు ఇప్పటికీ పచ్చజొన్న జోలికి పోరు. మొక్క జొన్న కూడా కంకులు కాల్చుకు తినడానికే ప్రధానంగా పండిస్తారు. ఎప్పుడైనా పంటలు పండని కరువు పరిస్థితులలోనే, అప్పుడు కూడా మొక్కజొన్న గట్క, బియ్యం కలిపి వండుతారు. కాని వీరి ఆహారం ప్రధానంగా వరి అన్నమే. అయితే చాలాకాలం ముందు కోహల కూడా పండించే వారంటారు. కాని పశ్చిమ బస్తర్‌లో ఇప్పుడు కోహల పంట నామమాత్రమే.

## ఎన్నిక

కుదురు (గణం) పెద్దను ఆదిమ కాలంలో ఎన్నుకునే పద్ధతి ఉండేది. అయితే ఆదివాసీ తెగలు స్వతంత్రంగా అభివృద్ధి చెందడం ఆగిపోయి రాజరికం యొక్క పెద్దరికం మొదలైన తరువాత కుదురు పెద్దలను ఎన్నుకునే పద్ధతి పోయినట్లుంది. మరో విధంగా కూడా జరిగి ఉండొచ్చు. గుంపుకు సంబంధించిన అదనపు మిగులు కొనసాగడం సర్వసాధారణం అయిన తర్వాత కుదురు పెద్దలు తమ అధికారంతో స్వంత లాభం పొందే అవకాశాలను గుర్తించి కుదురు పెద్దరికాన్ని వారసత్వ హక్కుగా చేయించుకున్నట్లుగా ఉంది. అయితే అప్పటి ఆలోచనలు, భావనలు (ప్రజలలో) అలా లేకపోయేసరికి, పూజారుల, మంత్ర తంత్రాలను ఎన్నికలకు ప్రత్యామ్నాయంగా ముందుకు తీసుకువచ్చారు. దీని ప్రకారం సమర్థతలు కలవారిని కుదురు పెద్దలుగా ఎన్నుకోవడం గాక, కుదురు పెద్ద ఎవరు ఉండాలి అని పూజారిని అడుగుతారు. శివం లేసి దేవుడు పూనిన పూజారి (ముందే జరిగిన ఒప్పందం ప్రకారం) ఒక పేరును సూచిస్తాడు. ఈ పేరును నిజంగా దేవుడు సూచించాడా లేదా అనే విషయం తేల్చుకోవడానికి ఒక పరీక్ష చేస్తారు. అదేమంటే నాయకుడుగా సూచించబడ్డ వ్యక్తి పేరు మీద మూడు రోజులు ఆ కుదురు వాళ్లంతా వేటకు వెళతారు. ఈ మూడు రోజులలో ఏదైన జంతువు వేట కావాలి. వేట జరిగితే, పరీక్షలో ఆ వ్యక్తి గెలిచినట్లు లేకపోతే మళ్లీ పూజారికి శివం లేపుతారు. పూజారి మళ్లీ మరోపేరు చెపుతాడు. మళ్లీ వేట చేస్తారు. వేట అయ్యే వరకు ఇదే వరుస.

కనపడుతుంది. ఉదాహరణకు పశ్చిమ బస్తర్‌లో ఒక నెలకు 'కుమ్మడి' నెల అని పేరు. ఈ నెలకు ఈ పేరు రావడానికి కారణం ఈ నెలలోనే కుమ్మడి అనే చెట్టు కాయలు పెద్దవై రాలుతుంటాయి. అంటే కుమ్మడి కాయలు కాయడం మొదలవుతుంటేనే కుమ్మడి నెల రాబోతుందని వ్యవసాయ పనులకు సిద్ధం అవుతుంటారు. కుమ్మడి చెట్లు జూన్ నెలలో కాయలు రాలుస్తుంటాయి. అలాగే కొన్ని పిట్టలు సంవత్సరంలో ఒక ప్రత్యేక సమయంలోనే కూయడం మొదలుపెడతాయి. దాన్ని బట్టి కూడా కాలాన్ని కొలుస్తారు. మొత్తానికి ప్రపంచంలో ఎవరి క్యాలెండర్లు వారికి ఉన్నాయన్నమాట.

## ఆకుల గడియారం

ప్రపంచంలో ఎవరి క్యాలెండర్ వారికి ఉండడమే కాదు. ఎవరి గడియారాలు వారికి ఉన్నాయి. ఇసుక నీటి గడియారాలు గురించి అందరికీ తెలిసిందే. ఆధునిక గడియారాల గురించి కూడా అందరికీ తెలిసిందే. అయితే బస్తర్‌లో బస్తర్ చుట్టూ వున్న ప్రాంతాలలో మరో విధమైన గడియారం కూడా ఉంది. సూర్యుడు ఆకాశంలో ఉన్నంత వరకు ఆదివాసులు దానినే గడియారంగా వాడుకుంటారు. అయితే వర్షాకాలంలో టైం ఎలా తెలుస్తుంది? మరీ ముఖ్యంగా వర్షాకాలంలో అడవిలోకి గొడ్లను తోలుకెళ్లే గొడ్ల కాపరులకు టైం ఎలా తెలుస్తుంది? గొడ్లను తిరిగి ఎప్పుడు ఇంటిదారి పట్టించాలనేది ఎలా అర్థం కావాలి? గొడ్ల కాపరులు, అడవిలోకి ఇతర పనుల మీద వెళ్లినవారు సమయాన్ని తెల్సుకోవడానికి అడవిలోని కొన్ని మొక్కలను తీగలను పరిశీలిస్తారు. అడవిలో కొన్ని రకాల మొక్కలు, తీగలు సూర్యాస్తమయానికి తమ ఆకులను కిందకు వాల్చేస్తాయి. ఈ మొక్కలు, తీగలు ఆకులను వాల్చితే గొడ్ల కాపరులు తమ గొడ్లను ఇంటిదారి పట్టిస్తారు. అడవికి ఇతర పనులకు పోయినవారు కూడా ఇంటిదారి పడతారు. కొన్ని రకాల కప్పలు సాయంత్రం అయ్యేసరికి బెకబెకలు మొదలు పెడతాయి. దీనితో కూడా సమయాన్ని తెలుసుకుంటారు.

## అంతిమ యాత్రలు

బస్తర్‌లోని మెజారిటీ ప్రాంతాలలో చనిపోయిన వారిని బొందపెట్టడమనేదే ఆచారంగా ఉంది. అయితే గైర్ ఆదివాసీలలో బొందపెట్టడం (చనిపోయినవారిని) దాదాపు లేదని చెప్పవచ్చు. అలాగే ఆదివాసీలలో కూడా దక్షిణ-తూర్పు బస్తర్‌లో ఆదివాసులు కూడా చనిపోయిన వారిని కాలబెడతారు. మధ్య బస్తర్‌లో కూడా కొంతవరకు ఆదివాసీలలో చనిపోయినవారిని కాలబెట్టడం ఉంది. ముఖ్యంగా గోండ్‌లలోని 'కోయతూర్' అనే తెగకు చెందిన వారిలోనే చనిపోయిన వారిని కాలబెట్టడం ఉంది. గోండ్‌లలోని మిగతా వారిలో (దొర్ల, గాయల్, మాడియా, మురియా, రాజ్‌గోండ్‌గా చెప్పుకునే వారు) చనిపోయినవారిని చాలా అరుదుగానే కాలబెడతారు. బొందపెట్టడమే ఎక్కువ.

చనిపోయినవారి గుర్తుగా సమాధులు ఏర్పాటు చేయడం బస్తర్‌లోని అన్నిరకాల గోండులలోనూ ఉంది. అయితే ఒక్కోరకం గోండులు ఒక్కో తీరు సమాధులు నిర్మిస్తారు. ఇప్పుడు ఆదివాసీలలో కూడా బయటివారిలా సమాధులు నిర్మించడం ప్రారంభమయ్యింది. అసలు ఆదివాసీల సాంప్రదాయం ప్రకారం ఒక కుదురు వాళ్లకు సమాధుల స్థలం ఒకటే ఉంటుంది. ఆ కుదురుకు చెందినవాళ్లు



వరి కట్టలు అన్నీ పేర్చి వాటిపై ఊరి వాళ్లందరూ పిల్లలు, పెద్దలు అందరూ తిరుగుతున్నారు. మైదాన ప్రాంతాలలో గొడ్లతో ఎలా తొక్కిస్తారో ఇక్కడ మనుషులతో అలా తొక్కిస్తున్నారు. అయితే ఇలా కుప్పను తొక్కడంలో చిన్న చిన్న అమ్మాయిలు కూడా పాల్గొంటారు. కానీ రజస్వల అయితే వాళ్లు కల్లంలో అడుగుపెట్టకూడదు. క్రింద కొన్ని ఏరియాలలో చిన్న వడ్లను (తక్కువకాలంలో పండేవి) కాళ్లతోనే నల్చి వడ్లను తీస్తారు. ఈ పద్ధతిలో మూడు ఫీట్ల ఎత్తున అడ్డంగా ఒక కర్రను కడతారు. నలుగురు, ఐదుగురు ప్రక్క ప్రక్కన నిలబడి ఆ కర్రను పట్టుకొని నిలుచున్న చోటనే ఉండి వరి కట్టలను కాళ్లతో నలుస్తుంటారు. ఇది దొర్లలో ఎక్కువగా కనిపిస్తుంది.

## నిప్పు

అన్ని ఆదివాసీ సమాజాలలో లాగానే బస్తర్‌లోని ఆదివాసులు కూడా నిప్పును కర్రలను రాపాడించడం ద్వారానే పుట్టిస్తారు. అయితే బస్తర్ ఆదివాసులు ప్రధానంగా వెదురు కర్రలను రాపాడిస్తారు. ఒక వెదురును తీసుకొని దానిని సగం వరకు చీలుస్తారు. ఆ చీలిక మధ్య దగ్గరికి రాకుండా మధ్యలో ఒక చిన్న రాయి పెడతారు. తర్వాత మరో వెదురు ముక్కను తీసుకొని ఒక ఏను (ప్రక్కను) సన్నగా చెక్కుతారు. అప్పుడు ఈ వెదురు ముక్కను చీలిక ఉన్న వెదురు ముక్కపై బలంగా అదుముతూ వెనుకకు ముందుకు లాగుతారు (రంపంలాగా). దానితో చీలిక మధ్యలో సన్నని వెదురు పొట్టు కుప్పగా పడుతుంది. ఇంతలో వేడి పుట్టి వెదురు ముక్కల నుండి నిప్పు ఆ వెదురు పొట్టులో పడుతుంది. దానితో వెదురు పొట్టు అంటుకుంటుంది. దాన్ని మెల్లగా తీసుకొని ఎండిన గడ్డి లేక ఆకులలో వేసి పెద్దగా నిప్పును రాజేస్తారు.

బస్తర్‌లో ఇప్పటికీ చాలా ఇండ్లలో నిప్పుకోసం వెదురు ముక్కలు ఉంటాయి. ఇక పొలం వద్ద కేతుల్‌లో, మంచెల దగ్గర తప్పకుండా ఈ వెదురు ముక్కలు ఉంటాయి. అక్కడక్కడ జెక్‌ముక్ రాళ్లతో నిప్పును రాజేసే పద్ధతి కూడా ఉంది. కాని ఇది తక్కువే. ఇక ఇప్పుడు అగ్గిపెట్టెల కాలం వచ్చేసింది. అగ్గిపెట్టెలు అన్ని మూలలకు పాకిపోయినాయి. అగ్గిపెట్టెల వల్ల వెదురు ముక్కల ప్రాబల్యం తగ్గిపోతున్నది.

## వంట పాత్రలు

బస్తర్ మారుమూల అడవిలోకి, కొండలలోకి కూడా మార్కెట్ చొచ్చుకు వచ్చింది. అందువల్ల కంచు పాత్రలు, అల్యూమినియం పాత్రలే కాదు, స్టీలు పాత్రలు కూడా అంతటా దర్శనమిస్తున్నాయి. మార్కెట్ జొరబడక ముందు ఎలా జరిగేది? అప్పుడు కుండలే అవసరం తీర్చాయి. అయితే అప్పుడూ ఇప్పుడూ కూడా కొన్ని ఇతర పద్ధతులు లేక లోహపు పాత్రలలే వంటకు వాడుతున్నారు. కొన్ని ప్రత్యేక సందర్భాలలో అడవిలో ఎపుడైనా పక్షుల గుడ్లు దొరికితే పగులగొట్టి ఒక ఆకుదొప్పలో పోసి నిప్పులలో పెడతారు. ఎండ్రకాయలు, చేపలు దొరికితే, కింద రెండు ఆకులు వేసి అందులో చేపలు వేసి పైన రెండు ఆకులు వేస్తారు. చిన్న పుల్లలతో అంచులు కుట్టి నిప్పులలో వేస్తారు. ఇక అన్నం వండుకోవాల్సి వస్తే (గిన్నెలు లేకుండా) వెదురు గొట్టాలలో వండుకుంటారు. అలాగే తాటి మట్టలను (తాటి ఆకు మొదలు) గిన్నె లాగా వంచి పొయ్యిపైన పెట్టి వంట చేసుకుంటారు.

## వి(ఇ)ప్పచెట్లు

విప్పచెట్టును ఆదివాసులకు కల్పవృక్షం అని చెప్పుకోవచ్చు. దీని పూవులు ఒకప్పుడు వర్షాకాలం ఆహారంగా పనిచేసేవి. ఇప్పటికి వర్షాకాలంలో ఇప్ప పువ్వులను వేయించుకొని ముద్దలుగా కట్టుకొని తింటారు. అయితే ఇలా తినడం గతంలో కంటే చాలా తగ్గింది. వేయించిన ఇప్ప పూవులు, నువ్వులు కలిపి దంచి ముద్దలుగా చేసి తింటే ఎంతో రుచిగా ఉంటాయి. వ్యవసాయం అభివృద్ధి చెందుతూ (ఇక్కడి స్థాయిలో) ఆహారంగా ముఖ్యంగా వరి వాడకం పెరిగిన కొద్దీ ఇప్పపూవులను తినడం కంటే కల్లు వండడానికి ఎక్కువగా ఉపయోగిస్తున్నారు. ఇప్ప పూవులను మురగబెట్టి తర్వాత భట్టీ పెట్టి కల్లు వండుతారు. ప్రస్తుతం ఈ కల్లు లేకుండా ఇక్కడ మెజారిటీ ఆదివాసులలో పెండ్లి కానీ, చావు కానీ, పురుడు గానీ కాదు. అంత ప్రాముఖ్యం కలది అన్న మాట. పూవులు రాలిన తర్వాత ఇప్పకాయలు కాస్తాయి. లేత ఇప్పకాయలను సన్నని ముక్కలుగా కోసి బియ్యంతో కలిపి అన్నం వండుతారు. అయితే ప్రస్తుతం పంటలు సరిగా పండని కరువు కాలంలో మాత్రమే ఇప్ప కాయలను వాడుతారు. ఇప్ప పండ్లు కూడా ఓ మేర తీయగానే ఉంటాయి. తింటారు కూడా. అయితే అంత బాగా మాత్రం కాదు. పండ్ల నుండి ఇప్పగింజలు వస్తాయి. ఈ గింజలను గారపరక, గారబద్ద, ఇప్పబద్ద లేక ఇప్ప పప్పు అంటారు. ఎక్కువగా గారపరక అనే అంటారు. ఈ పప్పు నుండి నూనె తీస్తారు. ఈ పప్పులను వేయించి దంచి ఆవిరి మీద ఉడకబెట్టి తర్వాత రెండు మొద్దుల మధ్య పెట్టి ఒత్తిడి చేసి నూనె తీస్తారు. ఈ నూనెను కూరలు వండుకోవడానికి, తలకు రాసుకోవడానికి ఉపయోగిస్తారు. ప్రమిదలలో ఈ నూనెను పోసి దీపాలు వెలిగించడానికి కూడా ఉపయోగిస్తారు. ఎడ్ల బండ్లకు కందెనగా వాడుతారు. నూరేటప్పుడు మిగిలిన గారపప్పు పిప్పిని వాగులలో, నీటి మడుగులలో (ఎండాకాలం) కలుపుతారు. దీనితో చేపలు చనిపోయి పైకి తేలుతాయి. అంటే చేపలు పట్టడానికి ఉపయోగిస్తారు. ఇప్పచెట్టు కాండానికి కత్తితో గాట్లు పెట్టి ఇప్పపాలు తీస్తారు. ఈ పాలు జిగటగా ఉంటాయి. ఈ పాలను వండి జిగురు తయారు చేస్తారు. ఈ జిగురును చిన్న చిన్న పుల్లలకు రాసి పిట్టలను పట్టడానికి ఉపయోగిస్తారు. ఇప్పచెట్టు ఆకులను డొప్పలకు ఉపయోగిస్తారు.

## మామిడి తాండ్ర

మామిడి పండ్ల రసంతో తాండ్ర చేయడం బస్తర్‌లో కూడా ఉంది. అయితే బస్తర్ ఆదివాసులు కూడా దీన్ని తాండ్ర అనే అంటారు. తినగా ఇంకా మిగిలిపోయిన మామిడి పండ్లను ఒక చెక్కతొట్టెలో వేసి రోకండ్లతో దంచుతారు. తర్వాత ఆ తొట్టెలో నుండి పిక్కలను (టెంకలను) తొక్కలను తీసివేస్తారు. ఆ తర్వాత తొట్టిలోని ఆ రసాన్ని కొత్తగా అల్లిన ఒక తడకపై ఆరపోస్తారు. తడక ఆకారంలో మామిడి పండ్ల రసం అచ్చు తయారవుతుంది. ఇందులో తియ్యని పండ్ల రసంతోనూ, పుల్లని పండ్ల రసంతోనూ తాండ్రను తయారుచేస్తారు. తియ్యని తాండ్ర తినడానికి ఉపయోగిస్తారు. పుల్లని తాండ్రని వర్షాకాలంలో చారుగా వండుకొని అన్నంలో కలుపుకొని తింటారు. మామిడి పండ్లను సన్నని పలుచని ముక్కలుగా కోసి ఎండబెట్టి వరుగులు చేస్తారు. తియ్యనివి తింటారు. పుల్లనివి చారు(కూర)గా వాడుతారు. అయితే ఇప్పుడు పచ్చిమామిడి కాయలకు మార్కెట్ పెరగడంతో పండ్లు కాకుండానే మామిడి కాయలు మార్కెట్‌లోకి పోతున్నాయి.



గెలుచుకోవడమన్నమాట. అంటే ఒక పెండ్లి ముగింపు సందర్భంగా మరికొన్ని పెండ్లిళ్లకు పునాది పడుతుంది అన్నమాట - అందుకే ఈ పోటీలలో యువకులే ఎక్కువగా పాల్గొంటారు.

## కోడి పందాలు

బస్తర్‌లో ఆదివాసులకు కోడిపందాలు కూడా ఒక వినోదకరమైన విషయం. ఇది మద్యపానం లాగా బలంగా నాటుకున్న ఒక అలవాటు. ప్రతి సంవత్సరం దాదాపు అక్టోబర్ నెలలో కోడి పందాలు మొదలవుతాయి. తర్వాత ఏప్రిల్ చివరి వరకు సాగుతాయి. దీనికి కారణం ఈ కాలంలో అంత బిజీ పనులు ఉండవు. కోతలు, కుప్పలు కొట్టడం మొదలగు పనులు ఉన్నా అవి చూసుకుంటూనే కోడి పందాలకు పోతారు. కొందరైతే కోతలు లాంటి పనులు ఆడవాళ్లకి వదలి కోళ్లపందాలకు పరుగెత్తుతుంటారు. కోళ్ల పందాలు మగవాళ్లు మాత్రమే ఆడే ఆట. పరిమిత అవసరాలు ఉండి వ్యవసాయంపై పరిమితంగా ఆధారపడిన రోజులలో ఈ కోళ్ల పందాలపై అధిక సమయం వెచ్చించడం వల్ల ఆదివాసులకు పెద్ద నష్టమేమీ జరగలేదు. కాని అవసరాలు పెరుగుతూ వ్యవసాయంపై ఎక్కువగా కేంద్రీకరించాల్సిన పరిస్థితి ఏర్పడడంతో ఈ కోళ్ల పందాలు అభివృద్ధికి ఆటంకంగా మారుతున్నాయి. ఈ పందాలలో సమయం మాత్రమే కాదు డబ్బు కూడా వృధా ఖర్చు జరుగుతూ ఉంటుంది. కోళ్ల పందాలకు వెళ్లినవారు తప్పనిసరిగా తాగడం ఒక ఆనవాయితీ. ఇంకా చాలామంది అయితే ఇతరుల కోళ్లపై పందాలు కాయడానికే డబ్బు పట్టుకెళ్లి తగలేస్తుంటారు. ఈమధ్య కాయడమే ఎక్కువ అవుతున్నది. ఒక జూదం రూపం తీసుకుంటున్నది. ఇక ఈ ఆటలో కూడా ఆదివాసులకు ఎన్నో మూఢ నమ్మకాలు ఉన్నాయి. కోడి పందానికి వెళ్లే వ్యక్తి ఇంట్లో అన్నం తినకూడదు. వెళ్తూ వెళ్తూ దారిలో వండుకొని తింటాడు. పందానికి వెళ్తున్నట్లు కూడా ఇంట్లో ఎవరికి చెప్పకూడదు. తన పుంజు గెలిస్తే ఓడిపోయిన కోడి కాలేయం, బియ్యం కలిపి తన పుంజుకు తినిపిస్తాడు. మొత్తానికి సమయం అంతా తగలేస్తారు. మనం కొంత కాలంగా ఈ కోడి పందాలకు వ్యతిరేకంగా ప్రచారం చేస్తున్నాము. అయితే కేవలం మౌఖిక ప్రచారం కాక ఇంకా పాటలు, కవితలు కూడా ఈ విషయంలో రావాలి. ఇంకా వీటిపట్ల నష్టాలను చిన్నచిన్న నాటకాలుగా ప్రదర్శిస్తే బాగుంటుంది. ఈ కోడిపందాలు బంద్‌తో తాగుడు కూడా సగం బంద్ అవుతుంది అనే విషయాన్ని గుర్తించగల్గితే ఈ విషయంపై ఇంకా ఎంత కేంద్రీకరించవలసిన అవసరం ఉందో అర్థమవుతుంది.,

## నెలలు

కాలానికి పేర్లు పెట్టుకోవడం ప్రపంచం అంతటా ఉన్నట్లే ఇక్కడ బస్తర్‌లో కూడా కాలాన్ని భాగాలుగా చేసి ఆయా భాగాలుగా తమవైన పేర్లు పెట్టుకున్నారు. ప్రస్తుతం బస్తర్‌లోని నెలల పేర్లు మారిపోతున్నవి. అభివృద్ధి చెందిన జాతులకు సంబంధించిన పేర్లు వినబడుతున్నాయి. అయితే ఇప్పటికీ కొన్ని నెలల పేర్లు పాతవే ఉన్నాయి. ఆ పేర్లను బట్టి ఇక్కడి ఆదివాసులు కాలాన్ని ఏ ప్రాతిపదికపై విభజించారు అనేది అర్థంచేసుకోవచ్చు. అభివృద్ధిచెందిన జాతుల ప్రజలు సూర్య, చంద్రుల గమనాలను బట్టి కాలాన్ని కొలుచుకుంటే ఇక్కడి ఆదివాసులు వాటితో పాటు ప్రకృతిలో జరిగే ఇతర మార్పులను కూడా కాలాన్ని కొలవడానికి ఉపయోగించుకున్నట్లు

కూడా బురద తగలకుండా వుండడానికే ఉపయోగిస్తారు. 6 లేక 7 ఫీట్లు పొడవు వున్న రెండు కర్రలకు, నేలపై నుండి 3 ఫీట్ల ఎత్తులతో ఒక ఫీట్ పొడవు వున్న రెండు చిన్న కర్రలను అడ్డంగా కడతారు. వీటిపై పాదాలు పెట్టి పెద్ద కర్రల చివరలను చేతిలో పట్టుకుని నడుస్తుంటారు. వర్షాకాలం ముగిసిన తరువాత ఒక పండుగ నాడు ఈ కర్రలన్నీ తీసుకెళ్లి ఊరి పొలిమేర (సరిహద్దు) వద్ద పారవేసి వస్తారు. ఇలా ఎందుకు పారవేయడం జరుగుతుందో అర్థంకాదు. బహుశా వర్షాకాలం ముగిసిన తరువాత పిల్లలు పనులు చేయకుండా ఆడుకుంటారని పారవేస్తారు కాబోలు. వీటి మీద వుండి రకరకాల ఆటలు ఆడతారు. డోలు కొడుతుంటే లయబద్ధంగా వీటితోటే నృత్యం కూడా చేస్తారు.

## ముడుల తాడు

అబూర్ఝమాడ్‌లో సాధారణంగా పెండ్లిల్లు మంచి వర్షాకాలంలో జరుగుతాయి. వర్షాకాలంలో అయితే ఫుల్‌గా తాగి బురదలో పడుతూ లేస్తూ ఎంత ఎగిరినా (నృత్యం)దెబ్బలు తగలవు. పెండ్లి ఒక వారం, పది రోజులు వుండగానే పెండ్లి ఇంటివారు చుట్టుప్రక్కల గ్రామాలలోని తమ బంధువుల ఇండ్లకు వెళ్లి ఫలానా రోజు మా దగ్గర పెండ్లి వుంది, రావాలి అని చెప్పుతారు. అయితే కేలండర్‌లో లేక తేదీ ఉన్న గడియారాలో లేవు కదా మరి. ఆ ఫలానా రోజు బంధువులు పెండ్లికి ఎలా తప్పకుండా రావాలి. అందుకే పెండ్లి ఇంటివాళ్లు తమ బంధువుల ఇంటి చూరుకు, ఇంకా పెండ్లి ఎన్ని రోజులు వుందో అన్ని ముడులు వేసిన తాడును వ్రేలాడకట్టి పోతారు. ఇక ఆ ఇంటి ఆయన రోజూ ఒక ముడి విప్పివేస్తూ ఉంటాడు. ఇక ఒకటి, రెండు ముడులు వున్నాయనగా, దూరాన్ని బట్టి పెండ్లికి బయలుదేరుతారు.

## కుస్తీ పోటీ

అబూర్ఝమాడ్‌లో, పెండ్లిళ్ల సందర్భంగా కుస్తీ పోటీలు జరుగుతుంటాయి. ఒక వూరిలో పెండ్లి అంటే ఎన్నో వూరుల నుండి జనం వస్తారు కదా. అప్పుడైతేనే అనుకూలంగా వుంటుంది మరి. పెండ్లితంతు అంతా ముగిసి ఎవరి ఇళ్లకు వారు వెళ్లేముందు ఇక కుస్తీతంతు మొదలవుతుంది. ఒక గ్రామం నుండి ఒక పెద్దమనషి తమ వూరి యువకున్ని ఒకన్ని బరిలోకి తెచ్చి ఆ యువకుని చేతిని పైకి లేపి ఎవరైనా కుస్తీకి రండి అని సవాల్ చేసి పక్కకు వెళ్తాడు. మరో వూరి నుండి మరొక పెద్దమనిషి తమ వూరి యువకున్ని బరిలోకి తెచ్చి అదే విధంగా ఆ యువకుని చేయి లేపి సవాల్ చేస్తాడు. ఇక అప్పుడు ఆ ఇద్దరు యువకులు కుస్తీ పడతారు. (ఈ కుస్తీలో ఒకటే పట్టు వుంది. అంటే అభివృద్ధిచెందిన కుస్తీ కాదనుకోవాలి. నడుమును వెనకకు వంచడం ద్వారా ఎదుటివాన్ని పడవేస్తారు. ఇది ఉపాయాలతో (పట్లు)కాక కండబలంపై మాత్రమే ఆధారపడివుంటుంది). ఇక ఆ పెండ్లికి వచ్చిన యువతులు అందరు అందంగా అలంకరించుకుని (నుదిటి నుండి బొటనవేలు వరకు అనుకోవచ్చు) చుట్టూ కూర్చుని చూస్తుంటారు. ఈ అమ్మాయిల అస్థిత్వం కుస్తీ వీరుల ఉత్సాహాన్ని పెంచుతుంటుంది. ఈ పోటీల్లో నెగ్గినవారికి బహుమతులు అంటూ ప్రత్యేకంగా వుండవు కాని అసలు బహుమతులు ఈ పోటీలో నెగ్గడం ద్వారా అమ్మాయిల మనసును గెలుచుకోవడం. అంటే తమ జీవిత భాగస్వామిని సంపాదించుకోవడం,



వెనకటిలా జనాలు చిన్న కత్తులు, ఉప్పు పట్టుకొని చల్లని మామిడి చెట్ల క్రింద కూర్చుని కబుర్లు చెప్పుకుంటా మామిడి కాయలు తినడం కూడా తగ్గిపోతున్నది. అంతా మార్కెట్ కొరకే, అడవిలో ఆకులు పండ్లు పుల్లలు అంతా మార్కెట్‌కే అన్నట్లు తయారైంది. మార్కెట్ దయ్యం ఆదివాసులను ఆగం చేస్తున్నది.

## నిల్వ

పట్టణాలలో లాగా బస్తర్ అడవిలో ఫ్రిజ్‌లు లేవు కదా. మరి ఆహార పదార్థాలను నిల్వ ఎలా చేస్తారు? ఒక్కటే మార్గం. అన్నిటినీ ఎండబెట్టి వరుగులు చేయడమే. మాంసాన్ని ఎండబెట్టి ఎండలేక పోతే నిప్పులపై ఆరబెట్టి వరుగులు చేస్తారు. వెదురు కొమ్ములు (కహ్కు) సన్నగా తరిగి ఆరబెడతారు. పుట్టకొక్కులను, నిప్పులపై చిన్న తడక వేలాడ గట్టి ఆ తడకపై ఆరబెడతారు. వర్షాకాలం, చలికాలం ఎప్పుడూ నెగడుపై చిన్న తడక (రంధ్రాలు గల) వేలాడుతూనే ఉంటుంది. దానిపై ఏదో ఒకటి తిరుగుతూనే ఉంటుంది.

## 'కొడ్డిఅర్తన' పండుగ

ఈరోజు అబూర్ఝమాడ్ లోని ఒక గ్రామంలో పండుగ చేస్తున్నారు. పండుగ పేరు 'కొడ్డి అర్తన' అన్నారు. అంటే పేన్, ఆనల వద్ద కొత్తగా ఇంటికి చేరిన పంట మరియు చిక్కుడు మినుములు సమర్పిస్తారు. పంట అంటే కోహల సమర్పిస్తారు. ఈ పండుగ తర్వాతనే చిక్కుడు, మినుములు లాంటివి తింటారు. అలాగే అడవిలో దొరికే పావురు గింజలు కూడా ఈ పండగ తర్వాతనే తింటారు. ఇంకా అడవి దుంపలు తవ్వడం, తినడం కూడా ఈ పండగ తర్వాతనే ప్రారంభిస్తారు. ఈ పండుగ రెండు అంచెలుగా జరుగుతున్నట్లుగా ఉంది. ముందు పేన్, ఆనల వద్ద కోల, జాట, కోడి, మినుములు సమర్పించడాన్ని 'కొడ్డి అర్తన' అంటున్నారు. తర్వాత మళ్లీ 'తల్లూర్' వద్ద వీటినే సమర్పిస్తున్నారు. దీన్ని 'కొడ్డి విడ్సన' అంటున్నారు. కొడ్డివిడ్సన తోటి పండగ పూర్తి అవుతున్నది. ఈ పండగ తోటే కొత్త పనులు కూడా మొదలవుతాయట. అంటే పేంద నరకడం కూడా పండగ తర్వాతే మొదలు. గత సంవత్సరపు పంటలు అన్నీ అన్ని రకాల దేవతలకు సమర్పించి ఇక నూతన ఉత్పత్తి కార్యకలాపాలకు దిగే పండగ ఇది. అంటే ఇది గత సంవత్సరపు చివరి పండగ మరియు నూతన సంవత్సరపు మొదటి పండగ.

## ఆకు పండగ

బయటి సమాజంలోలాగే ఆదివాసీ సమాజంలో కూడా ఎన్నో చిత్ర విచిత్ర పండుగలు ఉన్నాయి. విత్తనాలు అలకడానికో, పంటలు కోయడానికో మాత్రమే కాక అడవిలోని ఆకులు వాడడానికి కూడా ఇక్కడ పండగ అవసరమే. అడవిలోని అన్ని రకాల ఆకులకు పండగ చేయరు కానీ జనం ఎక్కువగా వాడుకునే నాలుగు ఐదు రకాల ఆకుల కొరకు పండుగలు చేస్తారు. ఇప్ప ఆకులు, కల్లెంగి ఆకులు లాంటి వాటికి పండుగ అనివార్యం. ఒక సంవత్సరం పండుగ చేస్తే మళ్లీ ఎండాకాలం ఆ ఆకులు రాలిపోయే వరకు వాటిని వాడుకోవచ్చు. తిరిగి చిగురు తొడిగిన ఆకులను మాత్రం వాడడానికి అధికారం లేదు. వాటిని వాడాలంటే మళ్లీ పండగ చేయాల్సిందే. అంటే ప్రతి సంవత్సరం అడవి తల్లికి రాయల్టీ చెల్లించాల్సిందేనన్నమాట.

## ‘చాప్‌స్టిక్స్’

కర్రపుల్లలతో అన్నం తినడం అనేది చైనాలోనే కాదు అబూర్ఝమాడ్‌లో కూడా ఉంది. చైనాలోని అన్నం తినే పుల్లలను ఇంగ్లీషులో కాబోలు ‘చాప్‌స్టిక్స్’ అంటారు. అయితే అబూర్ఝమాడ్ అన్నం (కోలన్నం) తినే పుల్లలు అచ్చం చైనాలో అన్నం తినే పుల్లల్లాంటివే కావు. ఇక్కడ పావురాకుల తొడిమెలను మధ్యకు మలచి, తొడిమె రెండు చివర్లను వేళ్ల మధ్య పట్టుకొని త్రికోణం ఆకారంలో మలచబడ్డ భాగంతో అన్నాన్ని నోటిలోకి ఎగరవేస్తూ తింటారు. ఈ పావురాకు తొడిమెలు దాదాపు జానెడు పొడవు ఉంటాయి. (పావురు ఆకులు అంటే అడ్డాకులు) ఈ పుల్లలతో అన్నం కొద్దికొద్దిగానే వస్తుంది గావున అన్నాన్ని పుల్లలతో చాలా స్పీడుగా నోట్లోకి ఎగరవేస్తూ తింటారు. స్పీడుగా ఎగరవేయడం వల్లే నోట్లోకి నమలగలిగినంత అన్నం చేరుతుంది. ఇంకా ఇలా పుల్లలతో కాకుండా డైరెక్ట్‌గా అన్నం డొప్పలను మూతి దగ్గరకు పెట్టుకొని నోటితోనే తింటారు. డొప్పలలో నుండి అన్నాన్ని నోటితోనే కరచుకొని తీసుకొని తింటారు. ఇలా తింటున్నప్పుడు జంతువులు డైరెక్ట్‌గా తమ ఆహారాన్ని నోటితో కరచుకొని తినడం లాగా కనిపిస్తుంది. అలాగే అన్నంలో కూర కలుపుకొని తినడం తక్కువ. ఒక చేతిలో అన్నం డొప్ప పట్టుకొని డైరెక్ట్‌గా అందులో మూతిని గుచ్చి ఒక బుక్క అన్నం తిని, మరో చేతితో కూరడొప్ప నుండి ఒక బుక్క కూర తాగుతారు. అన్నం (కోహల అన్నం) ఎంత తింటారో కూర కూడా అంత తాగుతారు. అయితే పద్ధతులు నెమ్మదిగా మారుతున్నాయి. ఇప్పటికీ చేతులలో అన్నంలో కూర కలుపుకొని తినడమే ఎక్కువగా జరుగుతున్నది. ప్లేట్లలో అన్నం తినేటప్పుడు ఇలా డైరెక్ట్‌గా నోటితో తినడం సాధ్యం కాదు. ప్లేట్లలో తినేటప్పుడు తప్పనిసరిగా చేతులు ఉపయోగించక తప్పడం లేదు. అయితే ఇక్కడ ప్లేట్లు ఉన్నా జనం ఇప్పటికీ దొప్పలలోనే అన్నం తింటారు. ఎక్కువగా, బహుశా అందరూ ఎప్పుడూ ప్లేట్లతోనే తినడం వచ్చినప్పుడు డైరెక్ట్‌గా అన్నంలో మూతులు గుచ్చి తినడం ఆగిపోవచ్చు. అయితే కూర త్రాగడం మాత్రం ఆగకపోవచ్చు. కూరలు లేక సూపులు త్రాగడం చాలా చోట్ల ఉంది.

## సర్పాహారం

పాములను చైనా దేశీయులే తింటారని చిత్ర విచిత్రంగా చెప్పడం చాలా మందికి తెలిసిన విషయమే. అయితే భారత దేశంలోనే ఎన్నో ఆదివాసీల తెగల ప్రజలు పాములు తింటారని చాలా మందికి తెలియదు. (ఒకప్పుడు భారత దేశంలో అంతటా కూడా పాములు తిని ఉంటారు) బస్తర్‌లో ప్రస్తుతం ఉత్తర భాగంలోని ఆదివాసులు పాములను కూరగా వండుకొని తినడం అతి మామూలు విషయం. అడవిలో ఎక్కడైనా పాము కనిపిస్తే తల మీద నాలుగు దెబ్బలు వేసి (పూర్తిగా చనిపోకుండా) దానిని చేతుల్లో పట్టుకొని (మనం తాజా చేపలు ఇంటికి తీసుకెళ్లినట్లు) ఉత్తర్ బస్తర్ ఆదివాసీ దానిని ఇంటికి తీసుకెళ్తాడు. పాములలో ఎక్కువగా జెరిగొడ్డు పాములను తింటారు. అవే ఎక్కువగా ఉన్నట్లుంది. కొండ చిలువలను కూడా తింటారు. కాని అంత ఎక్కువగా దొరకవు. ఇది తక్కువ అయిపోవడమే అందుకు కారణం. నాగుపాములు కూడా తింటారు (తలను తీసివేసి). అయితే నాగు అనే కుదురువాళ్లు మాత్రం నాగు పాములను తినరు. ఇక మిగతా పాములు, పింజర లాంటివి తిన్నట్లు కనిపించదు. బహుశా వాటిని తినరు కాబోలు.



ఒకరేమో డైరెక్టుగా చేతులతో (వేళ్లతో) వెంట్రుకల (మీసాల) చివరలను పట్టుకొని ఒక్కసారిగా లాగివేస్తారు. రెండవ పద్ధతిలో చేతితో పలుచగా ఉన్న ఒక రాయిని గాని, పెంకును గాని పట్టుకొని మీసం మొదట్లో ఉంచి, రాయిని పెకిలించినట్లుగా మీసాన్ని పెకిలిస్తారు. ఇలా పెకిలించడానికి కత్తిని కూడా ఉపయోగిస్తారు. ఇక మూడవ పద్ధతిలో మీసాలు పెకిలించడానికే కమ్మరి వద్ద తయారు చేయించుకున్న చిమ్మటలు ఉంటాయి. ఈ చిమ్మటలతో మీసం చివరను పట్టుకొని లాగివేస్తారు. లేక పెకలిస్తారు. గోండు ఆదివాసులకు మీసాలు ఒత్తుగా ఉండవు. అక్కడొక్కటి, ఇక్కడొకటిగా ఉంటాయి. అందువల్ల పెద్ద బాధ ఏమీ ఉండదు.

## కర్ర చెప్పులు (బాక్‌డా)

బస్తర్‌లో వర్షాకాలంలో గ్రామాలలో కర్రచెప్పులు వాడుతారు. బాగా బురదగా వుండే గ్రామాలలో ఈ కర్ర చెప్పులు తప్పక వాడుతారు. ఇవి వెనుకట మునులు వేసుకునే పావుకోళ్ల లాగానే వుంటాయి. కాని కేవలం బొటనవేలు, దాని ప్రక్కనున్న మరో వేలుతో పట్టుకోవడానికి ఒక బొడిపె లాంటివి మాత్రం వుండవు. పాదం వెడల్పుతో ఉన్న రెండు చెక్కలు పాదాలను అంటిపెట్టుకుని వుండడానికి దాగాలతో నిర్మాణం వుంటుంది. అయితే చెక్క చెప్పులు ఎత్తుగా వుంటాయి. అప్పుడు మాత్రమే కాల్లకు బురద తగలకుండా వుంటుంది అన్నమాట. ఇవి గ్రామం లోపల మాత్రమే వేసుకుని తిరుగుతారు. అడవికి, పొలం పనులకు వీటిని వేసుకుని వెళ్లరు. ఈ చెప్పులతో నడక మెల్లగా నెమ్మదిగా సాగుతుంది. వెనకట మునులు కూడా ఆశ్రమం చుట్టూ మాత్రమే తిరిగి వుంటారు ఈ చెక్క చెప్పులతో. ఈ చెప్పులతో దూర ప్రయాణాలు సాధ్యం కావు. బస్తర్‌లో వర్షాకాలం తరువాత ఊరిలో కూడా వెనకట దూరప్రయాణాలకు వేరే ఇతర రకాల చెప్పులు వాడేవారు. జంతువు చర్మాన్ని పాదాల వెడల్పుగా కట్ చేసుకుని దారాలు కట్టుకునే వారు - తాటి మట్టలతో, కొన్నిరకాల చెట్ల తొల్కలతో చేసిన చెప్పులను కూడా వివిధ సందర్భాలలో వాడినారు అని చెప్పుతుంటారు. పిల్లలు ఇప్పటికీ వెడ్మ (తిర్మణ్) చెట్టు తోలుతో చెప్పులు చేసి తిరుగుతుంటారు. ఎండాకాలం తునికి ఆకులకు వెళ్లే అమ్మాయిలు కూడా కాళ్లు కాలుతూంటే అవీ ఇవీ అకులతో తాత్కాలిక చెప్పులు చేస్తుంటారు కాని ఇవి కొన్ని గంటలు మాత్రమే పనిచేస్తాయి.-ఇలా అంతటా చేయరు. తాటిమట్టలు, గొడ్డు వార్‌తో చేసిన చెప్పులే కొంత ఎక్కువకాలం ఆగుతాయి- కర్రతో చేసిన చెప్పులతో కొందరు నెమ్మది నెమ్మదిగా గొడ్ల వెంట కూడా వెళతారు.

అయితే ఇప్పుడు అన్నీ మారుతున్నట్లే చెప్పులు కూడా మారుతున్నాయి. చెక్కచెప్పులు కూడా తగ్గుముఖం పడుతున్నాయి. వర్షాకాలంలో సైతం ఇప్పుడు ప్లాస్టిక్ బూట్లు వచ్చేస్తున్నాయి. ఇంకా రకరకాల (మార్కెట్) చెప్పులు ఎప్పుడో వచ్చేశాయి పెద్దపెద్ద గ్రామాలకు.

## నిలువు కర్రలు (డీకో)

వర్షాకాలంలోనే కర్రచెప్పుల లాగానే ఊరిలో నడవడానికి రెండు నిలువు కర్రలను కూడా వాడుతుంటారు. వీటి మీద ఎక్కి జనం నడుస్తుంటే మనకు సర్కస్ లాగ అనిపిస్తుంది. ఇవి

కూడా యువతులు జాకెట్లు తొడగకుండానే తిరిగేవారు. కాని పది సంవత్సరాల తర్వాత ఇప్పుడు ఎంతో మార్పు కనిపిస్తున్నది. చాలా చోట్ల జాకెట్లు తొడుక్కోవడమే కాదు, ఓణీలు వేస్తున్నారు. పాలిస్టర్ చీరలు కట్టుకుంటున్నారు. పెండ్లికాని యువతులే కాదు. పెండ్లి అయిన స్త్రీలు కూడా జాకెట్లు తొడుక్కుంటున్నారు. చీరలు కట్టుకుంటున్నారు. ఇంతకు ముందు చీరలకు బదులు చిన్నచిన్న తువ్వాలు బొడ్డు క్రింద కట్టేవారు. ఇంకా ఇవి మోకాళ్లపైకి మాత్రమే ఉండేవి (మోకాళ్లపైకి, రొండ్ల పైన కట్టేవారు). ఇప్పుడు ఈ పరిస్థితి చాలా చోట్ల మారిపోయింది. ముందు జాకెట్లు తొడగని యువతులు తమ వక్ష స్థలాన్ని ప్రదర్శించుకోవడంలో ఎంతో గర్వంగా ఫీలవుతుండేవారు. ఇది వారికి చాలా మామూలు విషయం. కాని ఇప్పుడు వారికి వారి వక్షస్థలం సిగ్గుకు సంకేతం అయ్యింది.

## తలలో కత్తులు

ఆదివాసులు తమ వెంట కత్తులు ఉంచుకోవడం సామాన్య విషయమే. ఆదివాసీ మగవాళ్లు కత్తులు నడుముకు ఉన్న మొలతాడుకు కట్టుకుంటారు. అయితే ఈ మధ్య మొలతాడుకు పెట్టుకోవడం వెనుకబాటుతనంగా తీసుకుంటున్నారు. దానితో కత్తులు వెంటబెట్టుకోవడం తగ్గుతున్నది. స్త్రీలు కూడా కత్తులు ఉంచుకుంటారు కాని మొలతాడుకు పెట్టుకోరు. స్త్రీలకు కూడా మొలతాడు ఉంటుంది. స్త్రీలు కత్తులను తలలో పెట్టుకుంటారు. ఈ కత్తులు సిగలో పట్టేంత చిన్నవిగానే ఉంటాయి. కత్తి యొక్క పిడి మాత్రం బయటికి కనిపిస్తుంది. ఈ పిడిపై ఎన్నో నగిషీలు చెక్కుతారు. ఈ పిడి కొప్పులో పూవులాగా అందంగా కనిపిస్తుంటుంది. ఇంతకూ ఈ కత్తులతో ఉపయోగం ఏమిటి? స్త్రీలు ఒంటరిగా అడవిలోకి వెళ్లినప్పుడు ఎవరైనా మగవాళ్లు అత్యాచారం చేయడానికి ప్రయత్నిస్తే ఈ కత్తులను ఉపయోగిస్తారు. అలా కత్తులను ఉపయోగించిన సంఘటనలను స్త్రీలు చెప్పుతుంటారు. ఆ కత్తుల కోతలకు గురైన మగవాళ్లు కూడా తమ వాతలు చూపించుకుంటూ గొప్పగా చెప్పుకుంటూ ఉంటారు. అత్యాచారాలను ఎదుర్కోవడం కొరకే స్త్రీలు కత్తులు సిగలో పెట్టుకుంటారు. అంటే స్త్రీలు అత్యాచారాలను ఎదుర్కోవడం సామాన్య విషయంగా ఉండేది అన్నమాట. అయితే ఇప్పుడు అంతగా అత్యాచారాలు జరగకున్నా అప్పుడప్పుడు జరుగుతూనే ఉంటాయి కేరళలో కూడా స్త్రీలు తమ వద్ద కత్తులుంచుకోవడం మామూలే అని ఈ మధ్య ఒక కథలో చదివాను. అది కథ మాత్రమేనా లేక నిజమో తెలియదు. కాని కేరళ స్త్రీలకు ఇక్కడి స్త్రీలకు దగ్గరి పోలికలున్నాయి.

## షేవింగ్

ఆదిమకాలంలో ఆదిమానవుడు తమకు అనవసరం అనుకున్న వెంట్రుకలను ఎలా కత్తిరించుకునేవాడో! మార్గమేమీ తెలియక మూరెల కొలదీ పెంచుకునేవాడో తెలియదు గాని ఇప్పటికీ బస్తర్‌లో ముసలివాళ్లు లేక వెనుకటి వాళ్లు తమ మీసాలను కత్తిరించుకోవడానికి తమదైన ప్రత్యేక పద్ధతులు అవలంబిస్తారు. గడ్డాన్ని కమ్మరుల వద్ద చేయించుకున్న కత్తులతో (మజ్జ) ఎవరికి వారే గీసుకుంటారు. అయితే మీసాలను మాత్రం కత్తులతో గీయడంగాక చేతులతోనే పీకివేస్తారు. అయితే ఇలా చేతులతో పీకడంలో కూడా ఎన్నో విధానాలు ఉన్నాయి.



పాములను చెట్టుకు వేలాడగట్టి ముందు చర్మాన్ని తీస్తారు. తర్వాత రెండు నిలువు భాగాలుగా మాంసాన్ని లాగుతారు. అంటే చెట్టుకు కేవలం పాము వెన్నుపూసల ఎముకల దండ మాత్రమే మిగులుతుంది. ఆ ఎముకలను అక్కడే వదిలి మాంసం తీసుకెళ్తారు.

## మండూకం

పాముల్నే తినగల్గిన వారు కప్పలను తినలేరా ? ఉత్తర బస్తర్‌లో చాలా గ్రామాల్లో కప్పలను కూడా చాలా మామూలుగా తింటారు. బస్తర్ అంతటా కప్ప మాంసం, కొన్ని రోగాలకు మందుగా పనిచేస్తుందనే అభిప్రాయం ఉంది. బస్తర్‌లో అంతటా చిన్న పిల్లలు కప్పల్ని తినడం ఉంది. అయితే బయటి సంస్కృతి దాడి వల్ల కప్పల్నీ, పాముల్నీ తినడం తగ్గుతున్నది. కొన్ని ప్రాంతాలలో అయితే వాటిని తింటూ కూడా తినం అంటారు.

పాశ్చాత్య దేశాల వారు మాత్రమే కప్పల్ని తింటారని అనుకునే వారికి భారతదేశం గురించి తెలియదు అనుకోవాల్సిందే. వారికి సరిహద్దులలో ఉండే అభివృద్ధి చెందిన జాతుల ప్రజలు కూడా ఉసిళ్లు లాంటి పురుగులను సైతం తింటున్నా వీరిని మాత్రం కప్పలు తినేవారు అంటూ ఎగతాళి చేయడం ఆశ్చర్యం అనిపిస్తుంది.

## లంద (రైస్ బీర్)

ఆదివాసీ జీవితాలలో అన్ని ముఖ్యమైన సందర్భాలలో కల్లు అనివార్యం. పుట్టినా చచ్చినా, పెండ్లి అయినా పండుగ అయినా కల్లు లేకుండా నడవదు. బస్తర్ లో కల్లు ముఖ్యంగా ఇప్ప పూవుల నుండే తీస్తారు. అయితే ఇప్ప పూవులే కాకుండా ఇతర ఫలాలతోకూడా కల్లు కాస్తారు. తునికి పండ్లు, ఈతపండ్లు, ఉసిరి కాయలు, మొర్రి పండ్లు (రేక), మేడి పండ్లు చివరికి గోంగూర నుండి కూడా కల్లు తీస్తారు. కాని ఇవి ప్రధానం కాదు. ఇక ఇప్ప పూవుల తరువాత ముఖ్యమైన మద్యం లంద. లందను రైస్ బీర్ అని అనవచ్చు కూడా. ఎందుకంటే లందను చేయడానికి కోల బియ్యం లేక వరి బియ్యం కావాలి. ప్రధానంగా కోల బియ్యం తోటే లంద చేస్తారు, వరి బియ్యంతో తక్కువ.

కోల బియ్యాన్ని మంచిగా (తెల్లగా) కడిగి రాత్రంతా అలాగే ఉంచుతారు. అంటే రాత్రంతా తడితడిగా అలానే ఉంచుతారు. ఉదయం మంచిగా కాళ్ళు చేతులు కడుక్కొని పిండి దంచుతారు. మెత్తటి పిండి అవుతుంది. ఆ పిండిని నీటి ఆవిరిపై మామూలుగా ఉడికిస్తారు. ఒక కుండలో నీళ్ళు పోసి కుండ మూతి వద్ద. చిన్నచిన్న రంధ్రాలుగా వెదురు తడకను డొప్పలుగా అల్లి ఉంచుతారు. ఆ వెదురు డొప్పలో పిండిని వేసి ఆవిరిపై ఉడికిస్తారు. దీనికి ముందే జొన్నలను నానపోసి మొలకలను చేస్తారు. ఆ మొలకలను మంచిగా ఎండపెట్టి పిండిగా దంచుతారు. మళ్ళా ఆ పిండిని మంచిగా ఎండబెడతారు.

ఇప్పుడు ఒక కుండలో ముందు ఈ మొలకల పిండిని కొద్దిగా వేసి దానిపైన ఉడకబెట్టిన కోల బియ్యం పిండి వేస్తారు. మళ్ళీ కొద్దిగా మొలకల పిండి వేస్తారు. మళ్ళీ ఈ పిండిపై ఉడికిన బియ్యం పిండి వేస్తారు. మొత్తంగా ఇలా మూడు సార్లు చేసి నీళ్ళు పోసి అలా వదలి వేస్తారు. జొన్న మొలకల పిండి ఈస్ట్ (పులవబెట్టే) లాగ పనిచేస్తుంది. మూడు రోజలలో లంద తయారవుతుంది. దీన్ని ఎక్కువగా పెండ్లిల్ల సందర్భంలోనే వాడతారు. ఈ లంద మొదట బస్తర్ అంతటా లేకుండె. దంతేవాడ, జగ్దల్‌పూర్ తాలూకాల్లోనే ఉండింది. ఇప్పుడు బస్తర్ అంతటికీ విస్తరిస్తున్నది. ★

# ఆచారాలు - సాంప్రదాయాలు

## ఇల్లరికం

గోండులలో (అన్ని రకాల) ఒక యువకుడికి పెండ్లి పిల్ల కొరకు (చెల్లించడానికి) కన్యాశుల్కం ఉండాలి. కన్యాశుల్కం చెల్లించగలిగిన యువకునికే పెండ్లి జరుగుతుంది. ఒక వేళ కన్యాశుల్కంతో అవసరం లేకుండా పెండ్లి జరగాలంటే (కనీస ఖర్చులతో) మేనత్తకు బిడ్డ అయినా ఉండాలి. మేనత్త బిడ్డకు సంబంధించి కూడా ఒక బిడ్డపైనే మేన అల్లుళ్లకు అధికారం ఉంటుంది (పశ్చిమ బస్తర్). అందువల్ల మేన అల్లుళ్లలో కూడా ఒకరి సమస్య తీరుతుంది. మిగతావారు ఖచ్చితంగా కన్యాశుల్కం చెల్లించాల్సి ఉంటుంది. అలాగే మేనత్త తన మిగతా బిడ్డలను (ఉంటే) ఎవరికైనా ఇచ్చుకునే అధికారం కలిగి ఉంటుంది. మొత్తంగా మేనత్త మొదటి బిడ్డపై మేన అల్లుడికి హక్కు ఉన్నా ఇటువంటి అనుకూలత ఉన్నా మిగతా అందరు యువకులకు మాత్రం కన్యాశుల్కం లేకుండా పెండ్లి చేసుకునే పరిస్థితి లేదు.

ఈ పరిస్థితి నుండే అంటే హక్కుగా లభించే అమ్మాయి లేనప్పుడూ మరియు కన్యాశుల్కం చెల్లించలేని పరిస్థితిలో పెండ్లికి అమ్మాయి దొరకాలంటే కొందరు యువకులకు ఇల్లరికం పోక తప్పదు. గోండులలో ఇల్లరికం అల్లుణ్ణి 'లామ్ ఆండె' అంటారు. లామ్ అంటే ఇల్లరికం. ఆడె అంటే అల్లుడు అని అర్థం.

ఇల్లరికానికి బస్తర్‌లో ఒక్కో ప్రాంతంలో ఒక్కో పద్ధతి ఉంది. ఒక్కో లెక్క ఉన్నవి. అలాగే ఒక ప్రాంతంలోనే రెండు పద్ధతులు రెండుకు మించిన లెక్కలు ఉన్నవి.

ఇల్లరికం అల్లుడు అంటే ఇంటి చాకిరీ, పొలం చాకిరీ అంతా చేయాల్సి ఉంటుంది. మామ పురమాయించిన బయటి పనులు చేస్తూ ఉంటే కొన్ని సంవత్సరాల తర్వాతే ఆ అమ్మాయిని ఇచ్చి పెండ్లి చేస్తారు. అయితే ఎన్ని సంవత్సరాలకు పెండ్లి చేయాలనే విషయాన్ని (లెక్కను) ఇల్లటం పెట్టుకునే సమయంలోనే మాట్లాడుకుంటారు. ఇల్లరికం సమయం సాధారణంగా 6 సంవత్సరాల నుండి రెండు సంవత్సరాల వరకు ఉంటుంది. ఈ అనుకున్న సమయంలో ఇల్లటం ఉన్న ఏ యువకుడైనా మామ ఆదేశించిన పనులు చేయకపోతే వెళ్లగొట్టబడతాడు. ఇక అమ్మాయి సంగతి అంతే. ఈ భయానికే ఇల్లటం అల్లుళ్లు వెట్టిచాకిరీ చేస్తుంటారు. నిర్ణయించుకున్న సమయం పూర్తికాక ముందే మామగారి కూతురు మరే యువకుడినైనా ఎంచుకొని ఆ ఇంటికి వెళ్లిపోతేకూడా ఇల్లరికం అల్లుడి పని అంతే. కాకపోతే పనిచేసిన రోజులకు నామమాత్రం కూలి కట్టిస్తారు. కొందరు మామలైతే ఆ అమ్మాయిని బలవంతంగా లాక్కువచ్చి ఇల్లటం అల్లునికి పెండ్లి చేయవచ్చు.



## బహుభార్యాత్వం

గోండులలో బహుభార్యాత్వం సామాన్య విషయం. అయితే కోయతూర్, దొర్ల, మురియాలలో వేర్వేరుగా ఎక్కువ, తక్కువలున్నాయి. కోయతూర్ దొర్లలో కూడా బహుభార్యాత్వం ఉన్నా మురియా మాడియాలలో ఎక్కువగా ఉన్నది. ఇందులో కూడా సాధారణంగా ఆర్థిక పరిస్థితి మంచిగా ఉన్నవారే ఎక్కువ మంది భార్యలను తేవడం ఉంది. ఎందుకంటే కన్యాశుల్కం చెల్లించాల్సి ఉంటుంది. ఇక ఇద్దరు భార్యలను చేసుకోవడం అనేది ప్రధానంగా ఆర్థిక అవసరాల పునాదిపైనే జరుగుతున్నది. ఇక్కడ స్త్రీలు కూడా నాగలి పట్టి దున్నడంతోపాటు పురుషుడితో సమానంగా అన్ని పనులు చేస్తారు. మొత్తంగా చూస్తే పురుషుల కంటే స్త్రీలే ఎక్కువ పని చేస్తారు అందువల్ల ఎందరు భార్యలుంటే అన్ని నాగండ్లు కట్టవచ్చు. ఇంకా ఎంతో పని జరుగుతుంది. ఇందులో నుండే మగపిల్లలకు చిన్న వయస్సులోనే పెద్ద అమ్మాయిలను పెండ్లి చేయడం వచ్చింది. ఎందుకంటే పెద్ద వయస్సు అమ్మాయిలు అయితే వెంటనే నాగలి పడతారు. చాలినంత పని చేస్తారు. మగపిల్లవాడి పెద్ద పెరిగే సరికి అమ్మాయి ముసలిదానిలా అయిపోతుంది. అప్పుడు మళ్లీ ఒక అమ్మాయిని తెస్తారు. ఇక కొందరు ఆర్థికంగా కలవారు, పెత్తందార్లు ముసలి వయస్సులో కూడా చిన్న వయస్సు అమ్మాయిలను బలవంతంగా పెండ్లి చేసుకోవడం ఉంది.

## పచ్చబొట్లు

దాదాపుగా ప్రపంచమంతటా ఆదిమతెగల ప్రజలు తమ శరీరాలపై పచ్చబొట్లు పొడిపించుకోవడం కనిపిస్తుంది. అభివృద్ధిచెందిన ప్రజలలో (జాతులు) కూడా పచ్చబొట్లు పొడిపించుకోవడం కనబడుతుంది. ఉదాహరణకు తెలుగు ప్రజలలో కూడా ఈ సాంప్రదాయం ఉంది. అయితే ఆదివాసులలాగా ఒళ్లంతా పచ్చబొట్లు అని కాకుండా చేతులపై తమ పేర్లు పొడిపించుకోవడం ముఖ్యంగా కనిపిస్తుంది. ఆదివాసులు కూడా అంతటా ఒకే విధంగా లేరు. పచ్చబొట్ల విషయంలో కొన్ని ప్రాంతాలలో మొఖం అంతా రకరకాల డిజైన్స్‌గా పచ్చబొట్లు పొడుస్తారు. ఎక్కువగా ఆడవాళ్ల మొఖాలపైనే ఈ పచ్చబొట్లు కనిపిస్తాయి. ఈ మొఖాలపై పచ్చబొట్లను అందాన్ని మరింత పెంచేవిగానే తీసుకుంటారు. కానీ బయటివారికి భిన్నంగా కనిసిస్తుంది. అయితే ఇప్పుడు బయటివారి ప్రభావం వల్ల ఆదివాసీ అమ్మాయిలు మొఖాలపై పచ్చబొట్లను తిరస్కరిస్తున్నారు. ఒక్కొక్క ఆదివాసీ తెగకు ఒక్కొక్క తీరు పచ్చబొట్లు ఉంటాయి. ఈ రకరకాల పచ్చబొట్లతో ఆయా తెగలను గుర్తుపట్టవచ్చు. ఉదాహరణకు కుంట ఏరియాలో దొర్ల అమ్మాయిలందరికి నిలువు నామం (బొట్లు) పచ్చబొట్టు ఉంటుంది. కోయతూర్‌కి నుదుట నెలవంక ఉంటుంది.

## జాకెట్లు

బస్తర్‌లో ఇప్పటికీ చాలా ప్రాంతాలలో యువతులు జాకెట్లు తొడగరు. ముందు స్త్రీలు ఎవరూ జాకెట్టు తొడిగే ఆచారం లేకుండె. తర్వాత తర్వాత పెండ్లికాని అమ్మాయిలు తొడగడానికి ఆమోదం లభించి, పెండ్లి అయిన వెంటనే జాకెట్లు తీయించే ఆచారం వచ్చింది. ఈ ఆచారం ఉన్నా పెండ్లికాని అమ్మాయిలు చాలామంది జాకెట్లు తొడుక్కునేవారు కాదు. బీజాపూర్ చుట్టూ

చేస్తుంటారు. "వీళ్ళు పాల కంకుల లాగ పాల తెలుగు వాళ్ళు. రెండు రోజులు అయితే ముదిరి మొత్తంగా తెలుగువాళ్ళు అవుతారు." అని. నిజంగా అలాగే జరుగుతున్నది. అయితే ఇప్పుడు మద్దేడ్ ఏరియాలో కొన్ని దొర్ల గ్రామాలలో తెలుగు ఆధిపత్యంలోకి వస్తున్నా అంతకంటే వేగంగా హిందీ దూసుకు వస్తున్నది.

ఇక మద్దేడ్ ఏరియా తెలుగు ప్రత్యేకత ఏమిటంటే ఇది తెలంగాణా నుండి ఇటు చొచ్చుక వచ్చింది. అయితే అది కొన్ని వందల సంవత్సరాల క్రితం నుండి సాగుతున్న క్రమం. కాని ఇంతలో తెలంగాణాలో భాష మారింది. పాటలు, ఆటలు మారినాయి. కాని మద్దేడ్ ఏరియాలో వందల సంవత్సరాల కిందటి కొన్ని తెలుగు పదాలు వినిపిస్తాయి, ఇప్పుడు తెలంగాణాలో లేనివి. అంతేకాదు అప్పటి జానపదగేయాలు, పాటలు, సామెతలు, పొడుపు కథలు ఇంకా ఇప్పటికి ఇక్కడ జీవించి వున్నాయి, ఇప్పడు తెలంగాణాలో లేనివి. ఇక్కడ పెద్ద ఎత్తున బతుకమ్మ పండుగ జరుగుతున్నది. రాజుల కాలం నాటి బతుకమ్మ పాటలు పాడుతారు. అయినా తెలుగులో ఇప్పటికీ ఎన్నో కోయ పదాలు కూడా వున్నాయి. ఉదా- తాప=వెదురు నిచ్చెన, గూగె=రెక్కల పురుగు ఏదైనా, బుర్క=ఆనపకాయ, కాకో=అమ్మమ్మ, విసవిస=కొంటె, దాద=తాత ఇలా కొన్ని.

మద్దేడ్, పట్నం ఏరియాలో కొన్ని మురియా గ్రామాలు కూడా వున్నాయి. వీల్లు తమ గ్రామాల్లో గోండీయే మాట్లాడుతూ దొర్ల ప్రజలు కలిస్తే తెలుగు మాట్లాడేవారు. ఇప్పుడు వీల్లు కూడా క్రమంగా ఇంటా బయటా తెలుగే మాట్లాడుతున్నారు. మురియా, దొర్ల తేడా కూడా తెలవకుండా కట్టుబొట్టు, మాట మారిపోతున్నది. మద్దేడ్ ఏరియాలో కోమటిపల్లి అనే దొర్ల గ్రామం వుంది. ఈ గ్రామంలోని దొర్ల ప్రజలందరు తెలుగే మాట్లాడతారు. వీళ్ళు చాలా సంవత్సరాల క్రితమే గోండీ భాషను వదిలి వేశారు అనుకునేవాణ్ణి. కాని ఒక వారం రోజుల క్రితం తెలిసిన విషయం ఏమిటంటే కోమటిపల్లిలో కొందరు ముసలి వారు యిప్పటికి గోండీలో మాట్లాడ గలుగుతారని ఈ గ్రామం నుండి వచ్చిన ఇద్దరు మహిళలు ఈ మధ్యనే ఈ విషయం చెప్పారు. ఇక్కడ ఒక విషయం చెప్పడం సందర్భోచితంగా ఉంటుంది. అది ఏమిటంటే సర్వేలో భాగంగా రాయ్‌పూర్ జిల్లాలోని సిహోవా తాలుకాకు వెళ్ళినపుడు అందరూ చత్తీస్‌గఢీ మాట్లాడతారు అనుకున్నారు. కాని తమలో తాము గోండీలో మాట్లాడే సరికి అక్కడి గ్రామాలలోని పాత తరం వాల్లు మమ్మల్ని ఎంతో ఆప్యాయంగా చూసుకున్నారు. అక్కడ యువతరం చత్తీస్‌గఢీకి మారుతున్నప్పటికీ ముసలివారు మాత్రమే యింకా గోండీ మాట్లాడ గలుగుతున్నారు. కాని రాయ్‌పూర్ అంతా చత్తీస్‌గఢీ భాష ఏరియా అనుకోవడం తప్పుడు ప్రచారమే.

మరో విషయం, ఈ మధ్యన నేను ఓ పుస్తకంలో "రాష్ట్రకూటు" అంటే రాష్ట్రం అనే ఒక పరిపాలనా యూనిట్‌కు "ముఖ్యుడు"='కూటు' అని అర్థం అని చదివాను. రాష్ట్రం అంటే ఇప్పటి రాష్ట్రం అంత ప్రాంతం కాదు. చాలా చిన్న యూనిట్. అసలు విషయం ఏమిటంటే కూటు అంటే ముఖ్యుడు లేదా నాయకుడు అని అర్థం. గోండీలో కూడా కూటు అంటే ముఖ్యుడు, నాయకుడు అనే అర్థం వుంది. కూటుమానే అంటారు గోండీలో. అంటే పెద్ద మనిషి అని అర్థం.



ఆ స్థలంలోనే చనిపోయిన వారి సమాధిని నిర్మించాలి. ఇక్కడ సమాధులు ఇటుకలు-సిమెంట్‌తో కట్టేవి కావు. నిలువు రాళ్లను తెచ్చి చనిపోయిన వ్యక్తి గుర్తుగా నిలబెడతారు. మగవాళ్లకు నిలువు రాళ్లను నిలబెడితే, చనిపోయిన ఆడవాళ్లకు గుర్తుగా గుండ్రటి వెడల్పుగా ఉండే (సమతలంగా) బండను పడుకోబెడతారు. ఒకే కుదురు వాళ్లు ఒకే ప్రదేశంలో నివశిస్తున్నప్పుడు ఒకే స్థలంలో ఆ కుదురు వాళ్లందరి (చనిపోయిన) గుర్తు బండలు పెట్టడం సాధ్యం అయ్యింది. అయితే చరిత్ర క్రమంలో ఒక కుదురు వాళ్లు ఒకే ప్రదేశంలో కాక దూరదూర ప్రదేశాలకు బ్రతుకు కొరకు వలసపోవడంతో, చనిపోయినవారి (ఒకే కుదురువారు) గుర్తులుగా బండలు ఒకే ప్రదేశంలో నిలబెట్టడం అసాధ్యం అయ్యింది. అయితే ఇప్పటికీ కొన్ని ప్రాంతాలలో ఒకే కుదురు వాళ్లు దగ్గర దగ్గర ఉన్నవద్ద సాధ్యం అవుతున్నది.

దక్షిణ బస్తర్‌లో 'కోయతూర్' గోండ్‌లు చనిపోయిన వారి గుర్తులుగా ఒకే బండను నిలబెట్టడం కాక పెద్దపెద్ద రాళ్ల కుప్పను పెడతారు. ఎంత పెద్ద రాళ్ల కుప్ప ఉంటే ఆ చనిపోయిన వ్యక్తి అంత ఆర్థికంగా మంచిగా ఉన్నవాడని అనుకోవచ్చు.

ఇప్పుడు బయటి లాగా ఇక్కడ కూడా ఇటుకలు, సిమెంట్‌తో కట్టడం కూడా ప్రారంభమయ్యింది. (పశ్చిమ బస్తర్‌లోనూ, మధ్య ఉత్తర్ బస్తర్‌లోనూ చనిపోయినవారి గుర్తుగా కర్రతో నిర్మించి నిలువెత్తు గుర్తులు కూడా నిలబెడతారు). ఈ కర్ర గుర్తులపై రకరకాల బొమ్మలు చెక్కుతారు. వీటికి ఇప్పుడు రంగులు వేయడం కూడా వచ్చింది. చనిపోయిన వారి ఆకారాలను (అంత ఖచ్చితంగా కాకున్నా) కూడా చెక్కుతారు.

అబూర్ఘ్‌మాడ్‌లో మాడియా వాళ్లు దీర్ఘకాల రోగంతో ఉండి చనిపోయిన వారిని మాత్రమే కాలబెడతామని అంటారు.

కోయతూర్ గోండులు మాత్రం చనిపోయినవారిని దహనమే చేస్తారు. ప్రత్యేక పరిస్థితులలో మాత్రమే ఖననం చేస్తారు. మొత్తంగా బస్తర్‌లో చాలా ప్రాంతాలలో చనిపోయిన వారిని ఆదివాసులు ఖననమే చేస్తారు. అయితే కోయతూర్ గోండులులో వడ్డెలను మాత్రం తప్పకుండా గొయ్యిలో పూడ్చి పెట్టాల్సిందే. వీరిని దహనం చేయడానికి వీలు లేదు.

## నరబలి

చుట్టూ వున్న మిగతా ఆదివాసీ ప్రాంతాల కంటే బస్తర్ నరబలులకు పేరుగాంచినది. మరోమాటకి వస్తే ప్రపంచంలో సైతం పేరు గాంచినది. (ప్రపంచంలోనే ఆఫ్రికా తర్వాత రెండవ స్థానాన్ని ఆక్రమించింది). మిగతా ఆదివాసీ ప్రాంతాలలో కూడా నరబలి ఆచారం ఉన్నా బస్తర్‌లో ఉన్నంత ప్రబలంగా లేదు. ముఖ్యంగా రెండు సందర్భాలలో నరబలి ఇవ్వడం ఎక్కువగా జరుగుతుంటుంది. ఒకటి ఏవైనా రోగాలు అసలు తగ్గకుండా ఉంటే పూజారి చెప్పిన దానిపై ఆధారపడి నరబలి ఇస్తారు. రెండవది పంటలు బాగా పండాలని కూడా నరబలి ఇస్తారు. ఇంకా గ్రామాలకు గ్రామాలు రోగాల పాలైనప్పుడు కూడా గ్రామ పూజారులు నరబలి ఇస్తారు. అలాగే గ్రామానికి సంబంధించి గ్రామ దేవతలను ప్రతిష్ఠంచే సందర్భంగా కూడా నరబలి (కొన్ని

గ్రామాలలో గానీ, ఒక్కోప్పుడు చాలా గ్రామాలలో) ఇచ్చే ఆచారం ఉంది. కొన్ని గ్రామాల గ్రామ దేవతలకు రెండు సంవత్సరాలకో, మూడు సంవత్సరాలకో ఒకసారి నరబలి ఇస్తూనే ఉంటారు. మనం వచ్చిన తరువాత ఈ నరబలులు చాలా తగ్గిపోయినాయి. ఎపుడో ఒకటి జరుగుతూనే ఉన్నది.

ఏదైనా రోగం వస్తే ఆదివాసులు సాధారణంగా పూజారి (వడ్డే, గునియా) దగ్గరకు వెళ్తారు. ఈ గునియాలు సారా తాగి శివమెత్తి నోటికి వచ్చింది వాగుతారు. ఈ గునియాలు తాము చాలా గొప్ప గునియాలమని నిరూపించుకోవడానికి తమ దగ్గరికి వచ్చిన రోగులకు అప్పుడప్పుడు నరబలి అవసరమని చెప్పుతుంటారు. అప్పడు ఈ రోగులకు సంబంధించిన వాళ్లు ఎవరో ఒక పిల్లవాడినో, పిల్లనో దొంగతనంగా ఎత్తుక వస్తారు. లేకపోతే అప్పటికే మనుషులను దొంగతనంగా ఎత్తుకవచ్చే వారని పేరున్న వాళ్లు ఉంటే వారితో బేరం కుదుర్చుకుంటారు. ఇలా బెరం కుదుర్చుకోవడాన్ని 'మనుషులను కొన్నార'ని అంటారు. అంటే ఈ కొనబడ్డ మనుషులు తమకు బలికోసం కావాల్సిన పిల్లనో, పిల్లాడినో తెచ్చి ఇస్తారు. అప్పుడు గునియా మంత్రతంత్రాలతో నరబలి ఇస్తాడు.

అలాగే పెద్దపెద్ద కుంటలు, చాలా పోలాలు ఉన్నవాళ్లు (ఎక్కువగా ఊరి పెద్ద మనుషులే పటేల్, పూజారి, వడ్డే) తమ వరి తగ్గిపోతే పంట కావాలని బలి ఇస్తారు. వీళ్లు స్వయంగా మనుషులు వేటకు పోరు. ఇతరులను కొని తమ 'పని' పూర్తి చేసుకుంటారు.

ఇక అమ్ముడుపోయిన మనుషులు మా గొడ్లు పోయినాయనో, బంధువులను చూడబోతున్నామనో బయలుదేరి అడవిలో ఎక్కడైనా ఒంటరిగా ఎవరైనా మనుషులు దొరికితే వారిపై దాడిచేసి ప్రాణాలతోనైనా లేకపోతే చంపి అయినా తమకు అవసరమైన అవయవాలను తీసుకొని వెళ్తారు.

## కొండలు

ప్రాణులు ఎన్నో రకాలు, పదార్థాలు కూడా ఎన్నో రకాలు. అయితే ఆదివాసుల దృష్టిలో అన్నీ ప్రాణులే. ప్రాణి కానిది ఏదీ లేదు ఈ సృష్టిలో. అది వారి దృష్టి. ఇక్కడ కొండలకు ప్రాణం పోశారు గొండులు. పెద్ద పెద్ద కొండలన్నింటికి పేర్లు ఉంటాయి. ప్రాణంతో బాటు ఈ కొండలలో అక్కాచెల్లెల్లు ఉంటాయి. అన్నా చెల్లెల్లు ఉంటాయి. భార్యాభర్తలు కూడా ఉంటాయి. భార్య కొండ, భర్త కొండ ప్రక్కప్రక్కనే ఉండాల్సిన అవసరం లేదు. ఎవరూ చూడనప్పుడు ఈ కొండలు ఒక దాని దగ్గరకు ఒకటి వెళతాయని వారి నమ్మకం.

## గొడ్ల సహయాత్ర

ప్రపంచవ్యాప్తంగా అభివృద్ధిచెందిన జాతులలోనూ అభివృద్ధిచెందని జాతులలోనూ, మనషి చనిపోయిన తరువాత ఏమి అవుతుంది అనే విషయంలో ఎన్నో మూఢ విశ్వసాలు వున్నాయి. బస్తర్‌లో ఆదివాసులకు కూడా కొన్ని మూఢవిశ్వాసాలు వున్నాయి. బస్తర్ ఆదివాసుల నమ్మకం మనిషి చనిపోయిన తరువాత భూమికింద వున్న మరో లోకానికి పోతాడు. అక్కడ మరో వ్యవసాయం, వేట అన్నీ చేస్తాడు. అక్కడ చనిపోయిన తర్వాత మళ్లీ పైకి వచ్చి తన కొడుకుకు



తెలుగునే మొత్తంగా మాట్లడడం వుంది. అంత మాత్రాన గోండీ భాషలోని తెలుగు పదాలన్నికూడా తెలుగు సరిహద్దు ప్రభావం అనుకొవడం పొరపాటు అవుతుంది. ఆంధ్ర సరిహద్దుకు కొన్ని వందల కిలో మీటర్ల దూరంలోని గోండీలో కూడా తెలుగు పదాలున్నాయి. తెలంగాణాకు సరిహద్దుగా వున్న పశ్చిమ బస్తర్‌లోని గోండీలో కోస్తా జిల్లాలోని పదాలు వున్నాయి మరి. ఇవి ఎలా సాధ్యం. ఉదా- నుయ్యి, తోడటం లాంటివి. అలాగే ఏ సరిహద్దు లేకున్నా తమిళ, కన్నడ పదాలు కూడా విస్తృతంగా గోండీలో వున్నాయి మరి. అందు వలన తెలుగు పదాలు గోండీలో వున్నాయి అనుకోవడం, అనడం కంటేనూ గోండీ పదాలే తెలుగులో వున్నాయి అనుకోవడం సరిగా వుంటుంది. ప్రస్తుత కాలంలో ఆంధ్రలోనూ, మహరాష్ట్రలోనూ, మధ్యప్రదేశ్‌లోనూ, ఒరిస్సాలోనూ ఆయా రాష్ట్రాల భాషలు గోండీని నెమ్మదిగా మింగివేస్తున్నాయి. అయితే గోండీ, తెలుగుల సంబంధం ప్రస్తుత కాలానిది కాదు, ప్రాచీనమైనది. తెలుగు భాష రూపొందడంలో గోండీ భాగస్వామ్యం కూడా వుంది.

**బస్తర్ జిల్లాలో గోండీ భాష :** అబూజ్‌మాడ్‌లో వాడుకలో వున్న కొన్ని పదాలు కుంట ఏరియాలో దర్శనమిస్తాయి. అయితే కుంట ఏరియాలో దొర్ల ప్రజలలోనే అబూజ్‌మాడ్‌లోని పదాలు కనిపిస్తాయి. ఉదాహరణకు "నార్తనాది" అంటే ఈతకొట్టడం అని అర్థం. ఈ పదం కుంట ఏరియాలోని దొర్ల ప్రజలలోనే వాడుకలో వుంది. అలాగే "బర్" అంటే "కూడా"అని అర్థం. ఈ పదం కూడా కుంట ఏరియాలోని దొర్ల ప్రజలలోనే వుంది. అయితే ఈ పదం చాలా తక్కువ వాడుకలో వుంది. నార్తనాది అనే పదం కూడా వాడుక మెల్లిగా తగ్గుతున్నది. కోయతూర్ ప్రజలకు చెందిన ఈత అనే పదం వాడుక పెరుగుతున్నది. అయితే దొర్ల ప్రజలలోనే అబూజ్‌మాడ్‌క చెందిన కొన్ని పదాలువాడుకలో వుండడానికి కారణం ఈ ప్రాంతానికి అబూజ్‌మాడ్ నుంచి పూర్వం జరిగిన వలసే కారణం. కొన్ని పేను కథల వల్ల కూడా ఈ విషయం అర్థం అవుతుంది. కుంట మరియు శబరి ఆవల ఒరిస్సా ఏరియాలో కూడా వున్న దొర్ల ప్రజల్లోని "మడకం" అనే ఇంటి పేరు గల వాళ్ళు వాల్ల పేనును అబూజ్‌మాడ్ నుండే తీసుక వచ్చినట్టుగా ఇప్పటికి చెప్పుతారు. నార్తనాది, బర్ పదాలు బస్తర్‌లోని నేషనల్ పార్క్, భైరమ్‌గడ్ ఏరియాలోనూ వాడుకలో వున్నాయి.

మద్దేడ్ ఏరియాలో దొర్ల ప్రజలు వున్న చాలా గ్రామాలలో తెలుగే మాట్లడతారు. అయితే ఇప్పటికి మద్దేడ్ ఏరియాలోని కొన్ని దొర్ల గ్రామాలలోని ప్రజలు గోండీ భాషనే మాట్లడతారు. అంటే ఇప్పుడు తెలుగు మాట్లాడుతున్న మద్దేడ్, భూపాల్‌పట్నం ఏరియా దొర్ల ప్రజలు పూర్వం గోండీ భాషనే ఉపయోగించే వారని అర్థం అవుతుంది. ఇప్పటికి ఒక పదిహేడు సంవత్సరాల క్రితం గోండీ భాషలోనే మాట్లాడే "పూసుగుడి" దొర్ల ప్రజలు ఇప్పుడు మొత్తం తెలుగే మాట్లాడుతున్నారు. అంతే కాదు, మాకు గోండీ తెలవదు అంటున్నారు. ఇప్పుడు ఇలాగే కొన్ని గ్రామాలు సంధి దశలోవున్నాయి. మద్దేడ్ ఏరియాలో, నెమ్మదిగా గోండీ నుండి తెలుగులోకి మారుతున్నాయి ఈ గ్రామాలు. అందుకే ఈ గ్రామాల ప్రజలను, అంటే తెలుగు భాషకు మారుతున్న గ్రామాల ప్రజలను, ఇప్పటికీ గోండీనే ముఖ్యంగా మాట్లాడే గ్రామాల ప్రజలు ఈ విధంగా హేళన

గోండు పదమే. తిరగలి అంటే తిరిగే రాయి అనే అర్థం. తిరిగే గల్లు = తిరగలి అయ్యింది.

తమిళం మరియు కన్నడంలో వున్న పదాల కంటే ఎక్కువగా తెలుగు పదాలతో సాన్నిహిత్యం కనిపిస్తుంది గోండీ భాషకి. చాలా గోండీ పదాలు తెలుగులో కూడా అదే విధంగా వున్నాయి. కొన్ని గోండీ పదాలు కొద్ది తేడాతో కూడా వున్నాయి. మరికొన్ని పదాలకి సారూప్యత వుండదు కాని, అర్థంలో సారూప్యత వుంటుంది. ఉదా. గోండీలో కాలును తెలుగులో కూడా కాలు అనే అంటారు. అలాగే గోండీలో తలను తెలుగులో తల అనే అంటారు. ఇవి ఎటువంటి తేడా లేకుండా వున్న పదాలు. కొంత తేడాతో వున్నవి చూద్దాం. తెలుగులో చెవును గోండీలో కెవు అంటారు. అలాగే తెలుగులో పళ్ళను గోండీలో పల్కు అంటారు. తెలుగులో కండ్లను గోండీలో కొండ అంటారు. వేలును వెండ్జు అంటారు. ఇవి కొంత తేడాతో వున్న పదాలు. ఇక అర్థంలో మాత్రం కలిసే పదాలను చూద్దాం. తెలుగులో ముక్కును గోండీలో మొసరు అంటారు. ఇక్కడ పదాలను మాత్రమే పరిశీలిస్తే సారూప్యత కనిపించదు. కాని తెలుగులో ముఖ్యంగా తెలంగాణా తెలుగులో వూపిరి తీసుకోవడాన్ని మొస తీసుకోవడం అంటారు. వూపిరిని వేగంగా తీసుకుంటే మొస పోయడం అంటారు. ఇలా చూసినపుడు మొస తీసుకునేది మొసరు (ముక్కు) అన్నమాట. అలాగే తెలుగులో చెంపను గోండీలో బుక్క అంటారు. తెలుగులో నోటి నిండా అన్నం పెట్టుకుని తింటూ వుంటే పెద్ద పెద్ద బుక్కలు పెట్టుకుని తింటున్నాడు అని అంటారు. వుబ్బిన చెంపలను బుగ్గలు అని కూడా అంటారు.

తెలుగులో చాలా తక్కువగా వాడుకలో వున్న కొన్ని పదాలు కూడా గోండీకి దగ్గరగా వుండేవి వున్నాయి. ఉదాహరణకు శరీరాన్ని "మేను" అని కూడా అంటారు. కాని దీని వాడుక తక్కువ. గోండీలో శరీరాన్ని "మేందుల్" అంటారు. చెట్టును తెలుగులో మాను అని కూడా అంటారు. గోండీలో చెట్టును మార అంటారు. తమిళంలో కూడా మార అనే అంటారు. మాను అని తెలుగులో ఇప్పుడు చాలా పరిమితంగానే వాడుతున్నారు.

అర్థంలో సారూప్యత గల పదానికి మరో ఉదా।। తెలుగులో చాలాకాలం ఉండే గలిగే వస్తువును దేనినైనా మన్నిక గలదు అంటారు. యింకా మనగలుగుతుంది అంటారు. ఉండగలిగేదాన్ని నిలవ గలిగేదాన్ని గోండీలో మను అంటే వుండు అని అర్థం. మన్నీ అంటే వుండనియ్యి అని అర్థం. మంత అంటే వున్నది అని, అగ్గె మన్ను అంటే అక్కడ వుండని, మన్నో అంటే వుండదు అని అర్థం. ఇలా తలుగులో మన్నిక, మనగలగడం అనే పదాలు గోండీ పదాలతో అర్థంలో సారూప్యం కలిగి వున్నాయి. తెలుగులో చెమటను గోండీలో 'ఉబ్బం' అంటారు. ఈ రెండు పదాల మధ్య కూడా ప్రత్యక్షంగా సారూప్యత కనిపించదు. కాని తెలుగులో ఉబ్బరించడం, ఉక్క పోయడం అంటారు గాలి ఆడనప్పుడు.

తెలుగులో గోండీ పదాలు వున్నట్లే, గోండీలో తెలుగు పదాలు కూడా చాలానే వున్నాయి. ఆంధ్రప్రదేశ్ సరిహద్దుగా ఉండడం వలన, గోండుల కంటే అభివృద్ది దశలో ఉండడం వల్లనూ, తెలుగు పదాలు గోండీలోనికి చొచ్చుక వచ్చాయని ఒక అభిప్రాయం, ఒక వాదన వుంది. కానీ ఇది కేవలం ఒక అపోహ మాత్రమే. ఆంధ్ర సరిహద్దున గల కొన్ని గ్రామాలలో గోండీ భాష అంతరించి



కొడుకుగానో, లేక మనమడికి కొడుకుగానో పుడతాడు. అయితే మధ్యలో మరో లోకంలో వున్నపుడు తనకు కావలసిన గొడ్లు, విల్లు, బాణాలు, గిన్నెలు లాంటివి సంపాదించుకోలేడు. అందువలన ఒక మనిషి చనిపోయిన తరువాత అతని వస్తువులన్నింటిని ఆ మనిషితోనే బొందపెట్టడమో, లేక సమాధి వద్ద పెట్టడమో చేస్తారు. కొందరు కాలపెడతారు. అప్పుడు అతని వస్తువులన్నీ మరో లోకంలో అతనికి అందుతాయి అన్నమాట. అందుకే చనిపోయినవాడి గొడ్లను అతని కొడుకు వెంటనే కొసి వూరివాళ్లకు తినిపించకుంటే పెద్ద మనుషులు, వడ్డెలు తిడతారు. చనిపోయినవాడు మరో లోకంలో ఎలా దున్నుకుంటాడు అని, అంతేకాదు ఒక వ్యక్తి చనిపోతే మరో లోకంలో భార్య లేకుండా తిప్పలుపడతాడు కావున త్వరలోనే తన భార్యను కూడా తీసుకువెళతాడని నమ్మకం. ఆదివాసుల అమాయకత్వం కొంత అయితే గొడ్లను తినడానికి వడ్డెలు అల్లిన పిట్టకథలు మరికొన్ని ఇవి.

## మంత్రాలు - పెద్దలు

బస్తర్‌లో ఆదివాసీ పెద్దలు, మంత్రాలు వేరు వేరు కాదు. మంత్రాలు తెలువని వాడు లేక అతీతశక్తులు లేని వాడు పెద్దమనిషి కాలేడు. పెద్దమనిషి అయినవాడు మంత్రాలు తెలియకుండా ఉండలేడు. లేక అతీత శక్తులు లేకుండా ఉండలేడు. సాధారణ వ్యక్తుల కంటే ఏవో అదనంగా ఉంటేనే కదా నాయకత్వం నెరపేది అని ఆదివాసుల సాధారణ ఆలోచన. అందుకే పెద్ద మనుషులు కాదలచుకున్న వారు మంత్రగాళ్లుగా మారి ఊరిపై ఆధిపత్యం వహిస్తారు. మంత్రబలం లేకుండానే పెద్ద మనుషులు అయినవారు తమ పెద్దరికాన్ని నిలబెట్టుకోవడం కోసం అతీతశక్తులను (మంత్రాలను) సంపాదిస్తారు. పూజారి, గ్రామపెద్ద, మంత్రగాడు అంతా ఒక్కరుగానే ఉండేది ప్రారంభదశ అన్నమాట. కుదురు (గణం) పెద్దమనిషిగా, కుదురు మూల పురుషున్ని పూజించే వడ్డే (పూజారి)నే వ్యవహరిస్తాడు. కుదురు మూలపురుషుణ్ని లేక మూలపుటమ్మ (పేను) పూజించే వడ్డెకు ఆటోమెటిక్‌గా అతీతశక్తులు ఉంటాయి, వస్తాయి. ఈ పేను వడ్డెలను ఇప్పుడు కుదురు జనం అంతా కూడి ఎన్నుకునే పద్ధతి పోయింది. గునియా (శివసత్తి, దేవుని పూనేవారు) చెప్పినవాడి పేరు మీద వేట చేస్తారు కుదురు జనం అంతా. వేటలో ఏదైనా జంతువు దొరికితే అంతే వాడే వడ్డె (పేను వడ్డె) అవుతాడు. ఇక వాడికి అంతకుముందు మంత్రాలు లేకున్నా వస్తాయి. ప్రజాస్వామికంగా ఎన్నుకునే పద్ధతి, ఆదివాసులపై రాచరికం ఆధిపత్యం ఏర్పడిన తర్వాత పోయింది. అయితే అలా ఎన్నుకునే కాలంలో కూడా పెద్ద మనుషులకు అతీతశక్తులు ఉంటాయనే ప్రజలు నమ్మేవారు. తరువాత తరువాత ఆదివాసులలో పటేల్ పదవులు సర్పంచు పదవులు వచ్చిన తరువాత పెద్ద మనుషులు, అతీతశక్తులు వేరుకావడం మొదలైంది. పటేల్ పదవులు పుట్టిన తరువాత కూడా (ఇవి రాజు పుట్టించిన పదవులు) చాలామంది పటేళ్లు, మంత్రాలు తెలసిన వారుగానే ఉంటారు. కొంతమంది మాత్రం మంత్రాలు లేని పటేళ్లు ఉన్నారు. సర్పంచ్ పదవులు వచ్చిన తరువాత చాలా మంది సర్పంచ్‌లు మంత్రాలు లేని వాళ్లుగానే ఉన్నారు. కొంతమంది సర్పంచులు మంత్రాలు వారు కూడా ఉన్నారు. అయితే ఈ సర్పంచులు (మంత్రాలు లేని) మంత్రాలు తెలిసిన పెద్ద మనుషులు వడ్డెల దగ్గర లొంగి వుంటారు. ఈ మంత్రాలు, అతీతశక్తుల ప్రభావం ప్రజలపై ఎంత ఉందంటే కొన్ని గ్రామాలలో

కొందరు మంత్రగాళ్ల లేక వడ్డెల అవతార మెత్తారు. నాయకులు వడ్డె, మంత్రగాడుగా మారితే గ్రామంలో ఆధిపత్యం ఏర్పడుతుంది. గ్రామంలో వడ్డె కూడా అవుతే గ్రామంపై పూర్తి సర్వాధికారాలు లభిస్తాయి అన్నమాట. అయితే వీళ్లు తమకు తామే మంత్రగాళ్లుగా మారడం లేదు. పాత పెద్ద మనుషులు కొందరిని మెల్లగా మచ్చిక చేసుకొని ఈ బాప్టిజం ఇస్తున్నారు. తరువాత వీళ్లను ముందు పెట్టుకొని పాత ఆచార సాంప్రదాయాల ముసుగులో తమ పబ్బం గడుపుకుంటున్నారు. నాయకులంటేనే అతీతశక్తులు కలిగివుంటారు అని ప్రజల్లో ఉన్న తప్పుడు భావనలను బ్రేక్ చేయకుండా వీళ్లు కూడా అటే కొట్టుకుపోతున్నారు. దీన్ని బద్దలు కొట్టాలి.

ఇది కేవలం బస్తర్‌లోనే కాదు ప్రపంచం అంతటా ఉంది. నాయకులకు అతీత శక్తులుంటాయని తెలంగాణా సాయుధ పోరాట కాలంలో నల్ల నర్సింహులు మరికొందరి గురించి వింత వింత కథలు ప్రచారంలో ఉండేవి. ఇప్పటికీ చెప్పుతారు. ఎక్కడో బావిలో దునికి మరెక్కడో చెరువులో తేలాడని తమకు నాయకత్వం వహిస్తున్న వాడు సమర్థుడైనవాడు అనుకుంటే, జనం అటువంటి వారికి అతీత శక్తులను అంటగట్టడం ప్రపంచం అంతటా ఉంది. అయితే పాత సమాజాలలో జనం ఇలా అతీత శక్తులను అంటగట్టడం వల్లనో లేక ఆ నాయకులే (అతీత శక్తుల వల్లనే నేను ఇలా చేయగలుగుతున్నానని) అతీత శక్తులను అంటగట్టుకునో అధికారం చెలాయించారు. బతికారు. సమాజం నడిచింది. కాని ఆధునిక సమాజాలలో ఈ అతీత శక్తుల భావాన్ని ఓడించకుంటే ప్రజాస్వామిక చైతన్యం పెరగదు. ప్రజాస్వామిక చైతన్యం లేకుండా ఆధునిక సమాజాలు బ్రతకవు.

## వైద్యం

బస్తర్‌లో వైద్యులు ఎన్నో రకాలు ఉన్నారు. వైద్యం కూడా ఎన్నో రకాలు. మరి మంత్రాల దగ్గరి నుండి మొదలుపెత్తే ఆయుర్వేదంతో సహా వాతలు పెట్టడం వరకు వైద్యం నడుస్తుంది ఇక్కడ. కొరకడం కూడా ఒక రకం వైద్యమే. 'కొండలు' పుట్టాయి. కొరికితేనే నొప్పి పోతుంది అని కొరికే వైద్యుల వద్దకు వెళుతుంటారు జనం. ఇటువంటి కొరుకుడు వైద్యుడు ఒకడు ఒక అమ్మాయిని చనిపోయే వరకు కొరికాడు (గొంతును). చనిపోయిన తరువాత పారిపోయాడు. ఈ కొరికే వైద్యం ఏ వైద్యంలోకి వస్తుందో? ఇంకా కొరుకుడు వైద్యులు, రోగుల శరీరాలను ఎక్కడ పడితే అక్కడ కొరికి ఏవేవో పదార్థాలు తీస్తుంటారు. కడుపు నొప్పి లేస్తే, కడుపును కొరికి ఏదైనా తీసి, దీనివల్లే నొప్పి వస్తున్నది, ఇప్పుడు తీశాను. ఇక రాదు వెళ్లు అని చెప్పి పంపిస్తారు వసూలు చేసుకునేవి చేసుకునే. తలనొప్పి లేస్తే తలను కొరకడమే. ఏదో ఒకటి తీస్తాడు. ఇదే కారణమంటాడు. వీళ్లు ముందే నోట్లో ఏదోఒకటి పెట్టుకొని కొరుకుతారు. తరువాత నేలపై ఉమ్మి వేసి, శరీరంలో నుండే తీశాను అని నాటకం ఆడతారు. అంతా చిన్న పిల్లల ఆట లాగా ఉంటుంది. ఇంకా రకరకాల రోగాలకు, రోగాలను బట్టి కూడా వైద్యంలో తేడాల రకాలు ఉంటాయి. కొందరు తమ పిల్లలకు జ్వరం వస్తే ఎర్రచీమలు తీసుకువచ్చి పిల్లలను నిలబెట్టి తలపై పోస్తారు. అవి పిల్లలను కరుస్తూ క్రిందికి దిగుతాయి. పిల్లలు ఏడుస్తుంటారు. చీమలను చంపకుండా దులపకుండా ఉండడానికి పిల్లల చేతులను గట్టిగా పట్టుకుంటారు పెద్దలు. ఇది కూడా ఏ వైద్యంలోకి వస్తుందో మరి. అయితే ఎర్రచీమలు నలిచి వాసన చూస్తే మాత్రం పడిశం (జలుబు) పట్టిన ముక్కులు



# గోండీ భాషను ద్రావిడ భాషలకి మాతృభాష అనవచ్చు !

గోండీ భాష పై పెద్ద పుస్తకమే రాయవచ్చు. కాని అది యిప్పట్లో అయ్యే పనిగాదు. అందుకే కొన్ని అంశాల్ని చిన్న చిన్నగా అయితే రాయవచ్చు అని ఈ ప్రయత్నం.

గోండీ భాషలో దక్షిణ భారత దేశానికి చెందిన అన్నిభాషల పదాలు వున్నాయి. కంభంపాటి సీనియర్ తన ఆంధ్రుల సంస్కృతి చరిత్ర అనే పుస్తకంలో, గోండీ భాషలో కన్నడ పదాలు ఎక్కువగా వున్నాయి అని రాసి నట్లు గుర్తు. కాని గోండీ భాషలో తమిళ పదాలు ఎక్కువగా వున్నాయి. మిగతా ద్రావిడ భాషలకంటే, లిపి వున్న ద్రావిడ భాషల పదాలే కాకుండా లిపి లేని (కుయి) కోందులభాషకు చెందిన పదాలు కూడా గోండీలో వున్నాయి. కుయి భాష కూడాద్రావిడ భాష కుటుంబానిదే. ఒక విధంగా చెప్పాలంటే గోండీ భాషను ద్రావిడ భాషలకి మాతృభాష అనవచ్చు.

అయితే గోండీ భాష మాట్లాడే వివిధ గోండు తెగల ప్రజలు భారతదేశంలో వివిధ రాష్ట్రాల మధ్య, తమ అంగీకార అనంగీకారాలతో ప్రమేయం ఏమి లేకుండానే విభజింపబడినారు. దానితో మహరాష్ట్రలోని గోండీ భాష మరాఠీకరణ మరియు మధ్యప్రదేశ్‌లోని గోండీ హిందీకరణ అలాగే ఆంధ్రప్రదేశ్‌లోని గోండీ తెలుగీకరణ అవుతున్నది. ఒరిస్సాలోనూ అంతే. గోండు ప్రజలు తొందంగా మెల్కోనక పోతే గోండు ప్రజలకు గోండీ భాష మిగలక పోవచ్చు.

తమిళంలో కొన్ని గోండీ పదాలు యిలా వున్నాయి. కుక్కను గోండీలో "నయ్యి"అంటారు. తమిళంలో కూడా అంతే. అలాగే చెట్టును గోండీలో "మార" అంటారు. తమిళంలో కూడా అంతే. అయితే తెలుగులో కొంత తేడాతో, "మాను" అనికూడా అంటారు. లేదు అనడానికి గోండీలో "ఇల్లె" అంటారు. తమిళంలో కూడా అంతే. మంచిది అనడానికి, గోండీలో "నెల్ల" అంటారు. తమిళంలో కూడా అంతే. ఉసిరి చెట్టును గోండీలో "నెల్లిమార" అంటారు. తమిళంలో కూడా అంతే. పొయ్యిల కట్టెలను గోండీలో "వెర్కి" అంటారు. తమిళంలో కొంత తేడాతో "వెరగి" అంటారు.

యిక కన్నడం సంగతి చూద్దాం. కన్నడంలో ఓరు అంటే ఒకటి అని అర్థం. అలాగే గల్లు అంటే రాయి అని అర్థం. ఆ విధంగా ఓరుగల్లు అని పేరు వచ్చిందని చిన్నప్పుడు ఓ స్కూలు పుస్తకంలో చదివాను. ఆంధ్ర సరిహద్దున వున్న దొర్ల ప్రజలు మాట్లాడే గోండీలో కూడా ఒకటిని ఒరు, ఒరట్ అనే అంటారు. గల్లు లేక కల్లు అంటే కూడా గోండీలో రాయి అనే అర్థం. అంటే ఓరుగల్లు అనేది కన్నడం కాదు. అయితే కన్నడంలో కూడా ఇదే అర్థం వుండవచ్చు. ఇప్పటికి వరంగల్ సరిహద్దుల్లోని గోండీ ప్రజలు ఒకటిని ఒరు, ఒరట్ అని అంటారు. ఇంకా తిరగలి కూడా

విగ్రహాలను ప్రతిష్టిస్తుంటారు. హిందూ దేవుళ్లను, వాటిని ఆదివాసులు పూజించడం కొరకు అలవాటు చేయడానికి హిందువులు రకరకాల వేషాలు వేస్తుంటారు. హిందువుల పండుగల సందర్భంగా పెద్దపెద్ద మేళాలను ఏర్పాటుచేస్తారు. ఆదివాసులకు నృత్యపోటీలు పెట్టి బహుమతులు ఇస్తారు. మెల్లగా ఈ జాతరలకు అలవాటు చేస్తారు. ఈ సందర్భంగా హిందూ దేవుళ్లకు ఎలా కొబ్బరికాయలు కొట్టాలి, అగరుబత్తీలు ఎలా అంటించాలి అనేది చూపిస్తుంటారు. (ఖమ్మం జిల్లాలోని వెంకటాపురంలో అయితే ప్రారంభంలో ఒకటి రెండు జాతరల సందర్భంగా కొబ్బరికాయలు ఆదివాసులకు ఫ్రీగా ఇచ్చారట.) ఆదివాసుల సమస్యలు ముఖ్యంగా రోగాలు లాంటివి పేనులను మొక్కితే పోవని హిందూదేవుళ్లను మొక్కితే పోతాయని ప్రచారం చేస్తుంటారు. వీటిని పట్టించుకోని ఆదివాసులను నీచంగా, అంటరానివారుగా చూస్తారు. దీనితో ఆదివాసులు ప్రతిక్రియరూపంగా హిందూ దేవాలయాలు కాలబెట్టటానికి ప్రయత్నిస్తుంటారు. నాకు తెలిసినంతవరకు ఉత్తర బస్తర్‌లో ఒక రోడ్డుపై ఉన్న దేవాలయాన్ని ఆదివాసులు రెండు సార్లు కూలగొట్టడమో కాలబెట్టడమో చేసారు. దక్షిణ బస్తర్‌లో ఆదివాసులను అంటరానివాళ్లుగా చూసే ఒక హిందూ పూజారి (గతంలో ఆదివాసీ పూజారి) నీటి చువ్వ (చెలిమె) అడుగున ఇసుకలో గొడ్డు మాంసం పెట్టారు. అంటే గొడ్డు మాంసంలో నుండి ఊటగా వచ్చే నీటిని ఆ హిందూ పూజారితో తాగించి, వాడు తాను పవిత్రుడను అనుకోవడాన్ని అపహాస్యం చేయడన్నమాట. ఆదివాసులను (తమను అనుసరించని వారిని) అంటరానివారుగా చూడటాన్ని గురించి ప్రస్తావించరు కానీ వారి ప్రతిక్రియలను రాక్షసత్వంగా చిత్రిస్తుంటారు పుస్తకాలలో.

## పేనుగుడి - మందిర్

ఆదివాసీ పేనులన్ని కర్రలతో చేసినవే. వాటి గుడులు కూడా మామూలు గుడిసెలే ఇప్పటివరకు. అయితే పేనుల గుడుల ఆకారం నెమ్మదిగా మారుతున్నది. బయటి నుండి వచ్చిన హిందూ సంస్కృతి పేనుగుడుల నిర్మాణంపై పడుతున్నది. కొన్నిచోట్ల (తోయ్‌నార్ లాంటి) ఇటుకతో ఒక చిన్న గదిలాగా కట్టారు పేనుగుడిని. కాని బండారుపల్లిలో మాత్రం చేప (చాప) కుదురు వాల్లు వాళ్ల పేను గుడిని ఏకంగా మందిర్ లాగానే కట్టారు. మందిర్ పైన ఒక త్రిశూలం కూడ పెట్టారు. ప్రస్తుతం ఇందులో చాప వాళ్ల పేను పాత రూపంలోనే వుంది. (పొడవైన కర్రకు ఒకవైపు కండ్లు వుండి మరోవైపు తోక ఉంటుంది) పేను గుడి ఆకారంలో వచ్చిన మార్పు అక్కడికే ఆగిపోలేదు. తరువాత పేనుకు స్థానభ్రంశం కలిగి దాని జాగాలో ఏ శివుని శిల్పమో అవతరిస్తుంది నెమ్మదిగా. ఆదివాసుల చరిత్ర అంతా ఇలాగే సాగుతున్నది. ఉత్తర బస్తర్‌లో అయితే హిందువులుగా మారిన ఆదివాసులు బయటి నుండి వచ్చిన హిందువులు కలసి స్థానిక ఆదివాసుల పేను గుడులను ఏకంగా కాలబెట్టి నాశనం చేస్తున్నారు. మరోవైపు డైరెక్టుగా హిందూ దేవుళ్ల విగ్రహాలతో మందిరాలను నిర్మిస్తున్నారు. ✶



వెంటనే క్లియర్ అవుతాయి. గాలి పీల్చుకోవడానికి. నాసిల్ డ్రాప్స్‌గా పనిచేస్తాయి. ఇక్కడ జనం జలుబు చేస్తే ఈ చీమలను నలిచి వాసన చూస్తుంటారు. అయితే ఇది కూడా ఉపశమన వైద్యం మాత్రమే. జలుబు అనేది ఏడు రోజులు ఏడిపించే పోతుంది.

## జనసంఖ్య

బస్తర్‌లో దొర్ల జనసంఖ్య కంటే మురియా వాళ్ల జనసంఖ్య చాలా వేగంగా పెరుగుతున్నది. దొర్ల జనసంఖ్య అదే స్థితిలో ఉండడమో లేక ఇంకా తగ్గడమో జరుగుతున్నది. చాలా రోజుల పరిశీలన తర్వాత దొర్లకంటే మురియా స్త్రీల పెండ్లి వయస్సు చాలా తక్కువ అని అర్థం అయింది. అందువల్లే మురియా జనసంఖ్య చాలా వేగంగా పెరుగుతున్నది. దీనికి భిన్నంగా దొర్లలో స్త్రీల పెండ్లి వయస్సు ఎక్కువ. అందువ్ల దొర్లలో తరాలే తేడా వస్తున్నది. జనసంఖ్యలో వస్తున్న తేడా మొత్తం దొర్ల తెగ అస్థిత్వానికే సమస్య అయ్యేలా ఉంది. మురియా వాళ్లు చాలా వేగంగా బస్తర్ అంతా విస్తరిస్తున్నారు. మురియా వాళ్లు అంటే ముఖ్యంగా కోయతూర్ అనే. ఎందుకంటే మురియా పేరు మీదనే వ్యవహరించబడుతున్న కొన్ని తెగలు దొర్లలాగానే ఉన్నాయి. కోయతూర్ తెగలో మాత్రమే జనాభివృద్ధి చాలా ఉంది. వీరి వలస చూస్తే వీరిని బస్తర్ 'ఆర్యులు' అనవచ్చు అనిపిస్తుంది.

## కోయతూర్ వలసలు

ఇవాళ 'తాడుం'అనే ఊరి పటేల్ కలిసాడు. ఈయన దంతేవాడ తాలుకా నుండి వలస వచ్చినవాడు. అయితే అసలు పటేలు చనిపోయిన తరువాత ఈయన పటేల్ అయ్యాడు. ముందు పటేల్ దొర్ల తెగకు చెందినవాడు. ఈ గ్రామంలో మొత్తంలో 150 వరకు ఇండ్లు వున్నాయి. ఇందులో నాలుగు ఇండ్లే దొర్లవి. మిగతావన్నీ దంతేవాడ తాలుకా నుండి వలస వచ్చిన కోయతూర్‌వి. ఈ వూరికి కోయతూర్ వలస రావడం దాదాపు 25-30 సం.రరాల క్రితం ప్రారంభమయి వుండవచ్చు. కొత్త పటేల్ చెప్పిన ప్రకారం, అప్పుడు దొర్లవి రెండే ఇండ్లు ఒక గ్రామంగా వుండేది. అంటే నామమాత్రమైన జనాభా విశాలమైన మైదాన అడవి వుండి. ఇదే దంతేవాడ, సుక్మ ఏరియాల కోయతూర్‌ని ఇటు వలసరావడానికి పురికొల్పాయి. ఒక్క టాడుం యే కాదు, ఈ ఏరియాలో (జేగుర్‌గొండ రేంజ్) ని పాత గ్రామాలన్నింటా 4 లేదా 5 దొరల ఇండ్లు ఇప్పటికీ వున్నాయి. పాత గ్రామాలలో ఇండ్ల సంఖ్య తక్కువగా వుండడమే కాదు. విశాలమైన ప్రాంతంలో గ్రామాల సంఖ్య కూడా చాలా తక్కువగా ఉండేది. మనం వచ్చాకనే చాలా గ్రామాలు పాతపాడులలో (అంటే గతంలో గ్రామాలు వుండిన) కొత్తగా రూపొందాయి. పాత గ్రామాలలో ఇండ్ల సంఖ్య పెరిగింది. అడవి ప్లాన్ లేకుండా కొట్టివేయబడింది.

## ఏముల్ (తాబేలు) = కశ్యప్ (కచువా)

ఇవ్వాళ ఒక విద్యార్థి కలిశాడు (2.6.'97). బచేలీ (బైలదిల్లా)లో చదువుతున్నాడు. నీ పేరేంటి అని అడిగితే పేరు చెప్పాడు. పేరును బట్టి ఇక్కడి ఆదివాసీయేనా కాదా అనేది అర్థం కాలేదు. దానితో ఇంటిపేరు అడిగాను. కశ్యప్ అని చెప్పాడు. అయినా నాకు అంతుబట్టలేదు.

నీవు ఎక్కడి వాడివి అంటే ఇక్కడి వాడినే అన్నాడు. మీ నాన్న గాని, తాతగాని ఎక్కడి నుండి అయినా ఇక్కడికి వచ్చారా అంటే, కాదు ముందునుండే ఇక్కడి వాళ్లం అన్నాడు. అప్పుడు నాకు కొద్దిగా ధైర్యం వచ్చింది. అయితే కశ్యప్ అనే ఇంటిపేరు వాళ్లు ఇక్కడ ముందునుండి లేరు అని గట్టిగా అన్నాను. అంతే నీళ్లు నములుతూ ఆ ..అంటే మేము ఏముల్ (తాబేలు) వాళ్లం. ఏముల్‌ను (తాబేలు) హిందీలో కశ్యప్ (కచువా) అంటారు కదా. అందుకని అలా చెప్పాను అన్నాడు. అప్పుడు నేను నోరు వెళ్లబెట్టాను. గతంలో ఉత్తర బస్తర్‌లో కశ్యప్ ఇంటిపేరు గల గోండులు ఎక్కడి నుండి వచ్చారా అని ఎంత వెదికినా అంతు దొరకలేదు. ఇప్పుడు అర్థం అయ్యింది. ఇప్పటి వరకు ఊర్ల పేర్లే హిందీకరణ అవుతున్నాయి అనుకున్నాను. కాకపోతే మనుషుల పేర్ల చివర 'రాం'లు తగిలిస్తున్నారు అనుకున్నాను. కాని ఇంటిపేర్లు కూడా హిందీకరణ అవుతున్నాయి అన్నమాట. 'తూలి ముసల్ది' అనే పేరు తూలి 'డోక్రి' అయినట్లు. డోక్రి అంటే ముసల్ది అని అర్థం.

బస్తర్‌లోని ముఖ్యంగా దక్షణ బస్తర్‌లోని మెజారిటీ పేనులు (జగదల్‌పూర్ వరకు కూడా) వరంగల్‌లోని "పిట్టపొర్రుల్ దేశం" లేక "కాకూర్", 'పట్నం' నుండి వచ్చాయని చెప్పుతుంటారు పేను వడ్డెలు (పూజారులు). ఇలా అటువైపు నుండే ఎందుకు కట్ట కట్టుకొని వచ్చాయో మాత్రం తెలవదు. రాజరికం అణచివేత నుండి తప్పుకోవడానికి ఇటు వచ్చారా? రాజరికానికి (కాకతీయుల) ముందే మరేదైనా కారణంతో ఇటు వచ్చారా తెలియదు. అయితే ఆ రోజుల్లో ఆదివాసీ ప్రజలు గుంపులు గుంపులుగా జీవనం కొరకు అటుఇటు వలసపోవడం (సంచార జీవనం) సామాన్య విషయం కూడా.

* బస్తర్ జిల్లా భూపాలపట్నం దగ్గర ఉన్న "దంపాయ"అనే గ్రామంలో "పాంబోయి" అనే ఇంటిపేరు వాళ్లు ఉన్నారు. వీరు కాకతీయుల పల్లకీలు మోసేవారట. ముస్లింల (ఔరంగ్‌జేబు) దాడిలో ఓడిపోయి కాకతీయులు వరంగల్ నుండి బస్తర్‌కు పారిపోయి వచ్చినప్పుడు ఈ బోయిలు కూడా బస్తర్‌కు వచ్చి స్థిరపడ్డారు. అయితే ఇప్పుడు వీరు మేమే రాజులం అంటారు. అయితే పాంబోయి ఇంటిపేరు గల (దంపాయిలోని) మాంజీయే "ఇప్పుడు మమ్మల్ని రాజులు అంటున్నారు కాని మేము బోయిలం తప్ప రాజులం కాము" అన్నాడు. ఈ మాంజీయే ఒక కథ చెప్పాడు. ఔరంగజేబ్ సేనాధిపతులు కాకతీయులను ఓడించిన తర్వాత, కాకతీయుల వద్ద ఉన్నదని విన్న తర్వాత "పరుసవేధి" గురించి వెదకడం మొదలుపెట్టారట. ఈ విషయం తెలిసి కాకతీయ రాజు కుటుంబీకులు ఆ పరుసవేధిని తీసుకొని కొంతమంది మార్బలంతో పారిపోవడం మొదలుపెట్టారు. ఇది గమనించి ఔరంగ్‌జేబ్ సైనికులు వెంటబడ్డారు. అలా పారిపోతూ పారిపోతూ గోదావరి-ఇంద్రావతి సంగమం వద్దకు చేరుకున్నారు. ఈ పరుసవేధి మన వద్ద ఉన్నంతసేపు ముస్లిం సైన్యాలు మనల్ని వదలవు. అందువల్ల దాన్ని వదలించుకుంటే మంచిదని కాకతీయులకు వారి వెంటవస్తున్నవారు సలహా ఇచ్చారట. దానితో కాకతీయులు ఆ పరుసవేధినిని సంగమంలో పారవేసి బస్తర్ వైపు దాటారు. అప్పుడు సంగమంలోని రాళ్లు అన్నీ బంగారం రంగుగా మారిపోయాయి. వెనుక తరుముతూ వచ్చిన ముస్లిం సేనలు సంగమంలో రాళ్లన్నీ బంగారం రంగు మారిపోయి ఉండడాన్ని చూసి విషయాన్ని అర్థం చేసుకొని వెనుదిరిగి వెళ్లిపోయాయట. ఈ



కథకు కాపూర్‌గోండ్ కథకు దగ్గరి పోలికలున్నాయి. మాంజీ చెప్పిన కథలో పరుసవేధి కథను నమ్మలేము కాని చారిత్రక విషయాన్ని అంటే ఔరంగజేబ్, కాకతీయుల యుద్ధం గురించి స్పష్టంగా చెప్పాడు. బంగారం కొరకు వీరి వెంటపడి ఉంటారు. దాన్ని కథలల్లారు.

## హిందీకరణ (హిందూకరణ)

క్రీస్తు పూర్వం నుండి భారతదేశంలో ఆదివాసులను హిందువులుగా మార్చే కుట్ర క్రమంగా సాగుతూనే ఉంది. అయితే ఆదివాసులను హిందువులుగా మార్చడమేకాదు చివరికి ఆదివాసుల గ్రామాల పేర్లను కూడా మార్చివేస్తున్నారు. మనుషులను హిందువులుగానూ, గ్రామాల పేర్లను హిందీ పేర్లుగాను మారుస్తున్నారు. ఎరమ్‌వార్ ఒక ఊరి పేరు. ఏర్మి అంటే బర్రె. నార్ అంటే ఊరు. ఆ ఊరి పేరును బైంస్‌గావ్ చేశారు. బైంస్ అంటే బర్రె. గావ్ అంటే ఊరు. మర్కనార్ అనేది మరొక ఊరి పేరు. మర్క అంటే మామిడి. నార్ అంటే గావ్. దీన్ని ఆమ్‌గావ్ గా మార్చారు. కొండనార్‌ను కొండగావ్ చేశారు. విజ్జపురం ను బీజాపూర్ గా మార్చారు. మోదుగుపల్లిని మోదుగ్‌పాల్‌గా మార్చారు.ఇంకా మనుషుల పేర్లు కూడా మారిపోతున్నాయి. స్కూల్స్‌లో పిల్లల పేర్లకు చివర 'రాం' అని తగిలిస్తున్నారు.య ఉదాహరణకు ధూలారాం, బుధ్‌రాం, యేలారాం, రాంలు తగిలించడం ఒకటైతే అసలు మొత్తం పేర్లనే మార్చివేస్తున్నారు. మాస అనే పేరును మహేంద్రగా, మార అనే పేరును మనోజ్‌గాను మార్చుతున్నారు.

ఊరి పేరు చివర 'పల్లి' అని ఉన్న ఊరి పేర్లన్నింటిని చివరన ఇప్పుడు 'పాల్' అని తగిలించారు.

## రాక్షసులు

చిన్నప్పుడు స్కూలు పుస్తకాలలోనూ, ఇతర పుస్తకాలలోనూ రుషులు తపస్సు చేసుకుంటూ ఉంటే రాక్షసులు అడ్డంకులు కల్పించేవారు అని చదివాను. కాని ఎందుకో అర్థంకాక పోయేది. ఎవరూ చెప్పేవారు కూడా కాదు. రాక్షసులు క్రూరులు కావున మంచివాళ్లపై దాడులు చేస్తారు అనే వరకే జవాబు ఉండేది. రామాయణంలో కూడా వాడెవడో రుషి యజ్ఞం చేయనీకుండా రాక్షసులు అడ్డుపడుతుంటే రాముడు వెళ్లి ఆ రాక్షసులను చంపివేస్తాడు. ఆ రాక్షసులు యజ్ఞంలో ఏవేవో వేస్తుంటారు. అయితే ఇక్కడ బస్తర్‌లో ఇప్పటికీ ఆ పోరాటం కనిపిస్తున్నది. వాస్తవానికి ఆ కోట్లాట అంతా హిందువులు ఆదివాసులను కులాల కింద విభజించే క్రమంలో ఉత్పన్నం అవుతున్నది. ఆదివాసులు తమను కులాలుగా విభజించడాన్ని అడ్డుకోవడానికి ప్రయత్నించడాన్నే రాక్షసుల దుష్టచర్యలుగా చిత్రీకరించబడ్డాయి. వాస్తవానికి హిందువులే ఆదివాసుల ఆచార సాంప్రదాయాలపై దాడులు చేస్తూ వారి పూజాస్థలాలను, వారి దేవుళ్లను ధ్వంసం చేశారు. ఆదివాసులలో కుల విభజన జరగాలంటే వారి పాత నమ్మకాలన్నింటినీ (దేవుళ్లు, దయ్యాలు) ధ్వంసం చేయడం హిందువులకు అవసరం అయ్యింది. దీనికి ప్రతిక్రియగానే ఆదివాసులు హిందూ దేవుళ్లపై, యజ్ఞాలపై దాడులు చేశారు. ఇక్కడ బస్తర్‌లో కూడా హిందువులు, గోండు ఆదివాసీల పేనులను (మూల పురుషులకు ప్రతిరూపాలు) కాలబెట్టడం, ఎత్తుకెళ్లి పారవేయడం చేస్తూ ఉంటారు. వాటి స్థానంలో హిందువుల దేవాలయాలు నిర్మించడం, హిందూ దేవుళ్ల

అయితే ఈ పదం వాడకం అన్ని ప్రాంతాలలో ఉన్నట్లు లేదు. బస్తర్‌లో బాసగూడెం, కుంట, దంతెవాడ ఏరియాలో ఈ పదం వాడకంలో వుంది.

ఆదివాసులు ఆయా సందర్భాలలో అందరి లాగే వివిధ పండుగలు చేస్తారు. కొత్త పంటలను తినే ముందు ఆ పంటలను వివిధదేవతలకు సమర్పిస్తుంటారు. ఆ దేవతలను ప్రకృతి స్వంతదారులుగా భావిస్తారు. ఆ దేవతల భూమిని నీరును వాడుకుని పంటలు పండించుకున్నందుకు ఆ దేవతలకు ముందు కొత్త పంటలను సమర్పించవలసి వస్తుంది. అయితే ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే ఇలా చెల్లించే చెల్లింపులను అబూజ్‌మాడ్‌లో 'రాణికి రకం' చెల్లించడం అంటారు. రాణి అంటే గ్రామదేవత [తల్లి,యాయో]అన్నమాట. రకం అంటే పన్ను అని అర్థం. తెలంగాణాలో పన్నును రకం అనే అంటారు. ఒక్క అబూజ్‌మాడ్‌లోనే కాకుండా ఇంకా కొన్ని ప్రాంతాలలో కూడా గోండీలో రకం అనే అంటారు. అలాగే అబూజ్‌మాడ్‌లో అక్కను అక్క అనే పిలుస్తారు. మళ్ళీఅబూజ్‌మాడ్ క్రింద వున్న గోండుల గ్రామాలలో అక్కను 'అయ్యా ' అని పిలుస్తారు. అబూజ్‌మాడ్‌లో ఇటువంటివే కొన్ని పూర్తి తెలుగు పదాలు కనిపిస్తాయి. అబూజ్‌మాడ్ ప్రజలు గోదావరి ఆవలి నుండి అబూజ్‌మాడ్‌కు వచ్చినట్లు చెప్పుతుంటారు.

గోండీభాషలో అంతర్గతంగా జరుగుతున్న మార్పులు.

అభివృద్ధి చెందిన జాతుల భాషలు మాత్రమే గోండీ భాషను ప్రభావితం చేయడం లేదు. ఒక ప్రాంతంలోని గోండీ భాష మరో ప్రాంతంలోని గోండీ భాషను కూడా ప్రభావితం చేస్తున్నది. అయితే ఒక ప్రాంతం లోని గోండీ భాష మరో ప్రాంతంలోని గోండీ భాషను ప్రభావితం చేయగలగడానికి ఏదో ఒకే కారణం పనిచేయడం లేదు. ఒక్కో చోట ఒక్కో కారణం చేత అక్కడి భాష ప్రభావితం చేయబడుతుంది.

దక్షిణ బస్తర్ లోని కుంట, బాసగూడెం ప్రాంతంలోకి సుక్మ, గాదేరాజ్ [దంతేవాడ తాలుకా] ప్రాంతం నుండి కోయతూర్ పెద్ద ఎత్తున వలస రావడంతో అక్కడి గోండీ ప్రభావితం అయ్యింది. అంటే వలస వచ్చిన వారు మెజారిటీగా వున్న గ్రామాలలో వలస వచ్చిన వారి భాషనే [గోండీనే] పాతవారు మాట్లాడుతున్నారు. పాటలలో కూడా మార్పు వచ్చింది. దక్షిణ బస్తర్‌లో అంటే కుంట తాలుకా, బీజపూర్, భూపాలపట్నం తాలుకాలలో 'రేల రేల' అనే పల్లవి కల పాటలదే ఆధిపత్యం వుండేది. వలస వలన ఇప్పుడు కుంట, బాసగూడెం ప్రాంతంలో 'నానోలి వెయ్యా' పల్లవిగా గల పాటలు ఆధిపత్యంలోకి వచ్చాయి. ఈ మార్పులు వలస వచ్చిన వారు మెజారిటీగా కావడం వల్ల జరిగాయి.

ఇక ఉత్తర బస్తర్‌కు వస్తె అబూజ్‌మాడ్ చుట్టూ వుండే గ్రామాలలోనూ, అబూజ్‌మాడ్ కొండల పైన గల కొన్ని గ్రామాలలోనూ 10 సం.ల క్రింద లేని పదాలు [గోండీ]వాడుకలోకి వచ్చాయి. ముందు అబూజ్‌మాడ్ చుట్టూ వున్న గ్రామాలలో ఈ పదాలు ప్రవేశించాయి. ఇప్పుడు మెల్లగా కొండలు ఎక్కుతు న్నాయి. ఉదా... వాయ్‌లేర్, అన్‌లేర్ లాంటి పదాలు. ఈ పదాలు, ఇంకా కొన్ని పదాలు కేశ్‌కల్ వైపు నుండి అంటే ఉత్తరం వైపు నుండి దక్షిణం దిక్కు

వస్తున్నాయి. ఇలా రావడానికి కారణం అటువైపు నుండి ఇటు వైపు పెద్ద ఎత్తున వలస రావడం కాదు. అటువైపు [ఉత్తరం] వారు నాగరీకులనీ, అభివృద్ధి చెందిన వారనీ వ్యాప్తిలో వున్న అభిప్రాయం వల్ల ఇలా జరుగుతున్నది.

దక్షిణ బస్తర్‌లోని గంగలూర్, బైరమ్‌గఢ్, బాసగూడెం ఏరియాలలో పశ్చిమ బస్తర్‌లోని నేషనల్ పార్క్ ఏరియాలోని ప్రజలు ఇంగో, పిర్రు అనే పదాలను వాడుతుండేవారు. గంగలూరు ఏరియాలో అయితే ఒక నాలుగైదు సంవత్సరాల క్రిందటి వరకు ఇంగో అనే పదం విస్తృతంగా వాడుకలో వుండింది. ఇంగో అంటే 'అవును, అలాగే' అని అర్థం. అయితే దంతేవాడ ఏరియా నుండి పెద్ద ఎత్తున గంగలూరు ఏరియాలోకి వలస సాగడం వల్ల ఇప్పుడు 'ఇంగో' అనే పదం క్రమంగా నశించి పోయే దశకు వచ్చింది.

ఇంకా ఇలాంటి కారణాల వల్ల ఒక ప్రాంతం లోని గోండీ భాష మరో ప్రాంతం లోని గోండీ భాషను ప్రభావితం చేస్తున్నది. బయటి నుండి మరే ప్రభావం లేకుండా వుండి వుంటే ఈ క్రమంలోనే గోండీ భాష అభివృద్ధి చెంది అన్ని ప్రాంతాలలోని వారికి స్పష్టంగా అర్థం అయ్యే ఒకే గోండీ భాష అభివృద్ధి అయ్యేది. అయితే ఇలాంటి అంతర్గత మార్పులు ఇప్పటికి జరుగుతున్నా వీటికంటే చాలా వేగంగా ఇతర జాతుల, అభివృద్ధి చెందిన భాషల దాడులు జరుగు తున్నాయి. దీనితో గోండీ అస్తిత్వ సమస్య ఉత్పన్నం అయ్యింది. ✶

పుస్తక సమీక్ష

# మనుగడ కోసం ...

హెమన్ డార్ఫ్ ''మనుగడ కోసం'' అనే పుస్తకం ఆంధ్రప్రదేశ్‌లోని ఆదివాసుల గురించి రాశాడు. ఇంతకు ముందు కూడా హెమన్ డార్ఫ్ ఆంధ్రప్రదేశ్ ఆదివాసులపై పుస్తకాలు రాశాడు. బహుశా 'మనుగడ కోసం' అనే పుస్తకం ఆంధ్రప్రదేశ్ ఆదివాసుల గురించి రాసిన చివరి పుస్తకం కాబోలు.

ఈ పుస్తకం విషయానికి వస్తే మొత్తంగా చూసినప్పుడు సరిగ్గా వుంది. ఆదివాసీల జీవితాలను అన్ని కోణాల నుండి పరిశీలించడం జరిగింది. కొన్ని పరిమితులు వున్నప్పటికీ ఆదివాసీ జీవితాల ఆది గురించి మరియు దాని భవిష్యత్ గురించి స్పష్టత లేకున్నా మధ్యలో ఆదివాసీ జీవితాలలో జరిగిన మార్పుల క్రమాన్ని, విధానాలను ఎంతో మంచిగా వివరించాడు.

ఈ పుస్తకంలో ఆదివాసీలు తమ భూములు కోల్పోయిన విధానాన్ని చక్కగా పేర్కొన్నారు. ఆదివాసులు తమ భూములు కోల్పోయిన విధానం, ఆంధ్రప్రదేశ్ అన్ని మూలల్లో వున్న ఆదివాసీ ప్రాంతాలలో ఒకే విధంగా ఉంది. (భారత దేశంలోని అన్ని ఆదివాసీ ప్రాంతాలలో కూడా ఇదే విధంగా ఆదివాసులు భూములు కోల్పోయారు.)

ఆదివాసీ ప్రాంతాలకి వలస వచ్చిన ఆదివాసేతరులు ఆదివాసీ సమాజపు ఉత్పత్తి విధానంను

వచ్చారు. కొంతసేపు నృత్యం జరిగిన తర్వాత అందరిని కూచోపెట్టి, ఇవ్వళ కృష్ణాష్టమి అనీ కృష్ణుడు అనేవాడు పుట్టిన రోజు అనీ, ఇవ్వాళ ఉట్లు కొట్టడం చేస్తారని, ఎలా చేయాలో ట్రైనిగ్ ఇచ్చారు ముందు. తర్వాత ఉట్టి కొట్టిన వారికి 500 రు.లు బహుమానం ప్రకటించి ఆ ఆట మొదలు పెట్టారు. ఇలా మొదలయ్యింది ఈ గ్రామంలో కృష్ణాష్టమి. అప్పటి వరకు సాధారణ ఆదివాసులకు అసలు కృష్ణుడు ఎవరో తెలవదు.

మొత్తంగా ఈ పుస్తకంలో, ఆదివాసుల భూములను ఆక్రమించుకోవడం, వారి సంస్కృతిని ధ్వంసం చేయడం. అన్ని రకాల అధికారాల నుండి వారిని వంచించడం స్పష్టంగా చూపించడం జరిగింది. అయితే ఆదివాసులు తమ మనుగడ కొరకు చేస్తున్న పోరాటంలో వారి లక్ష్యం ఏమిటి? దాన్ని ఎలా సాధించాలి అనే విషయంలో స్పష్టత లేదు. ఆదివాసీ సమాజం ఈ రోజు స్పష్టమైన వర్గ సమాజమే. ఇంకా చెప్పాలంటే భారతదేశపు అర్ధ వలస-అర్ధ భూస్వామ్య ఉత్పత్తి సంబంధాలే ఆదివాసీ సమాజంలో ఆధిపత్యంలోకి వచ్చాయి. కావున ఈ మనుగడ పోరాటంలో ఏ వర్గాలు ముందు వుంటాయి అనే విషయంలో స్పష్టత లేదు. అయితే ఇవన్నీ రాయడం హెమన్ డార్ఫ్ లక్ష్యం కాదు. ఆయన కేవలం సమస్యలనే ప్రధానంగా చూపించ దలచుకున్నట్లుంది. అందుకే మిగతా విషయాలు రాయకపోవచ్చు. అయితే అక్కడక్కడా కొన్ని సంస్కరణలను (తను సూచించినవి) పొగిడాడు. కాని అవి కూడా తరువాత ఫలితాలు ఇవ్వలేదని అంటాడు. అయితే పాలకుల తప్పిదాల వల్లనే ఆ సంస్కరణలు ఫలితాలు ఇవ్వలేదంటాడు. కాని మళ్లీ పరిష్కారం చెప్పడు.

ఆదివాసీ సమాజం కూడా వర్గ సమాజమే కావున ఆదివాసులలో కూడా పీడితులు, పీడిత వర్గాలే ఇప్పుడు నిజంగా ఆదివాసుల ప్రయోజనాల కొరకు పోరాడే శక్తులు. ఆదివాసులలోని పాత తెగ పెద్దలు - ఆ వర్గానికి చెందిన వారు ఇప్పుడు దళారీలుగానూ, ఆదివాసేతర దోపిడి వర్గాలలో భాగంగానూ తయారయ్యారు. కావున వారు ఆదివాసుల ప్రయోజనాల కొరకు పోరాడరు. ఆదివాసులకు ప్రాతినిధ్యం వహించరు. వారు ఎప్పుడూ ఆదివాసుల పేర రాయితీలు పొందుతూ ఆదివాసుల పోరాటాలను రాజీలతో దెబ్బతీస్తుంటారు. కావున ఈనాటి ఈ మార్పును గుర్తించి సరి అయిన నాయకత్వ శక్తులను గుర్తించినప్పుడే ఆదివాసీ ప్రజల మనుగడ కొరకు చేస్తున్న పోరాటం ఫలితాన్ని ఇస్తుంది.



దానిపై ఆధారపడిన భావజాలాన్ని ఉపయోగించుకొని ఆదివాసుల భూములను ఆక్రమించుకున్నారు. అప్పటికి ఆదివాసులు తమ ఉత్పత్తి విధానం ప్రకారం భూమిని శాశ్వత వ్యక్తిగత ఆస్తిగా భావించలేదు, సాధారణంగానే ఆదివాసులు తాత్కాలిక ప్రాతిపదికగానే భూమిని వ్యక్తిగత ఆస్తిగా చూశారు. ఆదివాసులు, ఎక్కడ అనుకూలంగా వుంటేనూ ఎంతకాలం అనుకూలంగా వుంటేనూ అంతకాలమే అక్కడ వ్యవసాయం చేసేవారు. అక్కడ వ్యవసాయం చేసినంతకాలమే ఆ భూమి వారిది. అక్కడ భూమి సారం తగ్గి పరిస్థితి అననుకూలంగా మారితే మరో దగ్గరికి, అనుకూలంగా వున్న దగ్గరికి వెళ్లి మళ్లీ అక్కడ వ్యవసాయం మొదలుపెట్టేవారు. మళ్లీ అక్కడ వ్యవసాయం చేసినంత కాలమే ఆ భూమి వారిది. తరువాత క్రమంలో రెండు, మూడు ప్రాంతాలను ఎంచుకుని వీటిలోనే మార్చిమార్చి వ్యవసాయం చేయడం వచ్చింది. అయినా స్వంత, శాశ్వత ఆస్తి భావన భూమి విషయంలో ఇంకా బలపడలేదు. ఇటువంటి స్థితిలో బయటి నుండి వచ్చిన గైర్‌ఆదివాసులు దీన్ని ఆదివాసుల 'అమాయకత్వంగా' తీసుకొని ముందు ఖాళీగా వున్న భూములన్నింటినీ ఆక్రమించుకున్నారు. తరువాత ఆదివాసులు వ్యవసాయం చేసుకుంటున్న భూములకు కూడా ఎసరుపెట్టారు. ఇదంతా అంటే 'నాగరికుల' 'నాగరికత' అర్థం అయ్యేసరికి ఆదివాసులు చాలా పోగొట్టుకున్నారు.

ఆదివాసులు భూములు పోగొట్టుకోవడంలో అప్పుల పాత్రను కూడా సరిగ్గానే పేర్కొన్నాడు. 'అప్పులు' అనేవి ఆదివాసులకు అసలు తెలియవు. అంటే 'నాగరికుల' అప్పుల గురించి వాటి స్వభావం గురించి ఆదివాసులకు అర్థం కాలేదు. అర్థమయ్యేసరికి అప్పుల ఊబిలో గొంతులోతుకి కూరుకు పోయారు. ఇక అప్పుడు అర్థం అయినా చేసేది ఏమీ లేక అంతా పోగొట్టుకున్నారు. ఆదివాసులలో ఒకరికి అవసరం అయినప్పుడు మరొకరు సహాయం చేయడం, ధాన్యం లాంటివి బదులు ఇయ్యడం వంటివి వున్నాయి. అయితే ఆ అవసరమైన వ్యక్తికి సహాయపడడమనేదే ఆ బదులు ప్రధాన ఉద్దేశ్యంగా వుంటుంది. అందుకే ఇప్పటికి దండకారణ్యంలో 'నాగరికుల' ప్రభావం లేని కొన్ని ప్రాంతాలలో, తినడం కొరకు ధాన్యం అప్పు తీసుకెళ్లితే వడ్డీ తీసుకోరు. ఎంత ధాన్యం తీసుకెళ్లితే అంతే ధాన్యం తిరిగి ఇస్తారు, కేవలం తినడం కొరకే తీసికెళ్లితే. ఈ విషయం 'నాగరికుల'కు తెలిస్తే దీన్ని తప్పకుండా ఆదివాసుల 'తెలివితక్కువ'తనం కిందనే లెక్కకడతారు. అయితే విత్తనాల కొరకు తీసుకెళ్లితే మాత్రం వడ్డీ తీసుకోవడం వుంది. ఇందులోకూడా తేడాలు వున్నాయి వడ్డీ ఎంత అనే విషయంలో. నాగరికుల ప్రభావం వున్న దగ్గర ఎక్కువ వడ్డీ, లేని దగ్గర తక్కువ వడ్డీగా వుంది. ఈ విషయంలో కూడా మొత్తంగా ఉదారంగానే ఉన్నాయి ఆదివాసుల నియమాలు. ఆదివాసుల అప్పులు ఎప్పుడూ ఇతరుల 'ఆస్తి'ని కాజేసే లక్ష్యాన్ని కలిగి లేవు. కాని 'నాగరికుల' అప్పుల లక్ష్యాలు ఇతరుల శ్రమను, చివరికి వారి ఉత్పత్తి సాధనాలను కాజేయడంగానే వున్నాయి. అయితే ఇప్పుడు చాలా ప్రాంతాలలోనే 'నాగరికుల' నాగరికతను నేర్చిన తెగపెత్తందార్లు కూడా అప్పులను నాగరికుల పద్ధతిలోనే ఇస్తున్నారు. నాగరికత ప్రభావం మరి!

ఖమ్మం జిల్లాలోని గోదావరి ఒడ్డు వెంట వున్న మంచి మంచి నల్ల రేగడి భూములు చాలావరకు ఉప్పు-మిరపకాయలు లాంటివి ఇచ్చి కాజేసినవే. ఇప్పటికి ఈ విషయాలను ఆ

ప్రాంత ఆదివాసులు తమ ముందు తరాల వారిని బయటివారు ఎలా మోసం చేసిందీ కథలుగా చెప్పుతారు. ఖమ్మం జిల్లాలోని వాజేడు-సీతానగరం ధనిక గ్రామాలు. ఆదివాసుల భూములను ఈ విధంగా ఆక్రమించుకోవడంపైనే వెలసినాయి.

హెమన్ డార్ఫ్ ప్రకారం ఆంధ్రప్రదేశ్ ఆదివాసులు భూములు కోల్పోవడంలో మద్యం కూడా గణనీయమైన పాత్రనే నిర్వహించింది. ఈ విషయంలో కేవలం ఆంధ్రప్రదేశ్‌కు మాత్రమే వర్తించదు, భారతదేశంలోని అన్ని ఆదివాసీ ప్రాంతాలకు కూడా వర్తిస్తుంది. బస్తర్‌లోని భూపాల్‌పట్నం-మద్దేడ్ ఏరియాలోనూ మహారాష్ట్రలో గడ్చిరోలిలోని సిరివంచ-ఐరి ఏరియాలోనూ బయటి ఠేకేదార్లు కల్లు బట్టీలు పెట్టిన తర్వాతనే మద్యం ఆదివాసుల పాలిట శాపం అయింది. కల్లు బట్టీలు వెలవక ముందు కూడా ఆదివాసులు ప్రతి పండుగకు మరియు మామూలుగానూ కల్లు తాగేవారు. కాని అప్పుడు వారి భూములు ఎటూ పోలేదు. కాని ప్రభుత్వాలు తమ ఆదాయం కొరకు అని చెప్పి ఆదివాసులు కల్లు చేసుకోవడాన్ని నిషేధించి, కల్లు దుకాణాలకు అనుమతి నిచ్చింది. దీనితో ప్రభుత్వానికి ఎంత రెవిన్యూ పెరిగిందో కాని ఆదివాసులు మాత్రం భూములు పోగొట్టుకున్నారు. కల్లు బాకీలు తీర్చలేక, కల్లు బట్టీలవారి చక్రవడ్డీలో ఒకసారి ఇరుక్కుంటే అంతే మరి. అయితే కొందరు 'నాగరికులు' ఇప్పటికీ, ఆదివాసులు కల్లు బాగా తాగే తమ భూములు పోగొట్టుకున్నారని ఆపాదించడంలో ఎప్పుడూ అలసిపోరు. అయితే కల్లు బట్టీలు (కల్లు దుకాణాలు) లేనప్పుడు, ఆదివాసులు ఇంతకన్నా ఎక్కువ కల్లు తాగినా తమ భూములు ఎందుకు కోల్పోలేదు అనే దానికి వీరి వద్ద జవాబు వుండదు. జవాబు చెప్పాలంటే దోపిడీ వ్యవస్థలోకి తొంగి చూడవలసి వస్తుంది మరి. ఆదివాసులకు వ్యతిరేకంగా అదే పనిగా అబద్ధాలను ప్రచారం చేయడంలో అలవని 'నాగరికులు' దోపిడీ వ్యవస్థలోకి తొంగి చూడాల్సివస్తే మాత్రం అదిరిపోతారు.

అయితే హెమన్ డార్ఫ్, ఆదివాసులు భూములు పోగొట్టుకోవడంలో గైర్ ఆదివాసుల వలస, అప్పులు, మద్యంల పాత్ర గురించి స్పష్టంగా పేర్కొన్నట్లు ఆదివాసీ పెద్ద మనుషుల పాత్రను మాత్రం పేర్కొన లేదు. ఆదివాసులు తమ భూములు కోల్పోవడంలో ఆదివాసీ పెద్ద మనుషులది ప్రధాన పాత్ర కాకపోయినా ఒక ముఖ్యమైన పాత్రనే. ఈ విషయాన్ని హెమన్ డార్ఫ్ పుస్తకం చివరిలో కొంత వివరించినా (ఉదా. ఆత్రం లింగా) మిగతా విషయాలంత వివరంగానూ పేర్కొనలేదు. అంత ప్రాధాన్యతనూ ఇవ్వలేదు. అయితే అసలు నాయకత్వం అనేది ఎంతో ముఖ్యమైనది. అందుకే గైర్ ఆదివాసీలకు చెందిన దోపిడీ వర్గాలు ముందు ఆదివాసీ నాయకులను రకరకాల ప్రలోభాలతో తమకు అనుకూలంగా మార్చుకున్నాయి. ఆదివాసీ పెద్దలను తమ చేతిలో పెట్టుకొని మిగతా ఆదివాసీల భూములను లాక్కున్నారు పెద్ద ప్రతిఘటన కూడా లేకుండానే. అందుకే మెజారిటీ సందర్భాలలో ఆదివాసుల కుదురు పెద్దలు ఆదివాసీ భూములు అన్యాక్రాంతం అవుతున్నా ఏమీ తెలవనట్లు చూస్తూ ఊరుకున్నారు. ఇటువంటి ఆదివాసీల పెద్దలు చాలా మంది దళారులుగా మారి తరువాత నాగరికులలో, వారిలో ఏదో ఒక కొద్ది గొప్ప కులంలో గైర్ ఆదివాసీగా మారడానికి ప్రయత్నించారు. అలా జరిగింది కూడా కొంతవరకు. అయితే కొన్ని సందర్భాలలో ఇటువంటి దళారీ ఆదివాసీ పెద్దల భూములను కూడా అఖరికి అంటే మిగతా అందరి భూములు లాక్కున్న తరువాత 'నాగరికులు' వీరి భూములకు కూడా ఎసరుపెట్టారు.



ఇక్కడి సమాజంచే అణచివేయబడుతున్న వారిపైన్నే ఎక్కువగా కేంద్రీకరిస్తారు).

అలాగే దేవాలయాల, దేవుళ్ల ఆక్రమణల గురించీ, దేవాలయాల నిర్మాణాలలో మార్పుల గురించి కూడా వాస్తవ చిత్రణ వుంది. ఇది కూడా భారతదేశం అంతటా ఆదివాసీ ప్రాంతాలలో జరుగుతున్నదే. అంతేకాదు ఈ క్రమం రెండు వేల సంవత్సరాల నుండి జరుగుతున్నది. ఆదివాసుల దేవుళ్లను, దేవాలయాలను ఆక్రమించుకోవడం, ఆదివాసులను కులాలుగా మార్చడం అనేది ఆగకుండా జరుగుతూనే వుంది. వీరికి తోడు ఇప్పుడు క్రైస్తవులు కూడా కలిశారు.

దండకారణ్యంలో కూడా ఆదివాసుల పేను (మూలపుటమ్మ-మూలపురుషుడు) గుడుల రూపాలు మారుతున్నాయి. అవి హిందువుల గుడుల రూపాన్ని తీసుకుంటున్నాయి. తరువాత గుడులలోని పేనుల రూపాలుకూడా నెమ్మదిగా మారతాయి. అవి హిందూవుల దేవతల అవతారాలుగా చెప్పబడతాయి. లేకపోతే డైరెక్టుగా హిందూ దేవతా విగ్రహాలనే ఆ గుడుల్లో పెట్టి, ఏదైనా ఒక కథ అల్లి పాత పేనులను ఆ గుడుల ద్వారపాలకులుగానో, కొత్త దేవుళ్ల వాహనాలుగానో మార్చుతారు - ఇది కొనసాగుతున్న క్రమమే.

వీటితో పాటు ఆదివాసుల పూజా పునస్కారాలలో కూడా హెమన్ డార్ఫ్ వివరించినట్లుగానే అంతటా మార్పులు చోటుచేసుకునటున్నాయి. ఈ విషయంలో కూడా హిందువులు హిందూ ప్రచారకులు పనిగట్టుకొని హిందువుల పూజా పునస్కారాల పద్ధతులను ఆదివాసులపై రుద్దారు. ఒక విధంగా చెప్పాలంటే భ్రమలు, భయాలు, బెదిరింపులు అన్నింటినీ ఉపయోగించారు. ఈ పద్ధతులను ఆదివాసీలపై రుద్దడానికి ఒక ఉదాహరణ చెప్పుతాను: ఖమ్మం జిల్లా వాజేడు మండలంలోని కొంగాల గ్రామానికి చెందిన ఒక కురసం ముసలాయన చెప్పిన దాని ప్రకారం ఆయన చిన్నతనంలో ఆ ఏరియాలో ఎవరికీ కూడా (ఆదివాసులలో) రాముడు అంటే ఎవరో తెలవదు. రామున్ని ఎలా పూజించేది, మొక్కేది ఎవరికీ తెలవదు. ఒక శుభ సంవత్సరాన వెంకటాపురంలో శ్రీరాముని మందిరంను తెరిచి ఆదివాసులందరిని పిలిచి రామున్ని ఎలా పూజించాలో ఎలా మొక్కాలో అందరికి ట్రైనింగ్ ఇచ్చారు. ఆ సందర్భంగా ఆదివాసులందరికీ కొబ్బరికాయలు-అగర్‌బత్తీలు ఫ్రీగా ఇచ్చారు. అప్పటివరకు ఆదివాసులకు కొబ్బరికాయలు కొట్టడం, అగర్‌బత్తులు వెలిగించడం (ఊదు పొగవేయడం తెలుసు) తెలవదు. అలా రెండు మూడు సంవత్సరాలు కొబ్బరికాయలు-అగర్‌బత్తులు ఫ్రీగా ఇచ్చారట. ఆ తరువాత నుండి పైసలకు అమ్మడం మొదలుపెట్టారు. అంటే అప్పటికి ఆదివాసులు కొత్త దేవునికి కొత్త పూజా పద్ధతులకు అలవాటు అయ్యారన్న మాట. ఇంగ్లీషు వాళ్లు ఛాయ్ అలవాటు చేసినట్లుగానే హిందువులు చేశారు. అయితే ఇప్పుడు మాత్రం ఆ ప్రాంతంలో (వాజేడ్-వెంకటాపురం) శ్రీరామ నవమి పెద్ద ఎత్తున జరుగుతుంది. జరిగిన ఈ కథ చాలామంది ఆదివాసులకు తెలవనే తెలవదు.

ఇది ఎప్పటిదో పాత కథ కాదు. ఇప్పుడు కూడా ఇంకా ఈ కథ సీరియల్‌గా నడుస్తూనే ఉంది. ఒక రెండు సంవరాల క్రితం ఉత్తర్ బస్తర్‌లోని లంజొడా అనే గ్రామంలో ''వన్‌వాసి కళ్యాణ్ ఆశ్రమ్'' వెలిసింది. ఇది ఆర్‌యస్‌యస్ వాళ్ల సంస్థ. ఈ సంస్థ కృష్ణాష్టమి రోజున చుట్టుప్రక్కల గ్రామాల ఆదివాసులందరికీ నృత్య పోటీలు వున్నాయని రావాల్సిందిగా కబురు పెట్టింది. నృత్యం పట్ల ఎంతో ఆసక్తి చూపించే ఆదివాసులు అందరు తమ తమ వాయిద్యాలన్నీ వెంటపెట్టుకుని

ప్రాబల్యం వహించింది. ఇక్కడ చెప్పదలచుకున్న దేమిటంటే ఒక సమాజంలో అంతర్గతంగా ఒక మార్పు లేకుండా రాకుండా బయటివారి 'ఆధిపత్యం'లో వున్నవారి, నాగరికుల ప్రభావం వలన ఒక మతాన్ని స్వీకరించదు. ఏమంటే గోండు సమాజంలోనే జరుగుతున్న మార్పులు ఈ హిందువులు, హిందూ ప్రచారకులు పుట్టడానికి 'ప్రధాన' కారణం. మిగతావన్నీ సెకండరీ కారణాలే.

వాస్తవానికి బయటివారు, 'నాగరికులు' గోండుల ప్రాంతాలలోకి పెద్ద ఎత్తున వలస వచ్చేసరికే గోండుల ఉత్పత్తి విధానంలో చాలనే మార్పులు జరిగాయి. సామాజిక నిర్మాణంలో కూడా రాజరికం ఆధిపత్యంతోనే మార్పులు మొదలయ్యాయి. గోండులు ఆహార సేకరణ, వేట నుండి ఆహార ఉత్పత్తి - సేకరణ - వేట దశకు మారినారు. అంతేకాదు వారి స్థితి పూర్తిగా ఆహార ఉత్పత్తి పైన్నే ఆధారపడే స్థితి వైపు పురోగమిస్తూ వుండింది. అంటే వ్యవసాయం అభివృద్ధిచెందుతూ వుందింది. దానితోనే సమాజంలో వర్గాల మధ్య వున్న అంతరాలలో తేడా పెరుగుతూ వచ్చింది. చివరికి గోండులలో కొందరు భూస్వాములలాంటి స్థితికి చేరుకున్నారు. కాని గోండుల పాత ఆచారాలు-సాంప్రదాయాలు తమ సమాజంలోనే ఒకరిని తమ సమాజానికి అతీతులిగా అంగీకరించవు (అన్ని విషయాలలో ). అందుకే ఆచారాలు సాంప్రదాయాలలో నెమ్మదిగా మార్పులు మొదలయ్యాయి. అయితే ఈ మార్పులు తమ సహజ పరిణామక్రమంలో ఉండగానే బయటి నుండి నాగరికులు అప్పటికే కొత్త వర్గ సమాజానికి (అర్థ భూస్వామ్య) చెందిన ఆచారాలు సాంప్రదాయాలు పట్టుకుని వచ్చారు. దానితో గోండులలో వున్న ఒక ఆర్థికంగా పై పొరకు చెందిన వాళ్లు తొందరగా హిందువులుగా మారడానికి ఉత్సాహంగా ముందుకు వచ్చారు. ఆ విధంగా హిందువులు హిందూ ప్రచారకులు గోండులలో ఉద్భవించారు. అయితే తర్వాత ఈ గోండు హిందువులు తమ పాత ఆచారాల సాంప్రదాయాల అంధ విశ్వాసాల గురించి ప్రచారం చేయడం, బయటివారు వాటిని ఏవగించుకోవడంతో గోండులలోని ఆర్థికంగా మధ్యరకం పొరలుగా వున్నవారు కూడా హిందువులుగా మారారు. ఆర్థికంగా చాలా బలహీనులలను హిందూమతం ఎప్పుడూ చేర్చుకోదు. వారిని చివరికి అంటరానివారి కింద మారుస్తుంది. ఆదివాసుల్లోని వివిధ పొరలను (ఆర్థికంగా) వివిధ కులాలుగానే హిందూమతం తనలో కలుపుకుంటుంది. ఈ క్రమం మొత్తం భారతదేశం అంతటా ఆదివాసీ ప్రాంతాలలో స్పష్టంగా చూడవచ్చు. అందుకే ఇటువంటి ఆర్థిక స్థితి దానిని బట్టి వివిధ పొరలు లేవు కావుననే, స్వయంగా హెమన్ డార్ఫ్ చెప్పినట్లు, ''ఇక చెంచుల వ్యవసాయ సంబంధిత ఆచారాలు ఏమాత్రం చెక్కు చెదరలేదని చెప్పాలి''గా వుంది.

అయితే ఈ మత మార్పిడిలలో క్రైస్తవులది వేరే పద్ధతి. ఒక ఆదివాసీ సమూహాన్ని హిందూమతం కులాలుగా తనలో కలుపుకున్నట్లుగా క్రైస్తవులకు అవకాశాలు లేవు. హైందవం ఆదివాసీ దేవుళ్లను తన దేవుళ్లగా మార్చివేయగలదు. అందుకే హిందువులకు కొట్లకొలదీ దేవతలున్నారు. కాని ఈ విధంగా క్రైస్తవం చేయలేదు. క్రైస్తవం విగ్రహ పూజకు, బహు దేవతారాధనకు వ్యతిరేకం కూడా. హైందవంకు ఈ సమస్య లేదు. కావుననే క్రైస్తవులు ఆదివాసులలోని ఏ వర్గాన్నైనా తమలో కలుపుకోవడానికి ప్రయత్నం చేస్తారు. ప్రజలందరు క్రైస్తవులైతే చచ్చినట్లుగా పాలకులు కూడా క్రైస్తవులు గాక తప్పదు అనేది వారి సిద్ధాంతం. (అందుకే వారు ఆర్థికంగా చితికిపోయిన వారిపైన,



లేదా తమ అవసరాలు తీరన తరువాత 'నాగరికులు' ఇటువంటి ఆదివాసీ పెద్దలను అనామకులుగా మార్చివేశారు. మొత్తంగా చెప్పాల్సివస్తే ఇటువంటి ఆదివాసీ పెద్దలు దళారీలుగా మారడంతో ఆదివాసులకు నాయకత్వం లేకుండా అయ్యింది. దానితో నాగరికులు పెద్ద ప్రతిఘటనను ఎదుర్కొనకుండానే ఆదీవాసీ భూములను ఆక్రమించుకోగలిగినారు.

అయితే భారతదేశంలో మొదటినుండి ఆదివాసీ నాయకులు ఈ విధంగా వ్యవహరించ లేదు. ఆదివాసీ  నాయకులు నిజమైన ప్రజల నాయకులుగా ఉన్నప్పుడు, దోపిడీ వర్గాలకు చెందిన నాగరికులకు వ్యతిరేకంగా పెద్దపెద్ద చారిత్రాత్మక తిరుగుబాట్లు, పోరాటాలు చేశారు. వాస్తవానికి భారత దేశంలో నిజమైన స్వాతంత్ర్యం, స్వేచ్ఛ భావనలతో ఇంగ్లీషు వాళ్లపైన మొట్టమొదట తిరుగుబాట్లు చేసిన వారు ఆదివాసీలే. అప్పుడు ఆదివాసుల నాయకులు నిజమైన నాయకులుగా ఉన్నారు. కారణం, అప్పటికి ఆదివాసీ సమాజంలో నాయకులను ఎన్నుకోవడంలో ప్రజాస్వామిక పద్ధతులు ఇంకా బలంగా వుండినవి. నాయకుడు సమాజానికి, మంచి చెడులన్నింటికి బాధ్యత వహించాల్సి వుండింది. నాయకుడు ఎలా బాధ్యత వహించడం అనేది నాయకునికి చెందిన ఒక సాధారణ బాధ్యతగానే భావించబడేది కాని అదేదో బరువుగా భావించబడేది కాదు. అలాగే నాయకున్ని ఎన్నుకునేటప్పుడు ఇటువంచి లక్షణాలు-సమర్ధతలు చూసే ఎన్నుకునేవారు. అక్కడ ధనం పాత్రనో బలం పాత్రనో ప్రధానంగా ఉండకపోయేది. ఇటువంటి స్థితిలో బయటి నుండి ఎటువంటి దాడి జరిగినా ఆదివాసులు అందరు సంగటితంగా ఎదుర్కునేవారు. (వర్గ తారతమ్యాలు చాల తక్కువగా వుండినాయి. కావున ఇటువంటి వ్యవస్థ సాధ్యమైంది.)

అయితే తరువాత క్రమంలో ఆదివాసీ సమాజంలో చాలా మార్పులు జరిగాయి. వర్గ తారతమ్యాలు పెరిగాయి. లేకపోతే బయటి నుండి వచ్చిన వారు, ఆదివాసీ నాయకుల వర్గంను మార్చడానికి ప్రయత్నించారు. నాయకుల వర్గం మారితే, తన వర్గ ప్రయోజనాల నేపథ్యంలోనే నాయకత్వం వహిస్తాడు తప్ప గతంలోలా అందరి ప్రయోజనాలు తన ప్రయోజనం ఒకటే అనుకోడు. మొత్తం ఆదివాసీ ప్రజల ప్రయోజనాలు (వర్గరీత్యా), ఆదివాసీ నాయకుల వర్గ ప్రయోజనాలు వేరు అయ్యాయి. ఈ ఆదివాసీ నాయకుల వర్గ ప్రయోజనాలు బయటి నుండి వచ్చిన దోపిడీ వర్గాల నాగరికుల ప్రయోజనాలు దగ్గరిగా వుండినాయి. దానితోనే చాలమంది ఆదివాసీ నాయకులు వెనకటిలాగ అంటే వర్గ తారతమ్యాలు తక్కువగా ఉన్నప్పుడు నాయకత్వం వహించిన విధంగా వ్యవహరించ లేకపోయారు. అయితే మొత్తంగా ఇలాగే జరిగిందని కాదు. అక్కడక్కడ అపవాదుగా కొందరు నాయకులు మొత్తం ఆదివాసీ ప్రజల ప్రయోజనాల కొరకు (తరువాత స్థితిలో కూడా) పోరాడినా మైనారిటీగా వుండడంతో అణచివేయబడినారు. అయితే మొత్తంగా చూసినప్పుడు ఆదివాసీలు భూములు కోల్పోవడంలో ఆదివాసీ కుదురు పెద్దల పాత్ర కూడా ముఖ్యమైనదే. భారతదేశంలో ఇంగ్లీష్‌వాళ్లపై నిజమైన స్వాతత్ర్య భావనతో (వాళ్ల ప్రాంతంకు సంబంధించినదే అయినా) తిరుగుబాట్లకు నాయకత్వం వహించిన కుదురు తెగపెద్దలు, చివరికి ఆదివాసీ సమాజంలో వచ్చిన మార్పుల కారణంగా 'నాగరికుల'తో పొత్తు కలిసి మొత్తం ఆదివాసీ ప్రజలకు, వారి ప్రయోజనాలకు ఎనలేని నష్టం కలిగించారు. ఈ విషయాన్ని అర్థంచేసుకోకుంటే ఇప్పుడు కూడా ఆదివాసుల పోరాటాలు దిశ లేకుండా అవుతాయి.

ఒక్క ఉదాహరణతో ఈ విషయాన్ని ముగిస్తాను. బస్తర్‌లో 19వ శతాబ్ది చివరిలో ఇంగ్లీషు వాళ్లు మొదటిసారిగా పన్నులు వసూలు చేయడానికి పూనుకున్నారు. దీనికి వ్యతిరేకంగా కుదురు పెద్దల నాయకత్వంలో రెండు సార్లు విజయవంతంగా తిరుగుబాట్లు జరిపారు. ఇంగ్లీషువాళ్లు పన్నులు వసూలు చేయలేకపోయారు. మూడవసారి ఇంగ్లీషువాళ్లు వసూలుచేసిన పన్నులలో కొంత వాటాను ఆదివాసీ పెద్దలకు ఇస్తామని ప్రకటించారు. అంతే మూడవసారి తిరుగుబాటు విఫలమయింది. విఫలం కాదు అసలు మొదలు కావడంలోనే వైఫల్యత ఉంది. అప్పటినుండి ఇంగ్లీషువాళ్లు పన్నులు వసూలు చేయగలిగారు. అయితే అప్పటికే రాజరికం కింద ఆదివాసీ కుదుర్లలో ప్రజాస్వామిక పద్ధతులు అంతరిస్తున్నాయి. వర్గ తారతమ్యాలు కూడా పెరిగాయి. దానితో ఇంగ్లీషు వాళ్ల ఒక్క ప్రలోభ ప్రకటన ఆదివాసుల తిరుగుబాటును (3వ) మొదలే కానివ్వలేదు.

సమాజ అభివృద్ధిలో రోడ్లు-వంతెనల 'గొప్ప' పాత్ర గురించి, మేధావులం అనుకునే కొందరు పొగడడంలో పోటీ పడుతుంటారు. ఎవరైనా ఆదివాసీ ప్రాంతాలలో రోడ్లు-వంతెనలను వ్యతిరేకిస్తే వారిని అభివృద్ధి నిరోధకులుగానూ రాతియుగం మనుషులుగానూ చిత్రిస్తారు. అయితే హెమన్ డార్ఫ్ 'మనుగడ కోసం' పుస్తకంలో రోడ్లు-వంతెనల వలన ఆదివాసీలు ఎలా భూములు పోగొట్టుకున్నదీ చక్కగా ఉదాహరణలతో వివరించాడు. ఈ విషయంలో హెమన్ డార్ఫ్ చేసిన నిర్ధారణలు ఈ రోజుకూ భారతదేశంలోని అన్ని ఆదివాసీ ప్రాంతాలకు వర్తిస్తుంది. ఎక్కడికైతే రోడ్లు వెళ్లలేదో. ఎక్కడైతే వంతెనలు లేవో లేదా అవన్నీ లేనిచోటల్లా ఇప్పటికీ ఆదివాసుల భూములు ఆదివాసీల చేతుల్లోనే వున్నాయి. రోడ్లు వెళ్లిన చోటికల్లా 'నాగరికులు' వెళ్లారు. అసమాన పోటీలోకి ఆదివాసీలను లాగి దొంగాట ఆడి ఆదివాసులను భూమిహీనులను చేశారు. కావున అంతటా, అన్ని సమయాలలోనూ రోడ్లు వాటికవే అభివృద్ధి కావు, అనే ఈ పుస్తకంలో స్పష్టంగా చూపించబడింది.

ఆదివాసుల ఆహారపు అలవాట్లు, ఆచారాలు-మతం, కట్టూ బొట్టు సంస్కృతిలో కూడా ఎటువంటి మార్పులు ఎలా జరిగాయి అనే విషయాన్ని కూడా హెమన్ డార్ఫ్ వివరంగా పేర్కొన్నాడు. అంతేకాదు, కొన్ని నష్టకరమైన మార్పుల వెనుకవున్న 'నాగరికుల' పాత్రను కూడా ఎక్స్‌పోజ్ చేసాడు. ఉదా: ఆహారపు అలవాట్లలో ఆదివాసులు (భారతదేశంలో చాల తెగలు) గొడ్డు మాంసం తినడం ఉంది. ఈ విషయంలో నాగరికులు గొడ్డు మాంసం తినేవారిని అంటరానివారిగా చూడడంతో ఆదివాసులు కూడా నెమ్మదిగా గొడ్డు మాంసాన్ని తినడం వదలుకున్నారు. దానితో అంతక ముందు ఆయా సందర్భాలలో ఎంత మాంసం తినేవారో అంత దొరకకుండా అయింది. ఎందుకంటే దాని స్థానంలో ప్రత్యమ్నాయంగా మేక మాంసాన్నో, కోడి మాంసాన్నో అంతకు ముందటిలా తినే పరిస్థితికి ఆదివాసుల ఆర్థిక స్థితి రాలేదు. ఇంకా ఆచారాలు-మతం విషయంలో కూడా వచ్చిన మార్పుల వివరణ వుంది.

గోండులలో కొందరు హిందువులుగానూ హిందూమత ప్రచారకులుగానూ మారిన విషయాన్ని మరియు వాళ్లు ఇతర గోండులను హిందువులుగా (రకరకాల) మార్చడానికి చేసిన ప్రయత్నాల వివరణ కూడా వుంది. అయితే ఏ నేపథ్యంలో ఇది ఇలా జరిగింది అనే విషయాన్ని స్పష్టంగా



విశ్లేషించ లేదు. సాధారణంగా హిందూ మతావలంబికులైన నాగరికుల ప్రభావం వలన లేదా హిందూవులైన నాగరికులు ఆదివాసులను నీచంగా చూస్తూ వుండడం వలన కొందరు హిందువులుగానూ హిందూమత ప్రచారకులుగానూ మారినట్లనిపిస్తుంది. ఈ విషయంలో స్పష్టత లేకపోవడానికి కారణం తన పుస్తకంలోనే "విశ్వాసాలు ఆచారాల్లో వస్తున్న మార్పులు" అనే అధ్యాయంలో ముందు పేరాలోనే - "అయితే ఒక సమూహపు ఆర్థిక, రాజకీయ, మతపరమైన పరిణామాల మధ్య ఖచ్చితమైన సంబంధం వుందా? ఉంటే దాని స్వభావ మేమిటి? అన్న ప్రశ్నలు ఇంకా వివాదాస్పదంగానే వున్నాయి" అని రాయడంలోనే వుంది. ఈ విషయాలలో స్పష్టత లేనప్పుడు ఆ వార సమాజాలలో జరుగుతున్న మార్పులకు కారణాలను గుర్తించడమే కష్టం.

అందుకే హెమన్ డార్ఫ్ గోండుల్లో హిందువులు, హిందూ ప్రచారకులు పుట్టడానికి కారణంను సులువుగా ఇలా చెప్పేశాడు. "కొత్తగా వచ్చిన చదువులవల్లా, ఇతర మైదాన ప్రాంతాల అధికారుల, వ్యాపారస్థులతో ఏర్పడుతున్న కొత్త సంబంధాల వల్ల గోండు యువకులు తమ పాత ఆచారాలకు, గణ దేవతలకు కాలం చెల్లిందని, వాటిని కాలానుగుణంగా మార్చుకుని పునర్నిర్వచించుకోవాలనీ ప్రయత్నిస్తున్నట్లు కనపిస్తుంది". కాని ఇది ఇంత సులువైన విషయం కాదు. చెంచుల విషయంలో ఇలాంటి సులవైన కారణాన్ని మరో దిక్కు నుండి చెప్పాడు. "చెంచులలో కొత్త ఆచారాలు అంత త్వరగా చోటు చేసుకోవు". ఎందుకు అంటే ఇలా చెప్పుతాడు. "చెంచుల్లాంటి సముదాయాలు ఇప్పుడు కూడా బయటి సముదాయాలతో కలుస్తాయి. కాని కలయిక పైపైన్నే". అంటే ఇటువంటి సముదాయాలు బయటివారితో పైపైన్నే కలుస్తారు కావున వీరిపై బయటివారి ప్రభావం తక్కువగా ఉంటుంది అని.

అయితే మరి గోండులు కూడా బయటివారితో పైపైన్నే ఎందుకు కలవడం లేదు. చెంచులు మాత్రమే ఎందుకు పైపైన్నే కలుస్తారు అనే దానికి కూడా సులువైన సమాధానాన్నే ఎంచుకున్నాడు హెమన్ డార్ఫ్. ఏమిటంటే గోండుల ఆచారాలు మిగతా సముదాయాలతో పోల్చిచూస్తే చాలా సంక్లిష్టమైనవి, బహుముఖమైనవి అనీ చెంచుల విషయం వచ్చేసరికి వారికసలు ప్రత్యేకంగా సాంప్రదాయక ఆచారాలేమీ లేవని చెప్పాలి. ఉన్నా అవి చాలా అస్పష్టంగా వున్నాయి. కావున వాటిని బయటివారు పట్టించుకోలేదు అంటాడు. కనుక గోండుల ఆచారాలు సాంప్రదాయాలు క్లిష్టంగానూ చెంచుల ఆచారాలు సాంప్రదాయాలు సరళంగానూ లేదా అస్పష్టంగానూ వుండడానికి కారణాలు చెప్పలేదు. అయితే అసలు విషయమంతా ఇక్కడే ఉంది. గోండు సమాజం ఉత్పత్తి విధానం, ఆర్థిక స్థితి సంక్లిష్ట, బహుముఖ స్థాయికి చేరుకున్నది. చెంచుల ఉత్పత్తి విధానం హెమన్ డార్ఫ్ చెప్పినట్లుగానే ఇప్పుటికీ ప్రధానంగా ఆహార సేకరణ, వేటనే కావుననే వారి ఆచార సంప్రదాయాలలో సరళత కూడా ఉంది.

ఇప్పుడు అసలు విషయంలోకి వద్దాం. కేవలం బయటివారి ప్రభావం వలన గోండులలో హిందువులు, హిందూ ప్రచారకులు పుట్టలేదు. యూరప్‌లో ఎలాంటి బయటివారి ప్రభావం లేకుండానే క్రైస్తవం ప్రాబల్యం వహించింది మరి. పశ్చిమ ఆసియాలో పుట్టిన క్రైస్తవం ఏ బయటి 'నాగరికుల' ప్రభావం వలన యూరప్‌లో ఆధిపత్యంలోకి వచ్చింది. వాస్తవానికి యూదులు (ఇజ్రాయిల్ ప్రజలు) రోమన్ సామ్రాజ్యంలో పరాధీనులు. కాని అక్కడ పుట్టిన క్రైస్తవం యూరప్‌లో